
ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
మంగళవారం 30, డిసెంబర్ 2025 | 16 పేజీలు





# నయనానందకరం భద్రాద్రి రామయ్య

# నదీ విహారం

రామనామంతో మారుమోగిన గౌతమి నదీతీరం

ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన బాణాసంచా

వేలాదిగా తరలివచ్చిన భక్తజనం

నేడు స్వామి వారి ఉత్తర ద్వార దర్శనం

**భద్రాచలం,ప్రభాతవార్త : భద్రాచలం, ప్రభాతవార్త:భద్రాద్రికొత్తగూడెం జిల్లాలో దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం నందు శ్రీ వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాలలో భాగంగా సోమవారం సాయంత్రం గౌతమీ నదిలో శ్రీసీతారామచంద్రస్వామి వారి తెప్పోత్సవ కార్యక్రమం అంగరంగ వైభవంగా కన్నుల విందుగా నిర్వహించారు. గోదావరి నది వద్ద విద్యుత్ దీపాలతో అలంకరించిన హంస వాహనంపైకి ఉత్సవమూర్తులను కూర్చోబెట్టి శాస్త్రసయుక్తంగా నదిలో స్వామి వారి తెప్పోత్సవ కార్యక్రమాన్ని వేదపండితులు వేదమంత్రోచ్చరణాల నడుమ బాణసంచా మేళతాళాల మధ్య విహారింపజేశారు.**

తొలుత ఉత్సవమూర్తులను మేళతాళాలతో ఆలయం నుండి వేలాదిమంది భక్తులతో కోలాట నృత్యాలతో, డప్పువాయిద్యాలు, వేదపండితుల మంత్రోచ్చరణాలు, జై శ్రీరాం జై జై శ్రీరాం నామజపాల నడుమ పల్లకీపై ఊరేగింపుగా సమీప గౌతమీ నది తీరాన ఏర్పాటు చేసిన విద్యుత్ కాంతులతో అలంకరించిన హంసవాహనం వద్దకు తోడ్కొని వెళ్ళారు. గోదావరి వద్ద పూజా

2వ పేజీలో...



## నన్ను కలవండి

# మీకు ఫేవర్ చేస్తా ?

2వ పేజీలో...

బఫర్ జోన్ గండం గట్టెక్కిస్తా

కొందరు పట్టాదార్లతో జోరుగా బేరసారాలు

దొంతికుంటలో అవినీతికి రాజబాటలు

రెవెన్యూ మంత్రికి నేరుగా ఫిర్యాదులు

ఎట్టి పరిస్థితుల్లోనూ అక్రమాలకు తావులేకుండా ఆదేశాలు

అడుగడుగునా కన్నేసి ఉంచాలని హుకుం

అశ్వారావుపేట/ప్రభాతవార్త

గత పాతికేళ్ళుగా ప్రతీదీ వివాదమే అవుతున్న దొంతికుంట చెర్వు లోతట్టు పట్టాభూముల వ్యవహారం ఈరోజు మరింత కల్లోలానికి కారణమవుతున్నది. ఓ ప్రభుత్వ శాఖలోని ఓ కీలక ఉద్యోగి నేరుగా చెర్వుకి ఆనుకుని ఉన్న ఓ పట్టాదారుడితో లాలూచీ పడేందుకు చేసిన ప్రయత్నం మొదటి అడుగులోనే బెడిసి కొట్టింది. " మీరు నాతో ఓ అండర్‌స్టాండింగ్‌కి వస్తే మీ పట్టాభూమికి బఫర్‌జోన్ నుంచి విముక్తి కలిగిస్తా'...ఇదీ ఆ ప్రబుద్ధుడి బరితెగింపు. ఈవిషయం అదే పట్టాదారు ప్రభాతవార్తతో "ఫోన్‌లో" వెల్లడించారు. ఈ లెక్కన ఆ ప్రబుద్ధుడు చెర్వు చుట్టూ నివాసముంటున్న ఎంతమందితో ఈవిధంగా బేరాలు కుదుర్చుకున్నాడో కదా. ఐతే ఆయనకు తెలియని విషయమేమంటే..పట్టణంలోని ప్రతీ ఒక్కరూ ఈ యంత్రాంగం కదలికలపై కన్నేసి ఉంచారు. ఎక్కడ ఎవరు అవినీతికి పాల్పడ్డా కనిపెట్టేస్తారు. ఐతే చెరువు అంచుకి

ఖమ్మం జిల్లాలో సమాంతర వ్యవస్థ నడుస్తోందా?

డాక్యుమెంట్ రైటర్ల చేతుల్లో ప్రజల ఆస్తి, భవితవ్యాలు

నేరుగా వెళ్తే నో.. మధ్యవర్తి వెళ్తే ఓకే

ప్రతి టేబుల్‌కు రేటు..

ప్రతి సిబ్బందికి వాటా?

నిజాయితీకి శిక్ష..

అవినీతికి రక్షణ?

లక్షలు పెట్టినా మళ్లీ లంచాలే

సిండికేట్‌గా మారిన రిజిస్ట్రేషన్ వ్యవస్థ



2వ పేజీలో...

# రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో డాక్యుమెంట్ రైటర్ల రాజ్యం

ఖమ్మం సిటీ బ్యూరో ప్రభాతవార్త

ఖమ్మం జిల్లాలోని సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయాలు డాక్యుమెంట్ రైటర్ల చెప్పుచేతల్లో నడుస్తున్నాయనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. భూములు, ఇళ్లు, ఫ్లాట్ల రిజిస్ట్రేషన్ కోసం నేరుగా కార్యాలయాలకు వెళ్లే సామాన్యులకు పనులు జరగడం లేదనే వాదనలు వెల్లువెత్తుతున్నాయి. ఒక పత్రం లేదని, మరో డాక్యుమెంట్ కావాలంటూ సిబ్బంది

# తెల్లవారుఝామున తెల్లారిన బతుకులు

రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మృతి

మృతులంతా జనగాం జిల్లాకు చెందిన వారు



తల్లాడ, డిసెంబర్ 29, ప్రభాతవార్త

2వ పేజీలో...

## నయనానందకరం భద్రాద్రి రామయ్య నది విహారం

### (మొదటి పేజీ తరువాయి..)

కార్యక్రమాల అనంతరం శ్రీసీతారామ చంద్ర స్వామి వారిని హంసవాహనంపై కూర్చోబెట్టారు. ఈ తెప్పోత్సవాన్ని సమర్ధవంతంగా నిర్వహించడానికి జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ సంబంధిత అధికారులకు భద్రత చర్యలు పటిష్టంగా చేపట్టాలని, హంస వాహనంలోకి అనుమతి పొందిన అర్చకులను, అధికారులను, విజపీలను మాత్రమే అనుమతించాలని ఆదేశించారు. భక్తులను గోదావరి నదిలోనికి అనుమతించకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. ముందస్తు చర్యల్లో భాగంగా నిపుణులైన గజ ఈతగాళ్ళలను, లైఫ్ జాకెట్లను సిద్ధంగా ఉంచి అందుబాటులో ఉంచారు. ఎప్పటికప్పుడు పర్యవేక్షిం కలుగకుండా ఏర్పాట్లు చేశారు. కట్టుదిట్టమైన పోలీసు పర్యవేక్షణలో అత్యంత వైభవోపేతంగా నిర్వహించిన తెప్పోత్సవ కార్యక్రమాన్ని వేలాదిమంది భక్తులు తిలకించి తరించారు. భక్తుల జై శ్రీరామ్ జై జై శ్రీరామ్ అనే నినాదాలతో గోదావరి నది తీరం మారుమ్రోగింది.

### నదీతీరంలో భక్తులను మంత్రముగ్ధులను చేసిన విద్యుత్ అలంకరణ, బాణాసంచా

శ్రీసీతారామచంద్రస్వామివారి హంస వాహనంపై ఊరేగింపు సందర్భంగా తెప్పోత్సవ కార్యక్రమానికి గౌతమీనది ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విద్యుత్ దీపాల అలంకరణతో నది తీరం మొత్తం సర్వసుందరంగా సంతరించుకుంది. స్వామి వారి ఊరేగింపుతో వచ్చిన వేదపండితుల మంత్రోచ్ఛరణాలతో రామనామ ధ్వనితో మారుమ్రోగగా, మహిళా భక్తుల కోలాట నృత్యాలతోను, బోలు వాయిద్యాలతోను, అత్యంత పండుగ వాతావరణంతో అద్భుతమైన విద్యుత్ దీపాల అలంకరణతో ఏర్పాటు చేసిన హంసవాహనంపై స్వామి వారు ఊరేగింపు జరిగింది. స్వామి వారి ఊరేగింపు సమయంలో సాంప్రదాయబద్ధంగా వస్తున్న బాణాసంచా కాల్చే కార్యక్రమం భక్తులను మంత్రముగ్ధులను చేసింది. మునుపెన్నడూ లేని విధంగా రకరకాల తారా జువ్వలు, పేలుడు సామాగ్రిలతో నదీ తీరం మారుమ్రోగింది. స్వామివారు ఊరేగింపు జరుగుతున్న దృశ్యాలను భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో శ్రీరామనామస్మరణతో తిలకించారు. ఏర్పాట్లలో భద్రాచలం జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ అఫ్ మెజిస్ట్రేట్ జస్టిస్ శివ నాయక్, భద్రాచలం ఎమ్మెల్యే డా. తెల్లం వెంకట్రావు, జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్, ఎస్పీ రోహిత్ రాజ్,ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, ఐ టిడిఏ పిఓ బి.రాహుల్, భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ,ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంటలిజెన్స్ అడిషనల్ ఎస్పీ రామోజీ రమేష్, ట్రైనింగ్ ఐఏఎస్ అధికారులు, భద్రాద్రి దేవస్థాన కార్యనిర్వహణాధికారి కే.దామోదర్ రావు, తదితర శాఖ అధికారులు పాల్గొన్నారు.

### నేడు ఉత్తర ద్వార దర్శనం

శ్రీసీతారామచంద్రస్వామి వారి వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాలలో భాగంగా 11వ రోజు అయిన మంగళవారం ఉదయం తెల్లవారుజామున 5 గంటల నుండి 6 గంటల వరకు ఉత్తరద్వారదర్శనం ద్వారా స్వామి వారు భక్తులకు దర్శనమివ్వనున్నారు. స్వామి వారి ఆలయం యొక్క ఉత్తరద్వారం వైకుంఠ ఏకాదశి నాడు మాత్రమే తెరువబడుతుంది. ఇట్టి దర్శనాన్ని స్వర్గద్వార ఏకాదశి అని పిలుస్తారు. ఈ సమయంలో దర్శనం చేసుకున్న భక్తులకు వైకుంఠ ఏకాదశి రోజున ఉత్తరద్వార దర్శనం ద్వారా స్వామి వారిని దర్శించుకుంటే ముక్కోటి దేవతలను దర్శించుకున్నట్లేనని భక్తుల ప్రగాఢ నమ్మకం.ఇట్టి ముక్కోటి ద్వారదర్శనం కొరకు అధికారులు సుమారు 500ల మంది పోలీసులతో కట్టుదిట్టమైన భద్రత నడుమ భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా ప్రశాంతవాతావరణంలో స్వామి వారి దర్శనభాగ్యం కలిగే విధంగా సకల ఏర్పాట్లు చేయనున్నారు. ఇప్పటికే ఉత్తరద్వార దర్శనం ద్వారా స్వామి వారిని దర్శించుకోవడానికి ఆన్లైన్ ద్వారాను, దేవస్థానం ప్రత్యేక కౌంటర్లలోను, రెవెన్యూ డివిజన్ కార్యాలయంలోను టిక్కెట్ల విక్రయ కేంద్రాలను ఏర్పాటు చేశారు. స్వామి వారి దర్శనం కొరకు వచ్చే భక్తుల కొరకు ప్రధాన కూడళ్ళలో ప్రత్యేక మంచినీటి వసతి, ప్రథమ చికిత్స కేంద్రాలను, ప్రసాద విక్రయ కేంద్రాలను, సమాచార కేంద్రాలను ఏర్పాటు చేశారు. సుమారు 50వేల మంది జనాభా వైకుంఠ ఉత్తరద్వార దర్శనానికి రానున్నట్లుగా అధికారులు అంచనా వేస్తున్నారు.

## నన్ను కలవండి మీకు ఫేవర్ చేస్తా ?

### (మొదటి పేజీ తరువాయి..)

ఆనుకుని ఉన్న పట్టాభూముల వ్యవహారంలో ఇప్పుడు ఇక్కడ ప్రతిష్ఠంభన.,అదే సమయంలో ఆందోళనకర పరిస్థితులు నెలకొన్నాయి. పట్టణం నడిబొడ్డున ఉన్న ఈ వాటర్‌బాడీ ని సుందరీకరించి పర్యాటక కేంద్రంగా చేయడానికి.,సీనియర్ రాజకీయ నాయకులు జూపల్లి రమేష్ ఆకాంక్ష మేరకు.,రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎంఎల్ఏ జారె ఆదినారాయణలు రూ.కోట్ల నిధులు మంజూరు ఇప్పించి ఆమేరకు పనులు మొదలెట్టించారు. దీన్లో భాగంగానే ముందుగా చెర్వుని సంపూర్ణంగా సర్వే చేయమని మంత్రి పొంగులేటి ఆదేశించడం, దీంతో రెవెన్యూ, ఇరిగేషన్, పేట మున్సిపాలిటీలు సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని యుద్ధప్రాతిపదికన చేపట్టడం సద్విదితమే. ఏదశలోనూ అక్రమాలకు తావీయరాదని కూడా మంత్రి ప్రత్యేకంగా పనికట్టుకుని చెబితే యంత్రాంగంలోని కొందరు ఇలా బేరాలు మొదలెట్టారనే వార్త ఆందోళన కలిగిస్తున్నది.

### ఇంతకీ చెర్వు విస్తీర్ణమెంత ?

వివాదాస్పద దొంతికుంట చెర్వు విస్తీర్ణంపై విభిన్న సమాచారముంది. 02.08.2016 తేదీన ఇరిగేషన్ అధికారులు జారీచేసిన లేఖలో కరకట్ట, కాలువలు, ముంపు ప్రాంతం ఈమూడింటితో కలిపి మొత్తం 29 ఎకరాల 14 కుంటలని స్పష్టంగా ఉన్నది. దీన్నే ప్రమాణంగా తీసుకుంటే కనుక, 10 హెక్టార్లకు దాటుతుంది. అందువల్ల ఎఫ్‌టిఎల్ నుంచి 30మీటర్ల దాకా బఫర్‌జోన్ నిర్ధారించాలి. ఆర్‌సినెంబర్: బి/452/05 తేది: 18.04.2008 తేదీన అప్పటి ఆర్‌డిఓ సిహెచ్ వినయ్‌మోహన్ ఇచ్చిన నివేదిక ఆధారంగా చూస్తే సర్వే నెంబర్: 1349లో గల ఈ చెర్వు వాస్తవ విస్తీర్ణం 23ఎకరాల 38 కుంటలుగా రికార్డయింది. ఈరెంటిలో ఏది వాస్తవమో ఇప్పుడు తాజాగా జరుగుతున్న ప్రతిష్ఠాత్మక సర్వే ఓ ముగింపు తేవాల్సిన అవసరమున్నది. ఒకవేళ 23ఎకరాల 38 కుంటలనే ప్రమాణంగా తీసుకుంటే చెర్వు అంచునుంచి(ఎఫ్‌టిఎల్) దీనికి ఆనుకుని ఉన్న పట్టాభూములకు 9మీటర్ల బఫర్‌జోన్ ఖరారు చేయాలి. ఇదిగో ఇక్కడే ఆ ప్రబుధ్ధుడికి సావకాశం చిక్కుతుంది. ఏముందీ..చెర్వు ఎఫ్‌టిఎల్ ని నిర్ధారించడంలో కాస్త కనికరిస్తారు. పట్టణంలోని ప్రతీ పౌరుడూ దీన్ని దగ్గరుండి కనిపెట్టలేరు కదా. అడుగో రెండడుగులో అవతలికి తోసేస్తారు. ప్రైవేటు భూములకు బఫర్‌జోన్ కలిసివస్తుంది. బహుశా ఇదే ప్లాన్ అమలు చేసేందుకు తెరచాటు ఏర్పాట్లు జరుగుతున్నాయనే అనుమానాలు పెరుగుతున్నాయి. లేకపోతే సదరు ప్రబుధ్ధుడు "ఫేవర్" చేస్తానని ఏ ధైర్యంతో చెబుతున్నాడో తేలాలి. ఒకవేళ బఫర్‌జోన్ నిర్ధారణ జరిగినా.,ఆ తర్వాతి పట్టాభూముల్లో ఇప్పటికిప్పుడు కాంక్రీట్ నిర్మాణాలకు అనుమతి వస్తుందా అంటే అదీ అనుమానమే. ఎందుకంటే ఒకటీ..చెరువుకి ఆనుకుని ఉన్న నాలుగైదు పట్టా నెంబర్లు రెవెన్యూ పహణీలో "దొంతికుంట చెర్వు లోతట్టు పట్టా భూములు" అని రికార్డు కాబడ్డాయి. కాబట్టి ఈ తరి భూమిలో ఇతరత్రా అభివృద్ధి ఇప్పట్లో సాధ్యం కాకపోవచ్చు. అంతేకాదు ఇదే అంశంతో హైకోర్టులో రిట్‌పిటిషన్ దాఖలైంది. రెవెన్యూ, ఇరిగేషన్, మున్సిపాలిటీలను అందులో పార్టీలుగా చేర్చగా.,ఎల్‌ఆర్‌ఎస్ జారీ అంశంలో ఆచితూచి వ్యవహరించాలని ఇప్పటికే ఆదేశాలు జారీ అయ్యాయి. దీనిపై జూపల్లి రమేష్ మాట్లాడుతూ ఏవిధమైన అక్రమాలను రెవెన్యూ మంత్రి ఉపేక్షించరని, తాము ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నామని అన్నారు.

## తెల్లవారుఝామున తెల్లారిన బతుకులు

**తల్లాడ, డిసెంబర్ 29, ప్రభాతవార్త**

తెల్లవారుఝామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురి ప్రాణాలు గాల్లో కలిసిపోయాయి. పూరిజగన్నాథ యాత్ర ముగించుకుని తల్లాడకు ఐదు కిలోమీటర్ల దూరంలో ఓ దాబా వద్ద ప్రయాణిస్తున్న కారును ఎదురుగా వస్తున్న లారీ మృత్యురూపంలో వచ్చి జరిగిన రోడ్డుప్రమాదంలో ముగ్గురు మృతిచెందగా ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. జనగాం జిల్లా జాఫర్‌గడ్ గ్రామానికి చెందిన ఐదుగురు తీర్ధయాత్రలకు బయల్దేరారు. యాత్ర ముగించుకుని సోమవారం తెల్లవారుఝామున 4.30 కు సత్తుపల్లిలో ఇరానీ ఛాయ్ తాగి 40 నిమిషాల వ్యవధిలో అంజనాపురం దాబా హోటల్ వద్దకు రాగానే తల్లాడ నుండి సత్తుపల్లి వైపు వెళుతున్న లారీను ఢీకొన్న ప్రమాదంలో చిల్లర బాలకృష్ణ (కార్ డ్రైవర్), రాయల అనిల్ సంఘటనా స్థలంలోనే మృతిచెందగా తీవ్ర గాయాలైన అజయ్, కొలిపాక క్రాంతి, గట్టు రాకేష్‌లను చికిత్స నిమిత్తం ఖమ్మం తరలించగా రాకేష్ చికిత్స పొందుతూ మృతిచెందాడు. వీరు ముగ్గురు స్టేషన్ ఘన్‌పూర్ ఉప్పుగల్లు ప్రాంతానికి చెందిన వారు పోలీస్‌లు గుర్తించారు. సంఘటనా స్థలం హృదయ విదారకంగ మారింది. ప్రమాదంలో నుజ్జునుజ్జు కాగా, విషయం తెలుసుకున్న ఎస్సై వెంకటేష్, సిబ్బంది చెన్నారావు, నరేష్, రాజా రంజిత్‌లు సంఘటనా స్థలానికి చేరుకుని కారులో ఉన్న వారిని డోర్లు పగలగొట్టి జేసిబి సహాయంతో బయటకు తీసి క్షతగాత్రులను ఖమ్మం తరలించారు. పూరి జగన్నాథ రథయాత్ర ముగించుకుని మరో 3 గంటల వ్యవధిలో ఇంటికి చేరాల్సిన వారు విగతజీవులుగా మారడంతో ఆయా కుటుంబాల పరిస్థితి దయనీయంగా మారింది.

### సంఘటనా స్థలంలో ఆర్తనాదాలు..

జనగాం జిల్లాకు చెందిన జాఫర్‌గడ్ స్టేషన్‌ఘన్‌పూర్ ప్రాంతాలకు చెందిన ఐదుగురు కారులో తీర్ధయాత్రకు బయల్దేరి అంజనాపురం వద్దకు రాగానే మృత్యువు కబళించింది. కారులో క్షతగాత్రుల ఆర్తనాదాలతో కేకలు వేయడంతో విషయం తెలుసుకున్న గ్రామస్థులు పోలీస్‌లకు సమాచారమిచ్చి వారు కూడా సహాయ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఏది ఏమైనా రాష్ట్రీయ రహదారిపై ముగ్గురు ప్రాణాలు గాల్లో కలిసి పోయాయి. ఈ మేరకు సీఐ ఆసుపత్రిలో క్షతగాత్రులను పరామర్శించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో డాక్యుమెంట్ రైటర్ల రాజ్యం

కొర్రీలు పెడుతున్నారని బాధితులు చెబుతున్నారు. అదే పనిని డాక్యుమెంట్ రైటర్ ద్వారా చేస్తే మాత్రం గంటల్లోనే పూర్తవుతోందని ఆరోపిస్తున్నారు. దీంతో ప్రజలు మధ్యవర్తులను ఆశ్రయించాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. ఈ వ్యవహారం అన్ని మండలాల్లో ఒకేలా కొనసాగుతోందని సమాచారం. రిజిస్ట్రేషన్ వ్యవస్థపై ప్రజల నమ్మకం దెబ్బతింటోందనే విమర్శలు ఉన్నాయి. అధికారులు స్పందించకపోవడమే ఈ పరిస్థితికి కారణమని పలువురు అంటున్నారు.

### ఒక్కో డాక్యుమెంట్‌కు వేల నుంచి లక్షలు

డాక్యుమెంట్ రైటర్లు రిజిస్ట్రేషన్ పేరుతో భారీగా డబ్బులు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఒక్కో డాక్యుమెంట్‌కు కనీసం రూ.50 వేల నుంచి రూ.2 లక్షల వరకు అదనంగా వసూలు చేస్తున్నట్లు తెలుస్తోంది. రిజిస్ట్రేషన్ ఫీజులు వేరుగా, లంచాల ఖర్చు వేరుగా మారిందని బాధితులు వాపోతున్నారు. సామాన్య ప్రజలకు ఇది భరించలేని భారంగా మారుతోంది. అవసరం లేకపోయినా డాక్యుమెంట్ల పేరుతో డబ్బులు అడుగుతున్నారని అంటున్నారు. ఈ మొత్తాలు కేవలం డాక్యుమెంట్ రైటర్ల వద్దే ఆగడం లేదనే ప్రచారం ఉంది. ఈ వ్యవహారంలో సిబ్బంది పాత్ర కూడా ఉందని విమర్శలు వినిపిస్తున్నాయి. అధికారుల పర్యవేక్షణ లేకపోవడం ఈ దందాకు ఊతమిచ్చిందని ఆరోపణలు ఉన్నాయి.

### ప్రతి టేబుల్‌కు ఫిక్స్ రేట్ల వ్యవస్థ

జిల్లాలోని ప్రతి సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో ఒక్కో టేబుల్‌కు ఒక్కో రేటు ఉన్నట్లు సమాచారం. ఆ రేట్లను కూడా డాక్యుమెంట్ రైటర్లే నిర్ణయిస్తున్నారని ఆరోపిస్తున్నారు. సిబ్బంది ఎవరు, ఏ టేబుల్‌లో పనిచేస్తున్నారన్నదానిపై రేట్లు మారుతున్నట్లు తెలుస్తోంది. ఈ మొత్తం ముందుగానే డాక్యుమెంట్ రైటర్లకు తెలియజేస్తున్నారని చెబుతున్నారు. ఆ డబ్బులు సిబ్బందికి, అధికారులకు చేరుతున్నాయనే విమర్శలు ఉన్నాయి. ఈ విధానం ఓ వ్యవస్థగా మారిందని ప్రజలు చర్చించుకుంటున్నారు. అధికారిక రిజిస్ట్రేషన్ విధానానికి ఇది పూర్తిగా విరుద్ధమని నిపుణులు అంటున్నారు. అయినా ఎవరూ ప్రశ్నించలేని పరిస్థితి నెలకొంది.

### నిజాయితీగా పనిచేస్తే అడ్డంకులే

కొంతమంది సబ్ రిజిస్ట్రార్లు నిజాయితీగా పనిచేయాలని ప్రయత్నిస్తే డాక్యుమెంట్ రైటర్లు అడ్డుకుంటున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ప్రజలకు నేరుగా సేవలు అందించాలనే నిర్ణయాలు కుదరనివ్వడం లేదని సమాచారం. ఇటీవల ఓ సబ్ రిజిస్ట్రార్ లంచాలు తీసుకోకుండా పనిచేయాలని నిర్ణయించుకున్నాడనే ప్రచారం జరిగింది. ఆ తర్వాత ఆయన్ను ఏసీబీ కేసులో ఇరికించారనే చర్చలు జోరుగా సాగుతున్నాయి. ఇది నిజమైతే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థమవుతోందని ప్రజలు అంటున్నారు. నిజాయితీకి శిక్ష పడుతోందనే భావన బలపడుతోంది. ఈ ఘటన మిగిలిన అధికారుల్లో భయాన్ని కలిగించిందని చెబుతున్నారు. ఫలితంగా వ్యవస్థ యథావిధిగా కొనసాగుతోందనే విమర్శలు ఉన్నాయి.

### లక్షలు చెల్లించినా మళ్లీ చేతులు చాచే పరిస్థితి

లక్షల రూపాయలు ఖర్చు చేసి రిజిస్ట్రేషన్ పూర్తిచేసుకున్నా సమస్యలు తీరడం లేదని బాధితులు చెబుతున్నారు. డాక్యుమెంట్ రైటర్ ద్వారా లంచాలు ఇచ్చినా మరుసటి రోజు దస్తావేజుల కోసం వెళ్లినప్పుడు మళ్లీ డబ్బులు అడుగుతున్నారని ఆరోపిస్తున్నారు. సిబ్బందికి మరోసారి 'బుట్ట' పెట్టాల్సిన పరిస్థితి ఏర్పడిందని వాపోతున్నారు. ఇది పూర్తిస్థాయి దోపిడీగా మారిందని అంటున్నారు. ప్రజలు ప్రశ్నిస్తే పనులు నిలిపేస్తారనే భయం నెలకొంది. ఫిర్యాదు చేసే ధైర్యం ఎవరికీ రావడం లేదని సమాచారం. ఈ వ్యవహారం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని విమర్శలు వస్తున్నాయి. అధికార యంత్రాంగం మౌనం పాటించడమే సమస్యగా మారిందని అంటున్నారు.

### నిబంధనలు ఉన్నా అమలు లేని పరిస్థితి

ఇంటి నెంబర్ ఆధారంగా రిజిస్ట్రేషన్ చేయడానికి ఎలాంటి ఇబ్బంది లేదని నిబంధనలు స్పష్టంగా చెబుతున్నాయి. అయినా సిబ్బంది సహకరించడం లేదని బాధితులు ఆరోపిస్తున్నారు. కనీసం లక్ష రూపాయలు చేత ముట్టనిదే డాక్యుమెంట్లను తాకడం లేదని చెబుతున్నారు. నిబంధనలను పక్కనపెట్టి డబ్బే ప్రామాణికంగా మారిందని విమర్శలు ఉన్నాయి. సామాన్య ప్రజలకు చట్టాలు పనికిరాకుండా పోతున్నాయనే భావన పెరుగుతోంది. అధికారిక వెబ్‌సైట్లలో ఉన్న మార్గదర్శకాలు కార్యాలయాల్లో అమలుకావడం లేదని అంటున్నారు. ఈ పరిస్థితి వల్ల ప్రజలు అప్పులు చేసి రిజిస్ట్రేషన్లు చేయించుకుంటున్నారని సమాచారం. ఇది సామాజిక అసమానతలను మరింత పెంచుతోందనే అభిప్రాయాలు ఉన్నాయి.

### సమాంతర రిజిస్ట్రేషన్ వ్యవస్థేనా?

డాక్యుమెంట్ రైటర్లు సిండికేట్‌గా ఏర్పడి వ్యవస్థను నడుపుతున్నారనే ఆరోపణలు తీవ్రమవుతున్నాయి. సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయాలకు సమాంతరంగా మరో వ్యవస్థ నడుస్తోందని ప్రజలు అంటున్నారు. తాము పంపిన డాక్యుమెంట్లనే రిజిస్ట్రేషన్ చేయాలని ఒత్తిడి తెస్తున్నారని విమర్శలు ఉన్నాయి. కొందరు సబ్ రిజిస్ట్రార్లను బ్లాక్‌మెయిల్ చేస్తున్నారనే ఆరోపణలూ వినిపిస్తున్నాయి. ఇది ప్రజాస్వామ్య పాలనకు ప్రమాదకరమని విశ్లేషకులు చెబుతున్నారు. జిల్లా యంత్రాంగం వెంటనే జోక్యం చేసుకోవాలని డిమాండ్లు వస్తున్నాయి. పూర్తి స్థాయి విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలన్న డిమాండ్ పెరుగుతోంది. లేదంటే ప్రజల విశ్వాసం పూర్తిగా కోల్పోయే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు.

## యూరియా కోసం రోడ్డెక్కిన అన్నదాత

### ఏఓ తాజుద్దీన్ హామీతో ఆందోళన విరమణ

*తల్లాడ, డిసెంబర్ 29, ప్రభాతవార్త*

రబీ సీజన్‌కు సంబంధించి రైతులు యూరియా కోసం సొసైటి కార్యాలయానికి చేరుకోగా యాప్ ద్వారా బుక్ చేసుకున్న వారికే యూరియా ఇస్తామని చెప్పడంతో రైతులు నేరుగా ఇవ్వాలని రోడ్డెక్కడంతో ట్రాఫిక్ స్తంభించింది. రబీ సీజన్‌కు సంబంధించి ఇప్పుడిప్పుడే నాట్లు వేసుకుంటుండగా రైతులు రోజువారీలాగే జిరాక్స్ లతో యూరియా పంపిణీ చేస్తారనుకుని సొసైటీ కార్యాలయానికి చేరుకోగా వ్యవసాయ శాఖా



అధికారులు సొసైటీ సిబ్బంది యాప్‌లో దరఖాస్తు చేసుకున్నారా అని ప్రశ్నించగా లేదని చెప్పడంతో యాప్‌లో దరఖాస్తు చేసుకుంటేనే యూరియా పంపిణీ చేస్తామని కలాకండిగా చెప్పగా రైతులు రోడ్డెక్కారు. దీంతో పోలీస్‌లు స్థానిక ఏఓ ఎండి. తాజుద్దీన్‌కు సమాచారమివ్వగా ఆయన రైతుల వద్దకు వచ్చి యాప్‌లో నమోదు చేసుకోమని చెప్పి ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లగా యాప్‌లో సాంకేతిక సమస్య తలెత్తడంతో పంపిణీ చేస్తామని హామీ ఇవ్వడంతో రైతులు వెంటనే ఆందోళన విరమించారు. దీంతో కానిస్టేబుల్ ఆంగోతు శ్రీను సొసైటీ వద్ద రైతుల పాస్‌బుక్‌లు, ఆధార్ కార్డు తీసుకుని పంపిణీ చేయించడంలో కీలకపాత్ర పోషించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓలు, సొసైటీ సిబ్బంది రైతులకు ఇబ్బంది లేకుండా స్టాక్ ఉన్న యూరియాను పంపిణీ చేశారు.

## పింజరమడుగులో మంచినీటి బోరుకు మరమ్మతులు

*కామేపల్లి, డిసెంబర్ 29 ప్రభాతవార్త:*



కామేపల్లి మండలం పింజరమడుగు ఎస్టీ కాలనీలో మంచినీటి బోరు కు సోమవా రం మరమ్మతులు నిర్వహించారు. పంచా యతీ సర్పంచ్ గుగులోత్ బాషా, ఉప సర్పంచ్ విజంల నాగభూషణం, పంచా యతీ కార్యదర్శి గోపిక ఆధ్వర్యంలో బోరు కు మరమ్మతులు నిర్వహించారు. ఈ కార్య క్రమంలో గ్రామ పెద్దలు దమ్మాలపాటి సత్యనారాయణ, కిన్నెర రామచంద్రయ్య, సత్యం, బోర్ మెకానిక్ ఎర్రబోయిన లక్ష్మీ నారాయణ, పంప్ ఆపరేటర్ మల్లెంపాటి వెంకటేశ్వర్లు, పంచాయతీ సిబ్బంది, గ్రామ స్తులు పాల్గొన్నారు.

## తెల్లవారుఝామున తెల్లారిన బ్రతుకులు

### రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మృతి

### మృతులంతా జనగాం జిల్లాకు చెందిన వారు

*తల్లాడ, డిసెంబర్ 29, ప్రభాతవార్త*

తెల్లవారుఝామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురి ప్రాణాలు గాల్లో కలిసిపోయాయి. పూరిజగన్నాథ యాత్ర ముగించుకుని తల్లాడకు ఐదు కిలోమీటర్ల దూరంలో ఓ దాబా వద్ద ప్రయాణిస్తున్న కారును ఎదురుగా వస్తున్న లారీ మృత్యురూపంలో వచ్చి జరిగిన రోడ్డుప్రమాదంలో ముగ్గురు మృతిచెందగా ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. జనగాం జిల్లా జాఫర్‌గడ్ గ్రామానికి చెందిన ఐదుగురు తీర్థయాత్రలకు బయల్దేరారు. యాత్ర ముగించుకుని సోమవారం తెల్లవారుఝామున 4.30 కు సత్తుపల్లిలో ఇరానీ ఛాయ్ తాగి 40 నిమిషాల వ్యవధిలో అంజనాపురం దాబా హోటల్





వద్దకు రాగానే తల్లాడ నుండి సత్తుపల్లి వైపు వెళుతున్న లారీను ఢీకొన్న ప్రమాదంలో చిల్లర బాలకృష్ణ (కార్ డ్రైవర్), రాయల అనిల్ నాంపెల్లి నాగులు మృతిచెందగా తీవ్ర గాయాలైన అజయ్, కొలిపాక క్రాంతి, గట్టు రాకేష్‌లను చికిత్స నిమిత్తం ఖమ్మం తరలించగా రాకేష్ చికిత్స పొందుతూ మృతిచెందాడు. వీరు ముగ్గురు స్టేషన్ ఘన్‌పూర్ ఉప్పుగల్లు ప్రాంతానికి చెందిన వారు పోలీస్‌లు గుర్తించారు. సంఘటనా స్థలం హృదయ విదారకంగ మారింది. ప్రమాదంలో నుజ్జునుజ్జు కాగా, విషయం తెలుసుకున్న ఎస్సై వెంకటేష్, సిబ్బంది చెన్నారావు, నరేష్, రాజా రంజిత్‌లు సంఘటనా స్థలానికి చేరుకుని కారులో ఉన్న వారిని డోర్లు పగులగొట్టి జేసిబి సహాయంతో బయటకు తీసి క్షతగాత్రులను ఖమ్మం తరలించారు. పూరి జగన్నాథ రథయాత్ర ముగించుకుని మరో 3 గంటల వ్యవధిలో ఇంటికి చేరాల్సిన వారు విగతజీవులుగా మారడంతో ఆయా కుటుంబాల పరిస్థితి దయనీయంగా మారింది.

**సంఘటనా స్థలంలో ఆర్తనాదాలు..**

జనగాం జిల్లాకు చెందిన జాఫర్‌గడ్ స్టేషన్‌ఘన్‌పూర్ ప్రాంతాలకు చెందిన ఐదుగురు కారులో తీర్థయాత్రకు బయల్దేరి అంజనాపురం వద్దకు రాగానే మృత్యువు కబళించింది. కారులో క్షతగాత్రుల ఆర్తనాదాలతో కేకలు వేయడంతో విషయం తెలుసుకున్న గ్రామస్తులు పోలీస్‌లకు సమాచారమిచ్చి వారు కూడా సహాయ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఏది ఏమైనా రాష్ట్రీయ రహదారిపై ముగ్గురు ప్రాణాలు గాల్లో కలిసి పోయాయి. ఈ మేరకు సీఐ ఆసుపత్రిలో క్షతగాత్రులను పరామర్శించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## శబరిమలైకు తరలివెళ్ళిన తల్లాడ సర్పంచ్

*తల్లాడ, డిసెంబర్ 29, ప్రభాతవార్త*

తల్లాడ మేజర్ పంచాయితీ సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు సోమవారం శబరిమలైకు తరలివెళ్ళారు. అయ్యప్పదీక్షలో ఉన్న పెరిక తోటి అయ్యప్పలతో కలిసి స్థానిక శ్రీ కృష్ణ మందిరంలో ఇరుముడి కార్యక్రమం గురుస్వామి తనుగుల మణికంఠ శర్మ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా బంధు మిత్రులు, స్నేహితులు, కుటుంబ సభ్యులు



కార్యక్రమానికి తరలిరాగా, కార్యక్రమంలో గాదె నర్సింహారావు, గుడిపల్లి పుల్లయ్య, సీతారామిరెడ్డి హాజరు కాగా కార్యక్ర మానంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## ప్రజాపక్షమే సిపిఐ పార్టీ ప్రధాన లక్ష్యం

### ఖమ్మంలో జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలి

### సిపిఐ మండల కార్యదర్శి పుచ్చకాయల వెంకటేశ్వర్లు

*కామేపల్లి, డిసెంబర్ 29 ప్రభాతవార్త:*

ప్రజాపక్షమే సిపిఐ పార్టీ ప్రధాన లక్ష్యం మని ఆ పార్టీ మండల కార్యదర్శి పుచ్చకా యల వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు పు చ్చకాయల కృష్ణ యాదవ్ సోమవారం అన్నారు. ఎన్నికల్లో గెలిచిన ఓడిన ప్రజల పక్షాన నిలిచి ప్రజా సమస్యల పరిష్కారా నికై పోరాడుతామన్నారు. వచ్చే నెల 18న ఖమ్మం నగరంలో నిర్వహిస్తున్న పార్టీ భా రీ బహిరంగ సభకు పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయా లని కోరారు. తాళ్లగూడెం గ్రామంలో తమ పార్టీకి చెందిన వారు ఎవరు కూడా ఇతర పార్టీలో చేరలేదని



వారు తెలిపారు. ఈ కా ర్యక్రమంలో సిపిఐ మండల నాయకులు పుచ్చకాయల వెంకటకృష్ణ, పుచ్చకాయల చిన్న వెంకటేశ్వర్లు, పుచ్చకాయల కోటయ్య, వంకాయలపాటి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.




## ప్రమాదవశాత్తు అదుపు తప్పి ట్రాక్టర్ బోల్తా..

### తృటిలో తప్పించుకున్న డ్రైవర్

*నేలకొండపల్లి, డిసెంబర్ 29 ప్రభాతవార్త :*

చెరువు మాదారం గ్రామం వద్ద సోమవారం ప్రమాదవశాత్తుఅదుపు తప్పి



ట్రాక్టర్ బోల్తా కొట్టింది. ఈ సంఘటనలో ట్రాక్టర్ డ్రైవర్ తృటిలో ప్రమాదం నుంచి తప్పించుకున్నారు. ఖమ్మం నుంచి ఆంధ్రప్రదేశ్ లోని ఓ క్వారీ వద్దకు ట్రాక్టర్ వేగంగా వెళుతూ మార్గమధ్యం లోని చెరువుమాధారం గ్రామం వద్దకు రాగానే ట్రాక్టర్ అదుపు తప్పి పల్టీ కొట్టిబోల్తా పడింది. ట్రాక్టర్ డ్రైవర్ లక్ష్మయ్య తృటిలో ప్రమాదం నుంచి తప్పించుకున్నారు. పక్కనే ఉన్న వ్యవసాయ బావి నుంచి రెప్పపాటులో ప్రమాదం తప్పిపోయింది

## గంజాయి కేసులో నిందుతుడికి 20 ఏండ్ల జైలు శిక్ష...

*ఖమ్మం లీగల్ , డిసెంబర్ 29 ప్రభాతవార్త :*

గంజాయి కేసులో నిందుతుడికి 20 ఏండ్ల జైలు శిక్ష.....2లక్షల జరిమానా విధిస్తూ.. మొదటి అదనపు జిల్లా మరియు సెషన్స్ కోర్టు న్యాయమూర్తి కె. ఉమాదేవి తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం... 2020 ఏడాది అక్టోబర్ 8 న కొణిజర్ల పోలీసులు ఆధ్వర్యంలో తనికెళ్ళ గ్రామ శివారులో వాహనాలు తనిఖీ చేస్తుండగా అనుమాన స్పదంగా కనిపించిన ఇన్నోవా కారు ను తనిఖీ చేయగా 19లక్షల విలువ గల 130 కేజీల గంజాయిని గుర్తించారు. నిందుతుడుని అదుపులో తీసుకునే విచారించగా అక్రమార్జన కోసం చింతూరు నుండి జాహిరాబాద్ కు గంజాయి సరఫరా చేస్తునట్లు విచారణ వెల్లడైంది. నిందితుడు సంగారెడ్డి జిల్లా మనియార్ గ్రామానికి చెందిన కేతావత్ ప్రవీణ్ కుమార్ (25)గా గుర్తించి కొణిజర్ల పోలీస్ స్టేషన్ లో విదీశీలీ, 1985 చట్టం కింద కేసు నమోదు చేసిన పోలీసులు సమగ్ర దర్యాప్తు అనంతరం కోర్టులో అభియోగపత్రం దాఖలు చేశారు. నిందితుడిపై మోపిన అభియోగం రుజువు కావటంతో న్యాయమూర్తి పైవిధంగా తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ కు సహకరించిఅడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ,జె. శరత్ కుమార్ రెడ్డి, క కానిస్టేబుల్ రామారావు,కానిస్టేబుల్ మల్లికార్జున రావు, కోర్టు లైజనింగ్ కె.శ్రీకాంత, హోంగార్డ్ ఎండీ.ఆయూబ్ లు సహకరించారు.


**బహిరంగ ప్రకటన**

నా క్లయింట్ అయిన ఖమ్మం టౌన్, బురహాన్పురంలో ఉండే పఠాన్ సుజాత, భర్త పఠాన్ గోపీ వారి సూచనతో యావన్మందికి తెలియజేయడం ఏమనగా, ఖమ్మం జిల్లా, ఖమ్మం రెవిన్యూ జిల్లా, ఖమ్మం అర్బన్ (లోగా ఖమ్మం రూరల్) రెవిన్యూ మండలం, ఖమ్మం మున్సిఫల్ కార్పోరేషన్ (లోగా కైకొండాయిగూడెం గ్రామ పంచాయితి ఏరియాలో మల్లెమడుగు రెవిన్యూ సర్వే నెం. 232/అ మరియు 233 (దస్తావేజు ప్రకారం), సర్వే నెం. 232 పార్టు మరియు 233 పార్టు (ల్యాండ్ కన్వర్షన్ ప్రకారం) మిందు వలె, ప్లాటు నెం.33, విస్తీర్ణము :15000 చదరపు గజములు మరియు ప్లాటు నెం.34 విస్తీర్ణము : 11500 చదరపు గజములు, వెరశి ఏక ఖండముగా మొత్తం విస్తీర్ణము : 26500 చదరపు గజములు గల ఆస్తికి నా క్లయింట్ యాజమాని అయ్యి ఉన్నారు. ఇట్టి ఆస్తికి సంబంధించిన ఒరిజినల్ దస్తావేజు నెం.8363/2025. తేది. 22.08.2025, ఈ దస్తావేజును తీసుకొని బురహానపురం నుండి జెండాల సెంటర్ వస్తుండగా మార్గమధ్యంలో పైన తెలిపిన ఒరిజినల్ దస్తావేజు పోయినవని తెలిపినారు. సదరు ఒరిజినల్ దస్తావేజు నెం.8363/2025 ఎవరికైనా దొరికిన ఎడల నాకు గానీ, నా క్లయింట్కు గానీ అందజేయ గలరు. కూనాటి చంద్రశేఖర్ న్యాయవాది, ఖమ్మం !! 3. 9494038857 9959593464

## ఆది కర్మయోగి లఘు చిత్రానికి ప్రశంసం

**- గిరిజనులను అభినందించిన సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, దిల్ రాజు**


**చర్ల, డిసెంబర్ 29 ( ప్రభాతవార్త ):** బతుకమ్మ యాంగ్ ఫిల్మ్ మేకర్స్



చాలెంజ్ పేరిట రాష్ట్ర ప్రభుత్వంనేతృత్వంలో ( తెలంగాణా ఫిల్మ్ డవలప్ మెంట్ కార్పోరేషన్) షార్ట్ ఫిల్మ్ ల పోటీలను నిర్వహించింది.ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విజేతలకు ఈనెల 29 (సోమవారం ) హైదరాబాద్ లోని రవీంద్ర భారతిలో సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి,దిల్ రాజు సమక్షంలో బహుమతులు అందజేశారు.తెలంగాణ ప్రజా పాలన ప్రారంభమైన నాటి నుంచి ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలపై షార్ట్ ఫిలిమ్స్ తో పాటు బతుకమ్మ పాటలను ఉత్సవాల సందర్భంగా ఆహ్వానించారు.ఈ పోటీలో గెలిచిన మొదటి బహుమతి 3లక్షలు ద్వితీయ బహుమతి 2లక్షలు తృతీయ బహుమతి లక్ష చొప్పున విజేతలకు ఎంఫిడీసీ చైర్మన్ దిల్ రాజు ( ఐ అండ్ పీఆర్ ) నగదు షీల్డ్ ను



అందజేసారు ఆయా షార్ట్ ఫిలింకాంపిటేషన్లో సుమారు 550 షార్ట్ ఫిలిమ్స్ పాల్గొన్నాయి.ఈ పోటీల్లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలానికి సంభంధించిన ఆదివాసీ యువకులు చేసిన లఘు చిత్రం ఆహుతులను ఎంతగానో ఆకట్టుకుంది, మారుమూల ఏజెన్సీ గిరిజన ప్రాంతాలలోని వర్షాకాలం మరియు రహదారి లేని గ్రామాలలో గిరిజనులు పడుతున్న అవస్థలను మేళవిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను జోడిస్తూ తీసిన ఈ చిత్రం ఎంతగానో ఆదరణ పొందింది,అయితే ప్రైజ్ మనీ బహుమతి దక్కించుకో పోయినప్పటికీ ప్రశంస మాత్రం అందుకుంది ఈ లఘు చిత్రం, ఆదిఖర్మయోగిలో మండలానికి చెందిన ఆదివాసి యువకులు కోర్సా శివప్రసాద్ కారం వైష్ణవి మడివి మహేష్ తెల్లం కవిత మీడియం అర్జున్ మునగల నానాజీ, దుబ్బ వినోద్ కుంజ అశోక్ లు నటించి మెప్పించారు, జి.లక్ష్మణ్ కుమార్ ఈ లఘు చిత్రానికి దర్శకత్వం వహించగా ప్రొడ్యూసర్ గా సరవనన్ వ్యవహరించారు, సాగర్ పర్యవేక్షణ చేశారు, గ్రామీణ స్థాయి నుంచి రాష్ట్రస్థాయికి ఆదివాసి యువకులు నటించడం ఆది కర్మయోగి లఘు చిత్రం రాష్ట్రస్థాయిలో తీసుకువెళ్లి ప్రశంసలు అందుకోవడం పట్ల పలువురు ప్రశంసించారు.




## రామ భక్తుల సేవలో లయన్స్ క్లబ్ ఐదో రోజు ఉచితంగా అల్పాహారాలు పంపిణీ

**భద్రాచలం టౌన్, ప్రభాతవార్త :**



భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థాన ప్రాంగణంలో జరుగుతున్న వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాలను వీక్షించేందుకు వస్తున్న భక్తుల సౌకర్యార్థం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచితంగా అల్పాహారం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఇతరుణంలో ఈ కార్యక్రమం సోమవారం కు ఐదో రోజుకు చేరుకోగా కొనిజర్ల సత్యనారాయణ తన ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో కురిచేటి శ్రీనివాసరావు సిద్ధారెడ్డి, నరసారెడ్డి, అనుగోజు నరసింహ చారి, పవన్, రామలింగేశ్వర రావు, జిందా తదితరులు పాల్గొన్నారు.

## ఏజెన్సీ ప్రాంతంలో మార్షల్ ఆర్ట్స్‌ను ప్రోత్సహించాలి

**దుమ్ముగూడెం. ప్రభాతవార్త :**





తెలుగు రాష్ట్రంలోని ఏజెన్సీ ప్రాంతాల్లో మార్షల్ ఆర్ట్స్ విద్యను ప్రోత్సహించేలా కృషి చేయాలని అఖిల భారత పంచాయత్ పరిషత్ దక్షిణాది రాష్ట్రాల కోఆర్డినేటర్ ప్రముఖ దర్శక నిర్మాత దుమ్ముగూడెం మండలం చెరుపల్లి గ్రామ నివాసి అయిన పాకాలపాటి విజయ వర్మ అన్నారు న్యూఢిల్లీలో జరుగుతున్న తమో మార్షల్ ఆర్ట్స్ నేషనల్ ఛాంపియన్ షిప్ 2025 కు వివిఐపి అతిథిగా విజయ వర్మను నిర్వాహకులు ఆహ్వానించారు ఈ సందర్భంగా ఆ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ మార్షల్ ఆర్ట్స్ విద్య ఏజెన్సీ ప్రాంతంలో కూడా ప్రోత్సహించేలా నిర్వాహకులు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలోని భగత్ సింగ్ మనువడు ఎడ్వింధర్ సింగ్ సాధు కూడా ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు భగత్ సింగ్ మనవడితో కలిసి కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని భారత స్వాతంత్ర పోరాటంలో అల్లూరు సీతారామరాజు చేసిన పోరాటాల గురించి ఆయనతో పాలుపంచుకోవడం జరిగిందని విజయవర్మ తెలిపారు పాఠశాలలు కళాశాలలో కూడా మార్షల్ ఆర్ట్స్ విద్యను ప్రోత్సహించేలా అసోసియేషన్ కృషి చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో పలువురు అసోసియేషన్ సభ్యులు ఎమ్మెల్యేలు క్రీడా ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు

## స్వామివారికి వెండి వస్తువుల బహూకరణ

**బూర్గంపహాడ్, డిసెంబర్ 30, ప్రభాతవార్త:**

ముక్కోటి సందర్భంగా నాగినేని ప్రోలు, రెడ్డిపాలెం గ్రామంలో కొలువై ఉన్న శ్రీ సీతారామచంద్ర స్వామి వారికి అత్తిపట్ల పుల్లయ్య విజయ దంపతులు గార్ల కుమారులు వెంకటేశ్వరరావు, అరుణ దంపతులు,అత్తిపట్ల శ్రీను, ప్రవీణ, దంపతులు వారి కుమారుడు శ్రీకాంత్ లు స్వామి వారికి వెండి వస్తువులు బహుకరించారు. సుమారు లక్ష 80 వేల రూపాయల విలువగల స్వామి వారికి వక్షస్థల, పాదుకలు, కర్ణ పత్రాలు వెండి వస్తువులు ఆలయ కమిటీకి సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు మురళీకృష్ణమాచార్యులు వేద ఆశీర్వచనం అందించారు. ఈ




కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మొండెద్దుల వెంకటేశ్వర రెడ్డి ,దౌపాటికృష్ణమూర్తి, బిజ్జం శ్రీనివాసరెడ్డి, మెట్టు నాగి రెడ్డి,బానోత్ రామదాసు, తదితరులు పాల్గొన్నారు.


## కన్నుల పండుగగా స్వామివారి తెప్పోత్సవం

**- గోదావరినదిలో హంస వాహనంపై విహారం చేసిన పర్ణశాల రామయ్య**

**దుమ్ముగూడెం .ప్రభాతవార్త :**



శ్రీ వైకుంఠ ఏకాదశి ఉత్సవాల్లో భాగంగా సోమవారం సాయంత్రం పర్ణశాలలోని శ్రీ సీతారామచంద్ర స్వామి వారు గోదావరి నదిలో హంస వాహనంపై విహారం చేశారు సమీప గోదావరి నది వద్ద విద్యుత్ దీపాలతో అలంకరించిన హంసవాహనం పై శ్రీ సీతారామచంద్ర స్వామి వారిని



కూర్చుండబెట్టారు గోదావరి నదిలో మూడు పర్యాయాలు స్వామివారు విహరించారు స్వామివారి తెప్పోత్సవాన్ని తిలకించేందుకు చుట్టుపక్కల గ్రామాల నుండి అనేకమంది భక్తులు పర్ణశాలకు వచ్చి స్వామివారి తెప్పోత్సవాన్ని తిలకించారు జైశ్రీరామ్ జై జై శ్రీరామ్ అనే నినాదాలతో గోదావరి నది ప్రాంతం మారుమ్రోగింది ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం తహసిల్దార్ మామిడి అశోక్ కుమార్ ఎంపీడీవో వివేక్ రామ్ సిఐ వెంకటప్పయ్య పలువురు దేవాలయ అధికారులు మండల అధికారులు పర్ణశాల గ్రామపంచాయతీ సర్పంచ్ ఖాదర్ బాబు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

**- ఉత్తర ద్వార దర్శనానికి ఏర్పాట్లు పూర్తి**

ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాల లోని శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవాలయంలో శ్రీ వైకుంఠ ఏకాదశి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం ఉదయం 5 గంటలకు స్వామి వారు ఉత్తరం ద్వారా భక్తులకు దర్శనమివ్వనున్నారు అందుకుగాను దేవాలయ అధికారులు మండల అధికారులు అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు ఉత్తర ద్వార దర్శనానికి అనేకమంది భక్తులు తరలి రానుండడంతో ఏర్పాట్లను పూర్తి చేశారు భక్తులకు స్వామివారి దర్శనం అయ్యేలా చర్యలు చేపట్టారు.

## మాస్టర్ అథ్లెటిక్స్‌లో గౌరవరం ఉపాధ్యాయుని ప్రతిభ

**దుమ్ముగూడెం. ప్రభాతవార్త :**

కరీంనగర్ జిల్లాలో రాష్ట్ర స్థాయి మాస్టర్ అథ్లెటిక్స్ పోటీలలో దుమ్ముగూడెం మండలం గౌరవరం గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలకు చెందిన ఉపాధ్యాయుడు తోలెం శ్రీనివాసరావు మంచి ప్రతిభను చాటారు ఈనెల 27 28 తేదీల్లో జరిగిన మాస్టర్ అథ్లెటిక్స్ పోటీల్లో జీవశాస్త్ర ఉపాధ్యాయుడు శ్రీనివాసరావు లాంగ్ జంప్ 100 మీటర్ల పరుగు పందెంలో తన ప్రతిభను చాటి పథకాలు సాధించాడు లాంగ్ జంప్ విభాగంలో బ్రాంజ్ పథకం 100 మీటర్ల పరుగు పందెంలో సిల్వర్ పథకాన్ని సాధించి



గౌరవరం పాఠశాలకు మంచి పేరును తీసుకువచ్చాడు ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం మడకం మోతీరు, పలువురు ఉపాధ్యాయులు ఆయన్ను అభినందించి మాట్లాడుతూ పాఠశాలలో జీవశాస్త్రం బోధించే ఉపాధ్యాయుడు అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గొని పథకాలు సాధించి పాఠశాలకు మంచి పేరును గుర్తింపును తీసుకురావడం అభినందనీయమన్నారు ఈ కార్యక్రమంలో పలువురు పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# పని హక్కును కాలరాసిన బిల్లు.

**ఏన్కూరు,డిసెంబర్ 29, ప్రభాత వార్త :**

కరోనా కాలంలో పరిశ్రమలు..రవాణా..మొత్తం దేశ ఆర్థిక వ్యవస్తే కుదేలైనప్పు డు..కేవలం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం..మాత్ర మే గ్రామీణ పేదలకు పట్టేడన్నం పెట్టింది.అలాంటి చట్టాన్ని రద్దు పరచి..వీబీ జీ రామ్ జీ..బిల్లును ఆమోదించడం ప్రజల జీవించే హక్కును కాలరాయడ మే..2005 నాటి మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం చట్టం ను.. రద్దు పరచి ఆ స్థానంలో తెచ్చిన 2025 వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్ గార్ అండ్ అజీవికా మిషన్ (గ్రామీణ్)వీ.బీ.జీ. రామ్ జీ బిల్లు పార్లమెంట్ లో ఆమోదం పొందింది.ఈ బిల్లుపై ప్రతిపక్ష పార్టీలు పెద్ద ఎత్తున ఆందోళనకు ది గాయి.దేశ గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో వచ్చిన మార్పులకు అనుగుణంగా రెం డు దశాబ్దాల క్రితం తెచ్చిన పాత చట్టం స్థానంలో..సరికొత్త ఆదర్శాలు లక్ష్యా లతో ఈ కొత్త చట్టాన్ని తెస్తున్నామని ఎన్డీఏ ప్రభుత్వం చెబుతుంది.పాత దా నికంటే ఇది అత్యంత పారదర్శక మైనదని..గ్రామీణ పేదలకు మరిన్ని ఎక్కువ పని దినాలు కల్పించడమే కాకుండా తాగు..సాగునీరు..మౌలిక సదుపాయా ల కల్పనకు అధిక ప్రాధాన్యం దక్కుతుందని మోడీ ప్రభుత్వం చెబుతోంది.కా నీ అసలు ఈ చట్టాన్ని ఎందుకు మార్చవలసి వచ్చింది? తిండి పెట్టిన చట్టం పోయి.. నూటికి 60శాతం మంది వ్యవసాయ రంగంపై ఆధారపడిన దేశం మనది.నూ టికి 70 శాతం మంది దారిద్రరేఖకు దిగువన ఉన్నట్లు అనేక లెక్కలు చెబుతు న్నాయి.మనలాంటి దేశంలో గ్రామీణ ప్రాంతంలో ఏడాదికి వంద రోజులు హ క్కు పని కల్పించిన చట్టం పాతది.ఈచట్టం ద్వారా బాగా అమలు జరిగిన చో ట పేదల కొనుగోలు శక్తి పెరిగింది.వలసలు తగ్గాయి.సంపన్నులతో పేదలు బే రమాడే శక్తి వచ్చింది.ప్రపంచ వ్యాప్తంగా ఆర్థిక సంక్షోభాలు వచ్చినప్పుడు మ నలాంటి దేశంలో వాటిని తట్టుకొని నిలబడటానికి గ్రామీణ ఉపాధి హామీ చ ట్టం తోడ్పడింది.రెండు దశాబ్దాలుగా వ్యవసాయ కూలీలకు ఆత్మస్థైర్యాన్ని.. ఆర్థిక స్వావలంబనను..భూస్వామ్య బంధనాల నుండి స్వాతంత్ర్యాన్ని కల్పి స్తూ..గ్రామీణ ఆర్థిక..సామాజిక ముఖచిత్రాన్ని మార్చిన చట్టాన్ని ఎటువంటి బాధ్యతలు లేని..పరిమిత బడ్జెట్ పథకంగా మార్చేశారు. రాష్ట్రాల అధికారం పోయి..ఇప్పటివరకు పని కల్పించే బాధ్యత గ్రామసభల ద్వారా రాష్ట్రాలకు ఉండేది. అన్ని అధికారాలను ఇకపై కేంద్రం లాగేసుకుంటుంది.ఎంజీ నరేగా ప్రకారం ఏ గ్రామంలోనైనా నిరుపేదలు..రైతులు..చేతివృత్తి దారులు..పని కావాలని అడి గితే 15 రోజుల లోపల వారికి పని కల్పించాల్సి న బాధ్యత రాష్ట్ర ప్రభుత్వాల కు ఉండేది.కానీ కొత్త బిల్లు సెక్షన్ 5(1) ప్రకారం..ఎక్కడ పని కల్పించాలో కేం ద్ర ప్రభుత్వం నోటిపై చేసిన గ్రామీణ ప్రాంతాలలో మాత్రమే కల్పిస్తారు.అంతా కేంద్ర ప్రభుత్వం ఏప్రాంతాన్ని నోటిపై చేయలేదో ఆప్రాంత ప్రజలకు హక్కు ఉం డదు.అంటే సార్వ జనీనంగా..సార్వ కాలీనంగా ఉన్న హామీని కాలరాసి ఇత ర సాధారణ పథకం లాగా కేంద్ర ప్రభుత్వం ఈ చట్టాన్ని మార్చేసింది.పాత చ ట్టంలో డిమాండ్ చేసిన15 రోజుల లోపు పని కల్పించాల్సి ఉంటుంది.అలా కల్పించకపోతే నిరుద్యోగ భృతి చెల్లించాలి..కార్మికులకు ఇచ్చే వేతనాలలో 1 00 శాతం నిధులు కేంద్ర ప్రభుత్వానివే. కానీ కొత్త బిల్లు సెక్షన్ 4 (5) ప్రకారం కేంద్ర ప్రభుత్వం కార్మికుల పని డిమాండును బట్టి నిధులు కాకుండా రాష్ట్రా లు వారిగా నిధులు కేటాయిస్తుంది.ఉదాహరణ..కేరళ లాంటి వామ పక్ష పా లన..లేదా ప్రతిపక్ష పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాలలో దయాదాక్షి న్యాల పై ఈ చట్టం ఆధారపడి ఉంటుంది. సెక్షన్ 4( 6) ప్రకారం.. కేటాయింపుల్లోని మొత్తం కంటే ఎక్కువ ఖర్చు పెడితే ఆ మేరకు రాష్ట్ర ప్రభుత్వాలే భరించాలి. ఇది కేంద్ర ప్రభుత్వం నిర్ణయం ప్రకారం నిధులు ఇచ్చే పరిస్థితిని కల్పిస్తుంది. అంటే డిమాండ్ ను బట్టి నిధులు ఇచ్చే పద్ధతికి బదులు..కేటాయింపులకు అనుగుణంగా డిమాండ్ ను సర్దుబాటు చేసుకునే పరిస్థితి వస్తుంది.జీవించే హక్కు పోయి..పాత చట్టం ప్రకారం..కార్మికుల వేతనాలకు 100 శాతం..మెటీరియల్ కు 75 శాతం కేంద్ర ప్రభుత్వం భరిస్తుంది.అంటే 90:10 నిష్పత్తిలో కేంద్ర..రాష్ట్ర ప్రభు త్వాలు భరిస్తాయి.కొత్త బిల్లు ప్రకారం ఈశాన్య..హిమాలయ రాష్ట్రాలు..కేంద్ర పాలిత ప్రాంతాలకు 90:10..ఇతర రాష్ట్రాలు 60:40 నిష్పత్తిలో భరించాలి.2 02021 బడ్జెట్ లో కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీకి లక్ష పదివేల కోట్లు కేటా యించింది.ఆనాడు కేంద్రం రూ.99 వేల కోట్లు భరిస్తే..రాష్ట్రాలు రూ.11 వేల కోట్లు మాత్రమే భరించాయి.కానీ ఈ బిల్లు ప్రకారం రూ.44 కోట్లు భరించాలి. దీని వలన రాష్ట్రాలపై భారం పడుతుంది. పేద..వలస కార్మికులు ఎక్కువగా ఉన్న రాష్ట్రాలు నష్టపోతాయి.నిధులు భారం పెరిగితే రాష్ట్రాలు కార్మికుల డి మాండ్ ను నమోదు చేయకుండా తప్పించుకునే ప్రమాదం ఉంది.పాత చట్ట ములో పనులు ప్లానింగ్ గ్రామసభల స్థాయిలో జరిగేవి.కానీ ఈ బిల్లు పనుల ప్లానింగ్ ను కేంద్రీకృతం చేస్తోంది.దీనివల్ల పంచాయతీల అధికారాలు హరిం చుకు పోతాయి.నేడు ఉన్న సాంకేతిక విధానాలు వల్ల కార్మికులు ఎదుర్కొం టున్న సమస్యలు తెలిసిందే.ఈ కొత్త బిల్లు బయోమెట్రిక్ అటెండెన్స్..జియో స్పేషియల్ టెక్నాలజీ వంటి పర్యవేక్షణ పద్ధతులను ప్రవేశపెట్టబోతుంది.దీని వల్ల కార్మికులు మరింత ఇబ్బందులు ఎదుర్కొంటారు.రాజ్యాంగంలోని ఆర్టి కల్ 21 ప్రకారం జీవించే హక్కులో భాగంగా..పాత చట్టం పని హక్కును క ల్పించింది.కానీ ఈ బిల్లు హక్కును నిరాకరిస్తోంది.పేదరికం..నిరుద్యోగం విస్త రిస్తున్న ఈ తరుణంలో ఈ బిల్లు గ్రామీణ నిరుద్యోగాన్ని మరింతగా పెంచి.. వెట్టిచాకిరి వైపు నడిపిస్తుంది.ఈ కొత్త బిల్లు సామాజిక పురోగమనానికి కా కుండా..భూస్వామ్య సంస్కృతికి జీవం పోస్తుంది.కోట్లాదిమంది పొట్ట గొట్టే ఇలాంటి బిల్లుకు కూటమి ఎంపీలు మద్దతి ఇవ్వడం శోచనీయం.



# అక్రమ తవ్వకాలు, అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు

### ఖమ్మం ఫారెస్ట్ డివిజనల్ అధికారి వి. మంజుల

**కామేపల్లి, డిసెంబర్ 29 ప్రభాతవార్త:**

రిజర్వ్ ఫారెస్ట్ ప్రాంతాల్లో అక్రమ తవ్వకా లు,అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఖమ్మం ఫారెస్ట్ డివిజనల్ అధికారి వి.మంజుల సోమవా రం హెచ్చరించారు.ఖమ్మం జిల్లా అటవీ విభాగ పరిధిలోని చీమలపాడు రిజర్వ్ ఫారెస్ట్ ప్రాంతంలో అక్రమ కార్యకలాపా లపై



అటవీ శాఖ కఠిన చర్యలు చేపట్టిన తెలిపారు.ఆమె తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.విశ్వసనీయ సమాచారంతో చీమలపాడు సెక్షన్‌కు చెందిన అటవీ సిబ్బంది, పి.కిషోర్ కుమార్,ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ బి.సైదా,ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ డి. శ్రీకాంత్,ఫారెస్ట్ బీట్ ఆఫీసర్,ఖమ్మం స్పెషల్ టీం ఫారెస్ట్ డివిజినల్ అధికారి, చీమలపాడు అటవీ సిబ్బంది ఆధ్వర్యం లో ఖమ్మం టీమ్ సహకారంతో సంయు క్తంగా తనిఖీలు నిర్వహించగా రాగబోయి నగూడెం నార్త్ బీట్, కంపార్ట్మెంట్ నం. 14/2 లో అక్రమంగా ప్రభుత్వ అనుమతి లేకుండా రిజర్వ్ ఫారెస్ట్‌లో అక్రమంగా ప్ర వేశించి బోర్‌వెల్ త్రవ్వకము నిర్వహిస్తున్న ట్లు నిర్ధారణ అయింది.ఈ సందర్భంగా బోర్‌వెల్ లారీలను అటవీ శాఖ స్వాధీనం చేసుకుందని ఈ ఘటనకు సంబంధించి ముగ్గురు నిందితులపై కేసు నమోదు చే యడం జరిగిందని తెలిపారు.అటవీ భూ ముల పరిరక్షణలో భాగంగా,రిజర్వ్ ఫారెస్ట్ ప్రాంతాల్లో అక్రమ తవ్వకాలు,అక్రమ రవా ణా వంటి చర్యలపై కఠినమైన పరిరక్షణ విధానాలను పాటిస్తున్నామని,అటవీ చట్టాలను ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తప్పవని ఫారెస్ట్ డివిజినల్ అధికారి వి.మంజుల హెచ్చరించారు. అటవీ ప్రాంతాల్లో ఏవైనా అక్రమ కార్యక లాపాలు గమనించిన పక్షంలో ప్రజలు వెంటనే అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

# పేదోడి పెళ్లికి భారమవుతున్న.. బంగారం

**తులం బంగారం ధర. రూ.1,44,800**

**.కొనుగోలు చేయలేని స్థితిలో పేద..మధ్య..తరగతి కుటుంబాలు.**

**ఒకే నెలలో 10 గ్రాముల బంగారంనకు రూ.20 వేలు పెరుగుదల.**

**ఏన్కూరు, డిసెంబర్ 29, ప్రభాతవార్త :**

బంగారం అంటే ఆడవారికి ఎంతో మక్కువ..ఆ విషయం ప్రతి ఒక్కరికి తెలి సిందే..ఏ శుభకార్యం జరగాలన్నా అన్ని వర్గాలలో బంగారానికి ఉన్నత ప్రా ముఖ్యత ప్రతి ఒక్కరికి తెలిసిన విషయమే..కాగా గత ఏడాది నుంచి పైపైకి రెక్కలు పాకుతున్న బంగారం ధరలు..పేదోడికి పెను భారంగా మారింది.ప్రస్తు తం10 గ్రాముల బంగారం ధర రూ.1,44,800 ఉండగా..12 గ్రాముల బంగా రం ధర రూ.1,68,900లు ఉండడంతో ఏదైనా పెళ్లిళ్లు..శుభకార్యాలకు తు లం బంగారం కొనుగోలు చేయాలంటే జనాలు జంకు తున్నారు.దీనంతటికీ కారణం..షేర్ల ధరలతో ముడిపడి ఉండడంతో బంగారం ధరలు రోజు అటు ఇటు అవుతున్నాయి.గత ఏడాది క్రితం ఇదే డిసెంబర్ నెలలో రూ.80,000 వేలు ఉన్న బంగారం ఏడాదిలోనే రూ.70,000 వేల వరకు పెరగడం అంటే ఆశా మాషి విషయం కాదు.ఓ పేదోడి ఆడబిడ్డ పెళ్లి చేయాలంటే కనీసం ఐదు తులాల బంగారాలు ఆభరణాలు చేయాల్సి ఉంటుంది.గతంలో సునాయస ముగా ఇటు పేద..అటు మధ్యతరగతి..ఉన్నత వర్గాల వారు కొనుగోలు చేసే వారు.కానీ ఇప్పుడున్న బంగారం ధరలను తట్టుకోలేక..బంగారం ఊసే ఎత్తడ ము లేదు.గతంలో చిన్నపిల్లల నామకరణం..బారసాలలకు బంగారం వస్తువు లు బహుమతిగా స్నేహితులు..దగ్గర బంధువులు ఇచ్చేవారు.గత రెండేళ్ల నుంచి వీటికి జనాలు దూరంగా ఉండడం..బంగారం ధర పైపైకి పాకడంతో వాటి జోలికి వెళ్లడం లేనట్లు పలువురు చెప్పుకుంటున్నారు.రికార్డు స్థాయిలో ఒకే రోజు లో రూ.20 వేలు పెరిగిన కిలో వెండి ధర..ఒకప్పుడు వెండిని కొందరే కొనుగోలు చేసేవారు.కానీ ఇటీవల కాలంలో ఇటు బంగారం ధర..అటు వెండి ధరలు పైపైకి ఎగబాక డంతో వెండికి బహిరంగ మార్కెట్ లో భారీ డిమాండ్ ఏర్పడడంతో..ఒకే రోజు కిలోకి రూ.20,000 వే లు పెరగడం..గతంలో ఎన్నడు లేని విధంగా ధరలు పైపైకి దూసుకుపోవడం తో ఒక్కసారిగా..ఇటు బంగారు వ్యాపారాలు..అటు బంగారాన్ని కొనుగోలు దారులు ఆశ్చర్యాన్నికి గురయ్యారు.వారం రోజుల్లోనే రూ. 43.వేలకు పెరిగిన కిలో వెండి ధర.. గతంలో ఎన్నడు లేని విధంగా..వెండి కి బహిరంగ మార్కెట్లో భారీ డిమాండ్ ఉండడంతో వారం రోజుల్లోనే రూ.43,000 వేలు కిలోకు పెరగడం రికార్డు బ ద్దలు కొట్టింది.కిలో వెండి ధర ప్రస్తుతం..2.లక్షల 74 వేలకు చేరుకోవడం విశే షం.దీంతో వ్యాపారులు..వినియోగదారులు వెండిని ఇటీవల కాలంలో పెద్ద మొత్తంలో కొనుగోలు చేయడంతోనే బహిరంగ మార్కెట్లో వెండికి భారీ డి మాండ్ పెరిగిందని విశ్లేషకులు చర్చించుకుంటున్నారు. 10 గ్రాముల బంగారంపై..రూ.1200 పెరుగుదల..10 గ్రాముల బంగారంపై ఒకే రోజు రూ.1200 లు పెరిగి 24.క్యారెట్ల బంగారం ధర రూ.1,44,220 లకు చేరుకోవడంతో ఒక్కసారిగా ఇటు వ్యాపారులు..అ టు బంగారం కొనుగోలు దారులు ఊహించని రీతిలో షాకుకు గురయ్యారు. ఇటు కొనుగోలు చేసేందుకు..అటు విక్రయించేందుకు ఏ నిర్ణయం తీసుకోవా లో తోచని పరిస్థితులు నెలకొన్నాయి.దీంతో ఒక్కసారిగా కొన్ని గంటలపాటు వ్యాపార లావాదేవీలు స్తంభించిపోయినట్లు వ్యాపారులు చర్చించుకుంటు న్నారు.10 గ్రాముల బంగారంపై రూ.1100ల పెరుగుదల..గతంలో ఎన్నడు లేని విధంగా బంగారం ధరలు ఈ నెలలోనే చాలా హెచ్చు.. తగ్గులు ఉండడంతో ఇటు వ్యాపారులు గాని..అటు కొనుగోలు దారులు గా ని..అటు కొనుగోలు దారులు..కానీ ఇటు ముందుకు..అటు వెనక్కి వెళ్ళలేని పరిస్థితులలో 10 గ్రాముల బంగారంపై..రూ.1100 లు పెరిగి..22క్యారెట్ల బం గారం ధర రూ.1,29,450 కి చేరుకోవడం గమనార్హం.



# కాకర్లలో "సింజెంటా" రైతు అవగాహన సదస్సు..

**- ముఖ్య అతిథి జిల్లా వ్యవసాయాధికారి బాబురావు**

**జూలూరుపాడు ప్రభాతవార్త డిసెంబర్ 29:**

మండల పరిధి కాకర్ల గ్రామంలోని రైతు వేదికలో సింజెంటా కంపెనీ ఆధ్వర్యంలో రైతులకు సోమవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా జిల్లా వ్యవసాయశాఖ అధికారి బాబురావు హాజరయ్యారు. ఈ సందర్భంగా రైతులకు మిరప పంట సాగులో తీసుకోవాల్సిన మెళుకుల గురించి వివరించారు. వాతావరణ పరిస్థితులు అనుకూలించని సమయంలో మిర్చి పంటకు పలు రకాల తెగుళ్ల వ్యాప్తి చెందుతాయాని, వాటిని గుర్తించి సకాలంలో తగు నివారణ చర్యలు తీసుకోవలసిన అవసరం ఉంటుందని తెలిపారు. ఇందుకు స్థానిక వ్యవసాయ, ఉద్యానవన శాఖ ఉద్యోగుల నుంచి ఎప్పటికప్పుడు సహకారం తీసుకోవాలని కోరారు. అనంతరం సింజెంటా కంపెనీ రైతులకు ప్రోత్సాహంగా చేస్తున్న పలు కార్యక్రమాలను వివరించారు. అనంతరం



కంపెనీ నిర్వహించిన సిమోడిస్ లక్కీ డ్రాలో విజేతలైన రైతులకు సిమోడిస్ మరియు మిరావిస్ మందులను బహుమతులుగా అందజేశారు. సిమోడిస్ రసాయనం 240 మి.లీ మోతాదు ఎకరం పంటపై పిచికారి చేయడం వలన త్రిప్స్, నల్లి వంటి తెగుళ్లను నివారించడంతోపాటు అధిక దిగుబడి పొందవచ్చని అన్నారు. మిరావిస్ 200మి.లీ రసాయనం ఎకరం పంటకు వాడటం వలన ఆంత్రాక్నోస్, కొమ్మకుల్లుడు, కాయమచ్చ, బూడిద తెగుళ్ల నివారణకు సమర్థవంతంగా పనిచేస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు సుధాకర్ రావు, మండల అధికారి దీపక్ ఆనంద్, సింజెంటా కంపెనీ ప్రతినిధులు డిస్ట్రిబ్యూటర్లు, పాల్గొన్నారు.

# కాకర్ల గ్రామంలో వీధి దీపాలు ఏర్పాటు

**జూలూరుపాడు, ప్రభాతవార్త, డిసెంబర్ 29:**

మండల పరిధిలోని కాకర్ల గ్రామంలో గ్రామ పంచాయతీ సర్పంచ్ బానోత్ బుల్లి ఆధ్వర్యంలో సోమవారం విద్యుత్ దీపాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కాకర్ల మాజీ ఎంపీటీసీ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పొన్నెకంటి సతీష్ కుమార్ మాట్లాడుతూ ఈ ఏడాది కురిసిన భారీ వర్షాలకు గ్రామంలోని వీధి దీపాలు పూర్తిగా దెబ్బతిని, మరమ్మతులకు గురయ్యాయానికి అన్నారు. దీనివలన గ్రామ పంచాయతీలోని ప్రజలు రాత్రి సమయంలో రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ప్రజల సమస్యను పరిష్కరించేందుకై విద్యుత్ వైర్లు మరమ్మతులతో పాటు నూతనంగా బల్బులను ఏర్పాటు చేయడం



జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి భూక్యా నానిబాబు, చెరుకుమల్లి నవీన్, బానోత్ దశరద్, మండల యువజన కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు జిడుగు రాఘవ, పంచాయతీ సిబ్బంది సొబ్బని లాలయ్య, కంచిపోగు రాజశేఖర్, జూనియర్ లైన్ మెన్ రజినీకాంత్, యోహన్, రాము తదితరులు పాల్గొన్నారు.

# పదోన్నతిపై వెళ్తున్న తహసిల్దార్‌కు ఘన సన్మానం

**చుంచుపల్లి, డిసెంబర్ 29 ప్రభాతవార్త:**

చుంచుపల్లి మండల తహసిల్దార్ గా విధులు నిర్వహిస్తున్న పి. కృష్ణ కు డిప్యూటీ కలెక్టర్ గా ప్రమోషన్ వచ్చినందుకు గాను తహసిల్దార్ ను వారి కార్యాలయంలో మండల రేషన్ డీలర్ల సంఘం ఆధ్వర్యంలో శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షులు బాలు నాయక్ మాట్లాడుతూ... మండలంలో తాసిల్దార్ మంచి పేరు తెచ్చుకున్నారని ఆయన అంటూ, మరింత ఉన్నత స్థానానికి వెళ్లాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో విద్యానగర్ కాలనీ ఉపసర్పంచ్ వాసిరెడ్డి



మురళితోపాటు, రేషన్ డీలర్లు జి. దేవా, బి. రాజ్ కుమార్, ఏ.సేవిలాల్, జి. పవన్, డి. నాని, బి.పూల్ సింగ్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆదివాసీల దాహార్తిని తీర్చిన మానవత్వం..

**- రాసన్న గుట్టకు సోలార్ పంపు సెట్ వితరణ**

**ములకలపల్లి, డిసెంబర్ 29 ప్రభాతవార్త :**

ఏడాది కాలంగా తాగునీటి కోసం అల్లాడుతున్న వలస ఆదివాసీ గూడెం రాసన్న గుట్ట గ్రామస్తుల కష్టాలకు ఎట్టకేలకు విముక్తి లభించింది. దాతల సహకారంతో గ్రామంలో నూతన సోలార్ పంపు సెట్‌ను ఏర్పాటు చేయడంతో 40 కుటుంబాల నీటి కష్టాలు తీరాయి.

**- ఏడాది కాలంగా తప్పని తిప్పలు**

రాసన్న గూడెం పంచాయతీ పరిధిలోని రాసన్న గుట్ట గ్రామంలో గతంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన సోలార్ పంపు సెట్ ఏడాది క్రితం చెడిపోయింది. అప్పటి నుండి గూడెంలోని మహిళలు, గ్రామస్తులు మంచినీటి కోసం కిలోమీటరు దూరం నడిచి వెళ్లి, వాగు చెలిమల నుండి నీటిని తెచ్చుకోవాల్సి వచ్చేది. ఈ సమస్యపై స్థానిక సర్పంచ్ మడకం విజయ.. వైరా పట్టణ ఎస్.ఐ పుష్పాల రామారావు దృష్టికి తీసుకెళ్లారు.

**- ముందుకు వచ్చిన ఎన్.ఆర్.ఐ దాత**

సమస్య తీవ్రతను గుర్తించిన ఎస్.ఐ రామారావు తక్షణమే స్పందించారు. ఖమ్మం రూరల్ మండలం పొన్నేకల్ గ్రామానికి చెందిన తన మిత్రుడు, ఎన్.ఆర్.ఐ (ఎన్ఆర్ఐ) నెమలిపురి సీతారామారావుకు ఈ విషయాన్ని వివరించారు. మానవత్వంతో స్పందించిన సీతారామారావు సుమారు 40 వేల రూపాయల వ్యయంతో నూతన పంపు సెట్‌ను అందజేయడమే



కాకుండా, సోలార్ వ్యవస్థకు మరమ్మతులు చేయించి నీటి సరఫరాను పునరుద్ధరించారు.

**- చదువుతోనే అభివృద్ధి సాధ్యం**

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎస్.ఐ రామారావు మరియు దాత సీతారామారావు మాట్లాడుతూ.. ఆదివాసీలు మూఢనమ్మకాలకు దూరంగా ఉండాలని, పిల్లలను ఉన్నత చదువులు చదివించాలని కోరారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధి కేవలం విద్యతోనే సాధ్యమవుతుందని వారు ఆకాంక్షి ంచారు.

**- యువతకు క్రీడా సామాగ్రి పంపిణీ**

అనంతరం, పంచాయతీ పరిధిలోని 7 గ్రామాల యువతను ప్రోత్సహించేందుకు వారికి వాలీబాల్ కిట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో సెనగపాటి సీతరాములు, బండి కొమరయ్య, పుష్పాల చందర్ రావు, కొండవీటి రాజారావు, పుష్పాల సాయి, పోతుగంటి లక్ష్మణ్ మరియు గ్రామస్తులు పాల్గొని దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.

# నూతన పంచాయతి కార్యవర్గానికి అభినందన

**లక్షీ మ్రదేవిపల్లి, డిసెంబర్ 29 ప్రభాతవార్త:**

లక్షీ మ్రదేవి పల్లి మండల కౌన్సిల్ సమావేశం శేషగిరి భవన్ లో జరిగింది. జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా పాల్గొని మాట్లాడుతూ... నూతనంగా ఎన్నిక కాబడిన సర్పంచులకు ఉప సర్పంచ్లకు వార్డు నెంబర్లకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, అలాగే జనవరి 18న ఖమ్మం లో జరిగే భారీ బహిరంగ సభకు కామ్రేడ్స్ అందరూ పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునివ్వడం జరిగినది, ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు చంద్రగిరి శ్రీనివాస్, లక్షీ మ్రపతి,సలిగంటి శ్రీనివాస్, దారా శ్రీనివాస్, రవి, గోవింద్, ఉపేందర్, కరిష రత్నకుమారి నూతన సర్పంచులు ఉపసర్పంచులు వార్డు నెంబర్లు తదితరులు పాల్గొన్నారు.






# పేద వితంతువులకు చీరలు పంపిణీ



**జూలూరుపాడు, ప్రభాతవార్త, డిసెంబర్ 29:**

మండల పరిధిలోని కాకర్ల గ్రామంలో పేద వితంతువులకు జెపిఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఇడుపుల రాజు చేతుల మీదుగా సోమవారం నూతన వస్త్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు సహాయం, సేవ చేయడం జెపిఆర్ ఫౌండేషన్ లక్ష ్యమని అన్నారు. క్రీస్తు బోధనలతో పాటు ఆయన చూపించిన ప్రేమ, దయ, ఐకమత్యం, శాంతి మార్గాన్ని ప్రతి ఒక్కరు అనుసరించాలని పిలుపునిచ్చారు. ఫౌండేషన్ సంస్థాపకులు ఇడుపుల రాజును పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఇడుపుల సాంబ, మిరియాల దేవకుమార్, గడిదేసి కరుణాకర్, సున్నం సతీష్, వేల్పుల నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన సర్పంచ్‌ను అభినందించిన ప్రముఖ వైద్యులు

**- సీతారాంపురం గ్రామపంచాయతీ అభివృద్ధికి కృషి చేయాలి**

**- బీబు మోతీరాంకు బీ.ఎస్ రావు శుభాకాంక్షలు**

**లక్షీ మ్రదేవిపల్లి, డిసెంబర్ 29 ప్రభాతవార్త:**



లక్షీ మ్రదేవి పల్లి మండలం సీతారామపురం గ్రామపంచాయతీ సర్పంచ్ గా గుగులోత్ బీబు మోతీరాం విజయం సాధించారు. వారిని కొత్తగూడెం పట్టణ ప్రముఖ వైద్యులు బీ.ఎస్ రావు సోమవారం ప్రత్యేకంగా అభినందించారు. మొక్క బహుకరించి శాలువాతో సత్కరించారు. సర్పంచ్ గా విజయం సాధించినందుకు శుభాకాంక్షలు చెప్పారు. పంచాయతీ అభివృద్ధికి కృషిచేసి, భవిష్యత్తులో మరిన్ని పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మోహన్ నాయక్, సోనీ, అభి తదితరులు పాల్గొన్నారు.

## కమ్యూనిస్టు దేశాలపై పెరుగుతున్న దాడులు, అరాచకాలు

**- అమెరికా ఆర్థిక రాజధాని న్యూయార్క్‌లో మేయర్‌గా కమ్యూనిస్టు అభ్యర్థి విజయం**

**- దేశంలో నిరుపేదలు లేని రాష్ట్రంగా కేరళ**

**- మధిరలో భట్టి విక్రమార్క, మల్లు నందిని గుండాయిజాన్ని ఎదుర్కొంటాం..**

**- జనవరి 3న మధిరలో భారీ నిరసన ర్యాలీ**

**- సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు**

బోనకల్, ప్రభాతవార్త :

ప్రపంచంలో కమ్యూనిస్టు దేశాలపై సామ్రాజ్యవాద దేశాల దాడులు ప్రధానంగా అమెరికా దాడులు, అరాచకాలు పెరిగిపోతున్నాయని దీనిని కమ్యూనిస్టు దేశమైన చైనా ధీటుగా ఎదుర్కొంటుందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి సభ్యులు పోతినేని సుదర్శన్ రావు అన్నారు. మండల కేంద్రంలోని ఎస్.డి.ఆర్ ఫంక్షన్ హాలు నందు మధిర నియోజకవర్గ సిపిఎం విస్తృతస్థాయి సమావేశం సోమవారం సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దొండపాటి నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. తొలుత సంతాప తీర్మానాన్ని సిపిఎం మధిర డివిజన్ కార్యదర్శివర్గ సభ్యులు సీలం నరసింహారావు ప్రవేశపెట్టారు. అనంతరం పోతినేని సుదర్శన్ రావు మాట్లాడుతూ... అమెరికా అధ్యక్షుడు ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని ప్రచారం నిర్వహించిన న్యూయార్క్ మేయర్ ఎన్నికలలో కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థి జోహారాన్ మందాని మూడు లక్షల ఓట్ల మెజార్టీతో విజయం సాధించారన్నారు. దీంతో అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ కు కోలుకోవాలని దెబ్బ తగిలింది అన్నారు. కమ్యూనిస్టు దేశాలపై డోనాల్డ్ ట్రంప్ దాడులు చేస్తున్నారని విమర్శించారు. అమెరికా చేస్తున్న దాడులను చైనా దేశం గట్టిగా తిప్పుకొడుతుంది అన్నారు. ప్రపంచంలో కమ్యూనిస్టు చైనా దేశం అత్యంత వేగంగా అన్ని రంగాలలో అభివృద్ధి సాధిస్తుందన్నారు. చైనా గంటకు 700 కిలోమీటర్ల వేగంతో దూసుకెళ్లే రైల్వే వ్యవస్థను రూపొందిస్తుందన్నారు. చైనా పేదరికం లేని దేశంగా తయారైందన్నారు. అదేవిధంగా భారతదేశంలో కేరళ నిరుపేదలు లేని రాష్ట్రంగా తయారుచేసిన ఘనత సిపిఎంకే దక్కిందన్నారు. కేరళలో సిపిఎం ప్రభుత్వం ప్రతి పది నిమిషాలకు ఒక ఇంటిని నిర్మించి పేదవాళ్లకు అప్పగించిందన్నారు. పేదలను అభివృద్ధి చేసే విధానాలను, ఆలోచనలను కమ్యూనిస్టులు మాత్రమే చేస్తారన్నారు. మధిర నియోజకవర్గంలో సిపిఎం




కార్యకర్తలపై డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, ఆయన సతీమణి మల్లు నందిని అక్రమ కేసులు, హత్యాయత్నం కేసులు పెట్టిస్తున్నారని విమర్శించారు. భట్టి విక్రమార్క, మల్లు నందిని రౌడీయిజం, గూండాయిజం ఎంతోకాలం కొనసాగదని, తాము ఎదుర్కొంటామని స్పష్టం చేశారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం రైతు, వ్యవసాయ కూలీల, కార్మికుల వ్యతిరేక చట్టాలను తీసుకువస్తుందని విమర్శించారు. ఇందులో ప్రధానంగా జాతీయ గ్రామాన్ని ఉపాధి హామీ చట్టాన్ని బిజెపి ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని, ఈ చట్టం పరిరక్షణ కోసం సిపిఎం పోరాటాలు చేస్తుందని స్పష్టం చేశారు. దేశంలో ఎంతోమంది నిరుపేదలకు ఉపాధి కల్పిస్తున్న ఉపాధి హామీ చట్టాన్ని బిజెపి రద్దు చేయటం పట్ల తీవ్రంగా ఖండించారు. హక్కుల సాధన కోసం పోరాటాలే పరిష్కార మార్గాలన్నారు. దేశంలో బిజెపి పరిపాలనలో మతోన్మాదం పెచ్చిరిల్లు పోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఒకవైపు క్రిస్టియన్ చర్చిలలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రార్థనలు చేస్తుంటారు, మరొకవైపు అదే చర్చిలపై క్రిస్టియన్ల పై బిజెపి, ఆర్ఎస్ఎస్ ఆర్ఎస్ఎస్ దాడులు చేస్తుంటారని విమర్శించారు. మధిర నియోజకవర్గంలో మల్లు భట్టి విక్రమార్క, మల్లు నందిని అక్రమాలు, దాడులు పెరిగిపోయాయి అన్నారు. అధికారం శాశ్వతం కాదని తెలుసుకోవాలని హితవు పలికారు. సిపిఎం కార్యకర్తలపై దాడులు చేస్తూ, మరల వారిపైనే పోలీసులతో మల్లు భట్టి విక్రమార్క, మల్లు నందిని ప్రోద్బలంతో అక్రమ కేసులు నమోదు చేస్తున్నారని విమర్శించారు. మధిర నియోజకవర్గంలో అనేక ప్రధాన గ్రామాలలో కాంగ్రెస్ ఘోరంగా ఓడిపోయిందన్నారు. ఈ ఓటమిని తట్టుకోలేక సిపిఎం కార్యకర్తలపై దాడులు చేస్తూ పోలీసులను అడ్డం పెట్టుకొని హత్యాయత్నం కేసులు నమోదు చేయిస్తున్నారని విమర్శించారు. మల్లు భట్టి విక్రమార్క, మల్లు నందిని గుండాయిజం, రౌడీయిజంకు, సీపీఎం కార్యకర్తలపై అక్రమ కేసులకు నిరసనగా జనవరి 3వ తేదీన మధిర నియోజకవర్గం కేంద్రంలో సిపిఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన ప్రదర్శన నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండి పద్మ, జల సీనియర్ నాయకులు పొన్నం వెంకటేశ్వరరావు, చింతలచెరువు కోటేశ్వరరావు, మధిర డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాలరావు, వివిధ మండలాల కార్యదర్శులు కిలారు సురేష్, మందా సైదులు, వడకంటి మురళి, డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యులు పాపినేని రామ నర్సయ్య, పయ్యావుల ప్రభావతి తదితరులు పాల్గొన్నారు.




## నూతన సమాజ నిర్మాణం కోసం అధ్యయనం ఆయుధం కావాలి

**- పల్లెప్రపంచం ఫౌండేషన్ అధ్యక్షులు పల్లా కొండలరావు**

బోనకల్, ప్రభాతవార్త :



నూతన సమాజ నిర్మాణం కోసం అధ్యయనం ఆయుధం కావాలని పల్లెప్రపంచం ఫౌండేషన్ అధ్యక్షులు పల్లా కొండలరావు అన్నారు. ఆదివారం రాత్రి ముష్టికుంట్ల సిపిఎం కార్యాలయంలో నూతనంగా స్టడీ సర్కిల్ ను ప్రారంభించారు. కన్వీనర్ పిల్లలమర్రి వెంకట అప్పారావు అధ్యక్షతన జరిగిన స్టడీసర్కిల్ లో అధ్యయనం ప్రాధాన్యత గురించి పల్లా కొండలరావు క్లాస్ బోధించారు. సమాజంలో విలువలు కోల్పోతున్నాయని ప్రతి ఒక్కరూ అంగీకరిస్తున్నారనీ, ప్రజల ఆరోగ్యం, మానవ సంబంధాలు దెబ్బతింటున్నాయని బాధపడుతున్నారని తెలిపారు. అయితే ఇందుకు గల కారణాలు ఏమిటి? పరిష్కారం ఏమిటి? అన్నది తెలుసుకోకపోతే పరిస్థితి మరింత ప్రమాదంలోకి నెట్టివేయబడుతుందన్నారు. లాభం కథ, దోపిడీ మూలాలు, ప్రకృతిని ప్రజలను కాపాడుకోవడం ఎలా? ఎందుకు?, శాస్త్రీయ భావాలు పెరగకపోతే జరిగే నష్టం ఏమిటి? అనేవి తెలుసుకోకుండా సమాజాన్ని సక్రమమైన మార్గంలో నడిపించలేమన్నారు. రాజకీయాలతో సంబంధం లేకుండా, రాజకీయాలను అధ్యయనం చేయకుండా, రాజకీయాలను మార్చకుండా మంచి సమాజం ఏర్పడటం అసాధ్యమన్నారు. ఏది మంచి రాజకీయం, ఏది చెడ్డ రాజకీయం అన్నది తెలుసుకోవడానికి, తెలుసుకుని నూతన సమాజాన్ని ఏర్పరచడానికి శక్తివంతమైన నాయకులను, కార్యకర్తలను తయారుచేయడానికి అధ్యయనం అన్నది ఆయుధంగా ఉపయోగపడుతుందన్నారు. వీర తెలంగాణ పోరాట కాలం నుండి అనంతరం కూడా కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాణంలో ముష్టికుంట్ల గ్రామానికి గొప్ప చరిత్ర ఉందన్నారు. ముష్టికుంట్ల గ్రామంలో ప్రారంభమైన స్టడీ సర్కిల్ ద్వారా శాస్త్రీయదృక్పథం పెంచేందుకు మంచి విషయాలను అధ్యయనం చేయాలని కోరారు. పిల్లలలోనూ, యువకులలోనూ సమాజం పట్ల, మానవీయ విలువల పట్ల , శ్రమ విలువ పట్ల, దోపిడీ గురించి అవగాహన పెంచాలని కోరారు. ఇప్పటికే మండల కేంద్రంలో స్టడీసర్కిల్ విజయవంతంగా నడుస్తోందని గ్రామస్థాయిలో ముష్టికుంట్లలో ప్రారంభించడం హర్షణీయమని, ముష్టికుంట్ల స్ఫూర్తితో మరిన్ని గ్రామాలలో సమాజాన్ని మార్చే అధ్యయన కేంద్రాలు ఏర్పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి కిలారు సురేష్, వ్యవసాయ కార్మిక సంఘం మధిర డివిజన్ కార్యదర్శి బంధం శ్రీనివాసరావు, సి.పి.ఎం గ్రామ కన్వీనర్ దొప్పా కొరివి వీరభద్రం, శాఖ కార్యదర్శులు కోటేశ్వరరావు, నాగేశ్వరరావు, దూబా భద్రాచలం, బూర్గుల అప్పాచారి, మాజీ సర్పంచ్ బంధం రాజ్యం, డాక్టర్ హుస్సేన్, పండగ ఆదినారాయణ, బొడ్డుపల్లి బ్రహ్మం, దూబ గోపి, దారగాని ముత్యం తదితరులు పాల్గొన్నారు.



## కోతుల నివారణకు కార్యాచరణ..

**- గ్రామంలో కోతులను తరిమికొట్టేందుకు చింపాంజీ వేషధారణ..**

**- వినూత్నంగా ఆలోచించిన బోనకల్ సర్పంచ్ బానోతు జ్యోతి, ఉప సర్పంచ్ బానోతు కొండ**

బోనకల్, ప్రభాతవార్త :

మండల కేంద్రంలోని విపరీతమైన కోతుల బెడదను పారదోలేందుకు వినూత్నంగా ఆలోచించిన బోనకల్ సర్పంచ్ బానోతు జ్యోతి, ఉప సర్పంచ్ బానోతు కొండ గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామ ప్రజల సహకారంతో గ్రామపంచాయతీ మల్టీపర్పస్ వర్కర్ చే చింపాంజీ వేషధారణను వేయించి గ్రామంలో కోతుల బెడద నుంచి ప్రజలను రక్షించాలని సోమవారం గ్రామంలో కోతులను అరికట్టేందుకు కోతుల గుంపును తరిమికొట్టేందుకు గ్రామం అంతట వెంబడించారు. ఈ సందర్భంగా సర్పంచ్ బానోతు జ్యోతి, ఉప సర్పంచ్ బానోతు కొండ



మాట్లాడుతూ... గ్రామంలో మీ వీధుల్లో కోతులను పారదోలేందుకు గ్రామపంచాయతీ వర్కర్స్ వచ్చినప్పుడు ప్రజలంతా వారికి సహకరించాలని, కోతులు ఉన్నచోట చింపాంజీ వేషంతో వస్తున్న మా పంచాయతీ వర్కర్స్ ను ఉపయోగించి కోతుల బెడద నుంచి ఈ గ్రామాన్ని కాపాడేందుకు ప్రజలంతా సహకరించాలని, ప్రజలంతా సురక్షితంగా ఉండాలని ఉద్దేశంతో, గ్రామంలో ప్రధానమైన సమస్య కోతుల బెడద నుంచి ప్రజలకు విముక్తి కలిగించాలనే ఆలోచనతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు వారు అన్నారు. దీనికి ప్రజల సహకారం ఎంతో అవసరమని కావున ప్రజలు కూడా తప్పకుండా గ్రామ పంచాయతీ వారికి సహకరించాలని వారు కోరారు.

## వెంకటాపురం గ్రామపంచాయతీ ఆవరణలో నర్సరీ పనుల ప్రారంభం

ముదిగొండ ప్రభాతవార్త:

ముదిగొండ మండలం వెంకటాపురం గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేయనున్న నర్సరీ పనులను సర్పంచ్ బాలచందర్, ఎంపీడీవో శ్రీధర్ స్వామి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు నర్సరీ పనులను పరిశీలించి, మొక్కల పెంపకం ద్వారా వచ్చేదనాన్ని పెంపొందించాల్సిన అవసరాన్ని అన్నారు.గ్రామంలో పర్యావరణ పరిరక్షణకు నర్సరీలు కీలక పాత్ర పోషిస్తాయని, గ్రామాభివృద్ధిలో భాగంగా ప్రతి ఒక్కరూ మొక్కల సంరక్షణకు సహకరించాలని వారు సూచించారు. నర్సరీ ద్వారా గ్రామానికి అవసరమైన



మొక్కలు అందుబాటులోకి రానున్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏపీవో రంగనాయకమ్మ, గ్రామపంచాయతీ కార్యదర్శి స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

# నిస్సహాయకులకు అండగా..

## - సేవే లక్ష్యం..
## - సాయం చేయడమే ఆమె గుణం
## - దాతృత్వానికి కేరాఫ్‌గా కల్పనా చౌదరి

**కొత్తగూడెం, డిసెంబర్ 29 ప్రభాతవార్త:**



నిస్సహాయులు.. ఎలాంటి ఆదరణ... సాయం కోసం ఎదురుచూస్తున్న అభాగ్యులను ఆదుకోవడమే తన ఏకైక లక్ష్యంగా ఫౌండేషన్ను స్థాపించి తన శక్తికి మించి సాయం చేస్తూ అందరి మన్ననలు అందుకుంటున్నారు. తన వయసుకు మించిన సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా ఆదరిస్తున్నారు. ఉన్నత చదువులు చదివి మంచి ఉద్యోగంలో ఉన్నా కానీ అందరిని కలుపుకొని తనవంతు కర్తవ్యాన్ని నిర్వర్తిస్తున్నారు. ఎవరైనా సరే తమకు ఒక మంచి పొజిషన్ రాగానే తమకంటే కింది వారిని పట్టించుకోవడం మానేస్తారు. ప్రస్తుత సమాజంలో కన్నవారిని సొంత వారిని సైతం ఆదరించే పరిస్థితులు లేవు అయితే మానతా విలువలను కాపాడుతూ మంచితనాన్ని పెంచి పోషిస్తూ ప్రతి ఒక్కరికి సాయపడుతూ... మనిషి జీవితం అంటే ఇలా ఉంటేనే సార్ధకత అవుతుందంటూ సాక్షాత్తు నిరూపిస్తున్నారు. కొల్లి ఫౌండేషన్ చైర్మన్ కల్పనా చౌదరి. ఉద్యోగం చేస్తూనే తనకు వచ్చే వేతనంలోని కొంత నగదును నిధిగా ఏర్పాటు చేసుకొని అందరికీ సాయపడుతున్నారు. ఆమె చేస్తున్న సేవ కార్యక్రమాలకు స్వయానా సీఎం ప్రత్యేకంగా అభినందించారు. కొల్లి ఫౌండేషన్ చైర్మన్ కొల్లి కల్పనా చౌదరి చేస్తున్న సేవా కార్యక్రమాలపై వార్త పత్రిక అందిస్తున్న ప్రత్యేక కథనం.

## - సేవే లక్ష్యం.. సాయం చేయడమే ఆమె గుణం



సేవ కార్యమాలు నిర్వహిస్తున్న కల్పనా చౌదరి



రోజురోజుకు పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతున్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రస్తుతం అన్ని రంగాల్లో వెనకబడుతోంది. స్థానికంగా ఉన్న యువతకు ఉపాధి అవకాశాలు లేక హైదరాబాద్కు తరలివెళ్తున్నారని తన రీసెర్చ్ ద్వారా గుర్తించారు. పాల్వంచకు చెందిన కొల్లి కల్పన చౌదరి ఎదో ఒకటి చేయాలి, తనకు తోచిన మంచి చేయాలనీ ఆలోచించారు. అప్పట్లో తనకు 18వ ఏటనే వివాహమైనా కానీ ఎంఎస్సీ, బీఈడీ పూర్తి చేశారు.

ఆమె ప్రస్తుతం హైదరాబాద్లో కౌన్సిల్ ఫర్ డెవలప్మెంట్ డేటా మేనేజర్గా విధులు నిర్వహిస్తున్నారు. ఉద్యోగం చేస్తూనే తన వేతనంలోని కొంత నగదును నిధిగా ఏర్పాటు చేసు కొని సేవలందిస్తున్నారు. రూ. 35వేలతో గట్టుమళ్ల గంగమ్మకాలనీ అంగన్వాడీ కేంద్రానికి మరుగుదొడ్డి నిర్మించారు. పాత పాల్వంచలో ఓ దివ్యాంగ మహిళకు రూ. 35 వేల విలువైన బ్యాటరీ సైకిల్ను అందించారు. రేగళ్లలో ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నారు. అదే విదంగా తాజాగా పాల్వంచలో అనుబోస్ కాలేజీ లో మహిళల కోసం కాన్సర్ పై అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ శిభిరాన్ని విశేష స్పందన లభించింది. సుమారు వెయ్యి మంది వరకు హాజరయ్యారు.

## - దాతృత్వానికి కేరాఫ్‌గా కల్పనా చౌదరి...



చిన్నారులకు పుస్తకాలు వితరణ

1. 2021లో కొల్లి ఫౌండేషన్న ఏర్పాటు చేసి ఏడు గురు సభ్యులతో జిల్లాలోని వివిధ మండలాల్లో 200 గ్రామాలకు పైగా సేవా కార్యక్రమాలను అందించారు. 2. పాల్వంచ డిగ్రీ కళాశాలలో యువతకు సేఫ్టీ స్కిల్స్, లైఫ్ స్కిల్స్పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. 3. లక్ష్మీదేవిపల్లి మండలం రేగళ్ల పంచాయ తీలో గ్రామీణ గిరిజన, గిరిజనేతర మహిళలు స్వయం ఉపాధి పొందేలా రూ.5 లక్షలు వెచ్చించి 15 అధునాతన కుట్టు మిషన్లతో కుట్టు మిషన్ కేంద్రాన్ని సిద్ధం చేస్తున్నారు.

## - కల్పన చౌదరి సేవలకు మంచి గుర్తింపు...

కొల్లి ఫౌండేషన్ ను ఏర్పాటు చేసి ఆమె చేస్తున్న సేవలకు మంచి గుర్తింపు లభించింది. ఆమె చేస్తున్న విధుల్లో భాగంగా వివిధ పథకాల అమలు తీరు ఎలా ఉందనే అంశంపై ప్రత్యక్షంగా తాను రెండు వేల గ్రామాలను సందర్శించారు. గ్రామాల్లోని ప్రజల జీవన విధానాలు ప్రత్యక్షంగా చుసిన అనుభవంతో ఆమె ఈ అడుగు వేశారు. గ్రామాల్లో ప్రజల జీవన విధానం, విద్య, వైద్యం, ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ అమలు తదితర వాటిని పరిశీలించిన ఆమె ఫౌండేషన్ ఏర్పాటుకు కారణమైంది. మనం చేసే పనులు రాబోయే తరాలకు ఉపయోగపడాలనే సంకల్పంతో ఆమె ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలుపుతున్నారు.



కల్పనా చౌదరిని అభినందిస్తున్న సీఎం



అవార్డు అందుకుంటున్న కల్పనా చౌదరి




# గ్రంధాలయాలు విజ్ఞాన బండాగారాలు...

## - విద్యార్థులు గ్రంథాలయ బాట

**కొత్తగూడెం ఎడ్యుకేషన్, డిసెంబర్ 29 ప్రభాతవార్త:**



గ్రంధాలయాలు విజ్ఞాన బండాగారాలు అని గ్రంథాలయ చైర్మన్



పసుపులేటి వీరబాబు అన్నారు. జిల్లా కేంద్ర గ్రంథాలయం భద్రాద్రి కొత్తగూడెంలో సోమవారం సాయంత్రం విద్యార్థులు గ్రంథాలయ బాట కార్యక్రమాన్ని నిర్వర్తించడం జరిగినది. ఈ కార్యక్రమంలో స్థానిక స్కూల్ విద్యార్థిని, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని గ్రంథాలయంలో పుస్తకాలపాఠన చేసి, కథల పుస్తకాలు చదివి గ్రంథాలయాన్ని వినియోగించుకున్నారు. స్కూల్ యాజమాన్యాన్ని అయన అభినందించారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

# క్రికెట్ టోర్నమెంట్లో రామచంద్ర విద్యార్థి ప్రతిభ

**లక్ష్మీదేవిపల్లి, డిసెంబర్ 29 ప్రభాతవార్త:**



ఖమ్మంలో కాకతీయ యూనివర్సిటీ పరిధి లోని డిగ్రీ లోనికళాశాలల క్రికెట్ టోర్నమెంట్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో క్రికెట్ టోర్నీ ఫైనల్స్ ఆదివారం జరిగాయి. ఈ క్రీడల్లో కొత్తగూడెం లోనే రామచంద్ర ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుంచి అంతర విశ్వవిద్యాలయాల క్రికెట్ టోర్నమెంట్ లో కాకతీయ విశ్వవిద్యాలయం తరఫున పాల్గొనడ దానికి రామచంద్ర కళాశాల నుంచి బిఏ ఫైనల్ ఇయర్ విద్యార్థి కల్తి సిద్దు ఎంపికవడం పట్ల కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి. పద్మ, హర్షం వ్యక్తం చేశారు. ఎంపికైన విద్యార్థి సిద్ధును డాక్టర్ వనజ, డాక్టర్ పూర్ణచంద్రరావు, పీడీ డాక్టర్ వెంకన్న, డాక్టర్ జి.మధు, శివ జ్యోతి, డాక్టర్ విద్యా ప్రవీణ, డాక్టర్ ఏ. వెంకటేశ్వర్లు డాక్టర్ సుష్మిత రజిని అనిత అంజనదేవి, అధ్యాపకేతర బృందం అభినందించారు.

# అను కళంకారీ ఫ్యాషన్స్ షోరూంను ప్రారంభం...

## - రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల...

**పాల్వంచ టౌన్, డిసెంబర్ 29 ప్రభాతవార్త:**



పాల్వంచ పట్టణం శాస్త్రి రోడ్ లో నూతనంగా ఏర్పాటైన అను కళంకారీ ఫ్యాషన్స్ షోరూంను రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు సోమవారం ప్రారంభించారు. ఈ షోరూంలో కళంకారీ, పెన్ కళంకారీ, పట్టు, చెందరి, కాటన్ చీరలు, డ్రెస్ మెటీరియల్స్ దొరకనున్నాయి. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న గౌడ్, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పైడిపల్లి మహేష్, సిపిఎం నాయకులు దొడ్డా రవి, కాంగ్రెస్ నాయకులు వై. వెంకటేశ్వర్లు, కందుకూరి రాము, ఉండేటి శాంతివర్ధన్, గుర్రం వెంకటరత్నం, ఉండేటి ఏసుపాదం, గంధం నరసింహారావు, పద్మ నాయుడు, చింతల చెర్వు రమేష్, వేణు, పెండ్యాల సతీష్, మాజీ కౌన్సిలర్ వేముల సత్యవతి, ఉండేటి రాణి, నామ నిర్మల, లక్ష్మి, కొమ్ము నాగమణి, కొప్పుల రాణి, తదితరులు పాల్గొన్నారు.



# ఆపరేషన్ స్మైల్ - 12 కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి: అడిషనల్ డీజీ



ఖమ్మం క్రైమ్ ప్రభాతవార్త: రాష్ట్ర వ్యాప్తంగా బాల కార్మికులు, తప్పిపోయిన పిల్లలను గుర్తించడం,అక్రమ రవాణా కు గురైన చిన్నారులను రక్షించి,వారికి పునరావాసం కల్పించేందుకు చేపడుతున్న ఆపరేషన్ స్మైల్ - 12 కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సీఐడీ ఉమెన్ సేఫ్టీ వింగ్ అడిషనల్ డీజీపీ చారు సిన్హా అన్నారు. 2026 జనవరి 1 నుంచి 31 వరకు నిర్వహించే పన్నెండోవ ఆపరేషన్ స్మైల్ కార్యక్రమంలో భాగంగా జిల్లాల పోలీసు, మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమం, కార్మిక, విద్య మరియు ఆరోగ్య శాఖలు, చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్, ఎన్‌జీవో అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఖమ్మం పోలీస్ కమిషనరేట్ నుండి అడిషనల్ డీసీపీ అడ్మిన్ రామానుజం పాల్గొన్నారు. ఈ సందర్భంగా అడిషనల్ డీజీ మాట్లాడుతూ... బాలకార్మికులు, చిన్నారుల దుర్భర స్థితిలో ఉండే ప్రాంతాలను తెలుసుకొని వాటిని బ్లాక్ స్పాట్‌లుగా గుర్తించి చిన్నారులను విముక్తి కలిగించాలన్నారు. ప్రధానంగా రైల్వేస్టేషన్లు, బస్‌స్టేషన్లు, ట్రాఫిక్ కూడళ్లు, మెకానిక్ షాపులు, ఇటుక బట్టీలు, టీస్టాళ్ళు, దుకాణాలపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. ఆపరేషన్ స్మైల్‌లో చైల్డ్ ట్రాక్ పోర్టల్, ముఖ కవళికలను గుర్తించే దర్పణ్ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడం ద్వారా సత్ఫలితాలనిచ్చిందని అన్నారు. అనేక మంది తప్పిపోయిన పిల్లలను దర్పణ్ అప్లికేషన్ సాయంతో గుర్తించి తల్లిదండ్రులకు అప్పగించారని అన్నారు. ఇతర రాష్ట్రాల చిన్నారుల వివరాలు సేకరించి వారి తల్లిదండ్రులకు అప్పగించారని అన్నారు. పిల్లలను అక్రమంగా తరలించే వారిపై పోలీసులు ప్రత్యేక నిఘా పెట్టారని అన్నారు. పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆధ్వర్యంలో చిన్నారులను రక్షించేందుకు ఒక్కొక్క డివిజన్ లో ఒక సబ్ ఇన్‌స్పెక్టర్, ఇద్దరు ఏఎస్సై ఇద్దరు కానిస్టేబుళ్లు (మహిళా అధికారితో సహా)తో కూడిన ఐదుగురు సభ్యులతో కూడిన బృందాలు తనిఖీలు చేయనున్నట్లు అడిషనల్ డీసీపీ రామానుజం తెలిపారు. మైనర్లను ఇంటి పనిలో పెట్టుకుంటే చర్యలు తప్పవని అన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

### - ప్రజావాణిలో ప్రజల అర్జీలు స్వీకరించిన అదనపు కలెక్టర్లు



ఖమ్మం, డిసెంబర్ 29, ప్రభాతవార్త: ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ జిల్లా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డితో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. నేలకొండపల్లి గ్రామానికి చెందిన ఐతనబోయిన ఉమ సింగరెడ్డి పాలెం రెవెన్యూ నందు సర్వే నెంబర్ 131,132, 132ఇ లలో తమకు ఉన్న భూమి రాజకీయ పలుకుబడితో కొంతమంది ఆక్రమించాలని చూస్తున్నారని, బెదిరిస్తున్నారని, తమకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, కలెక్టరేట్ ఈ విభాగం పర్యవేక్షకులకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. వైరా మండలం రెబ్బవరం గ్రామానికి చెందిన సుబ్బమ్మ తన కుమారుడు 30 గుంటల భూమిని బలవంతంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడని తన భూమి తిరిగి ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా సంక్షేమ అధికారికి అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. తిరుమలాయపాలెం మండలం ఇస్లావత్ తండాకు చెందిన ఇస్లావత్ బుజ్జి తనకు సదరం సర్టిఫికెట్ లో వికలాంగత్వం తప్పుగా నమోదు కావడం వల్ల దివ్యాంగుల పెన్షన్ ఆగిపోయిందని తనకు సరైన సర్టిఫికెట్ జారీ చేసి దివ్యాంగుల పెన్షన్ వచ్చేలా చూడాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారితో అవసరమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. ఇట్టి ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, జెడ్పీ సీఈఓ దీక్ష రైనా, డీఆర్డిఓ సన్యాసయ్య, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ కె. శ్రీనివాస రావు, తదితరులు పాల్గొన్నారు.

# గురుకులాల్లో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

### - 2026 జనవరి 21లోగా దరఖాస్తు చేసుకోవాలి

### - 2026 ఫిబ్రవరి 22న ప్రవేశ పరీక్ష నిర్వహణ

### - గురుకులాల ఉమ్మడి ప్రవేశ పరీక్ష ప్రకటన గోడపత్రికను ఆవిష్కరించిన అదనపు కలెక్టర్లు



ఖమ్మం డిసెంబర్ 29, ప్రభాతవార్త: గురుకులాల్లో ప్రవేశాలకు కామన్ ఎంట్రన్స్ టెస్ట్ కొరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని 2026 జనవరి 21 లోగా దరఖాస్తు చేసుకోవాలని అదనపు కలెక్టర్లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి తెలిపారు. కలెక్టరేట్ లో అదనపు కలెక్టర్లు, గురుకులాల ఉమ్మడి ప్రవేశ పరీక్ష ప్రకటన గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్లు మాట్లాడుతూ.. ఎస్సీ, ఎస్టీ , బీసీ, జనరల్ గురుకుల బాలికల, బాలుర పాఠశాలల్లో 202627 విద్యా సంవత్సరానికి గాను 5వ తరగతి, 6 నుంచి 9వ తరగతులలో (ఇంగ్లీష్ మీడియం) ఖాళీ సీట్లలో ప్రవేశం కొరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని తెలిపారు. ఆసక్తి గలవారు 2026 జనవరి 21 లోపు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని, ప్రవేశ పరీక్ష ఫిబ్రవరి 22న ఉంటుందని, వివరాలకు ఆన్‌లైన్ వెబ్సైట్‌ను పరిశీలించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, జెడ్పీ సీఈఓ దీక్ష రైనా, డీఆర్డిఓ సన్యాసయ్య, సోషల్ వెల్ఫేర్ డిసిఓ జ్యోతి, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ కె. శ్రీనివాస రావు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డ్ గ్రహీతలకు ప్రమోషన్ ఇవ్వాలి

### - తెలంగాణ విద్యా కమిషన్ చైర్మన్‌కు ప్రతిపాదనలు

ఖమ్మం విద్యా విభాగం డిసెంబర్ 29, ప్రభాతవార్త: జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డ్ గ్రహీత లకు ప్రమోషన్ ఇవ్వాలని,తెలంగాణ విద్యా కమిషన్ చైర్మన్ కు జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డ్ గ్రహీత పెసర ప్రభాకర్ రెడ్డి ప్రతిపాదనలు చేశారు. హైదరాబాద్ లో కమిషన్ చైర్మన్ కేశవరావు అధ్యక్షతన మంత్రి చెన్నారెడ్డి మానవ వనరుల కేంద్రంలో జరిగిన సమీక్షా సమావేశంలో ఈ ప్రతిపాదన చేశారు. దీనికి 33 జిల్లాల నుండి విద్యా వేత్తలుగా ఎంపిక చేయబడిన జిల్లా విద్యా శాఖ అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డ్ గ్రహీత పెసర ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ.. కమిషన్ ఎదుట తమ ప్రతిపాదనలు చేయడం జరిగిందని, దీనికి సంబంధించిన పత్రాలను అందించడం జరిగింది అని ఈ అంశాన్ని తక్షణమే అమలుపరచాలని విజ్ఞప్తి చేశారు.






# రౌడీషీటర్లకు పోలీస్ కౌన్సెలింగ్ : టౌన్ ఏసీపీ

ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త: పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల



మేరకు సోమవారం ఖమ్మం నగరంలోని రౌడీషీటర్లకు టౌన్ ఏసీపీ రమణమూర్తి కౌన్సెలింగ్ ఇచ్చారు. ఏసీపీ కార్యాలయంలో ఒక్కొక్కరి నుంచి పూర్తి వివరాలు తెలుసుకున్నారు. వారు ఎక్కడెక్కడ నివాసం ఉంటున్నారు.. ఏం పని చేసి జీవిస్తున్నారో ఆరా తీశారు. నేరప్రవృత్తిని మార్చుకోవడానికి ఒక అవకాశం ఇస్తున్నామని, ఒకవేళ మారకపోతే కఠినంగా వ్యవహరించాల్సి వస్తుందని పేర్కొన్నారు. గతంలో నేరాలకు పాల్పడిన పాత నేరస్తులు, రౌడీషీటర్లు, నేర స్వభావం గలవారు తమ నేర ప్రవృత్తిని వీడి సమాజంలో మంచి నడవడికతో కొనసాగాలని, కాదని ఎవరైనా యధావిధిగా నేరాలకు పాల్పడుతున్నట్లు తేలితే ప్రివెంటివ్ డిటెన్షన్ (పీడీ) యాక్ట్ కింద కేసులు నమోదు చేస్తామన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ భూముల కబ్జాలకు పాల్పడే రౌడీషీటర్లు, రియల్టర్లపై పోలీసులు దృష్టి సారించినట్లు తెలిపారు. నగరంలో జరిగే నేరాల్లో ఎక్కువగా రౌడీ షీటర్లే నిందితులుగా ఉంటున్నారని, సివిల్ వివాదాల్లో జోక్యం చేసుకుని దాడులకు దిగుతూ.. పోలీస్ రికార్డుల్లోకి ఎక్కుతున్న నేపథ్యంలో వారిపై ప్రత్యేక నిఘా పెట్టి కట్టడి చేయడంలో భాగంగా ముందుగా కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నామని తెలిపారు. రౌడీ షీటర్ ఉన్న ప్రతి ఒక్కరిపై ప్రత్యేక నిఘా ఉంటుందని, చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేస్తే ఎవరిని ఉపేక్షించేది లేదన్నారు. గత కొంత కాలంగా తమ వైఖరిని మార్చుకుని ఏలాంటి నేరాలు పాల్పడకుండా, పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదు కాకుండా సత్ప్రవర్తనతో వున్న పాత నేరస్థులను ఒక్కొక్కరి కేసు డైరీని పరిశీలించి వారిపై వున్న రౌడీషీట్ ను తొలగించారు. నేరాలు పునరావృతం పరిణామాలు ఉంటాయని, తిరిగి రౌడీ షీట్ తెరుస్తామన్నారు. ఎక్కడైనా రౌడీషీటర్లు, నేరస్తులు ఇబ్బంది పెడుతుంటే తమ దృష్టికి తీసుకురావాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

# బుక్, పెన్, పెన్సిల్‌లతో నూతన సంవత్సర శుభాకాంక్షలు

### - జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

ఖమ్మం, డిసెంబర్ 29, ప్రభాతవార్త :



బుక్స్, పెన్స్, పెన్సిల్స్ లతో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఖమ్మం జిల్లా కలెక్టర్ కు 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడానికి వచ్చే అధికారులు, ప్రభుత్వ సిబ్బంది, ఇతర ప్రజా ప్రతినిధులు ప్రజలు బోకేలు, శాలువాలకు బదులుగా నోట్ బుక్స్, పెన్స్, పెన్సిల్స్ తీసుకుని రావాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## కబడ్డీ పోటీలపై జిల్లా విద్యాశాఖ అధికారి సమీక్షా

**పినపాక, ప్రభాతవార్త, డిసెంబర్ 29:**

మండల పరిధిలోని ఏడూళ్ల బయ్యారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జనవరి 7వ తేది నుండి 11వ తేది వరకు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆద్వర్యంలో నిర్వహించే 69వ అండర్ 17 బాలుర జాతీయ కబడ్డీ పోటీలు విజయవంతం కోసం అందరూ సమిష్టి గా కృషి చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి నాగలక్ష్మి కోరారు.ఏడూళ్ల బయ్యారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం మండల అధికారులు,ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు, ప్రైవేటు పాఠశాలల యజమానులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మారుమూల ఏజెన్సీ ప్రాంతమైన ఏడుళ్ల బయ్యారం గ్రామంలో జాతీయస్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించడం మనందరికీ గర్వకారణం అన్నారు.పోటీలు విజయవంతం చేయడం కోసం అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కోరారు.అదేవిధంగా ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు సైతం టోర్నమెంటు విజయవంతంలో సహకరించాలని కోరారు. వివిధ రాష్ట్రాల నుంచి వచ్చే క్రీడాకారుల కోసం వసతి ఏర్పాట్లు,రవాణా ఏర్పాట్లకు ప్రైవేటు పాఠశాలల యజమానులు సహకరించాలని కోరారు. పోటీల నిర్వహణకు అవసరమైన మోలిక వసతులు,క్రీడా మైదాన సన్నద్ధత,విద్యుత్, తాగునీరు,మరుగుదొడ్లు, వసతి, భోజన ఏర్పాట్లపై మండల అధికారులతో విస్తృతంగా చర్చించారు.



క్రీడాకారుల భద్రత,వైద్య సదుపాయాలు,అంబులెన్స్ సేవలు అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు.శాంతిభద్రతలు,ట్రాఫిక్ నియంత్రణకు సంబంధించి పోలీసు శాఖతో సమన్వయం చేసుకోవాలని సూచించారు.జాతీయ స్థాయి పోటీలు కావడంతో ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే క్రీడాకారులు,కోచ్‌లు, అధికారులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తిచేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి స్పష్టం చేశారు.స్వచ్ఛంద సంస్థలు, క్రీడా సంఘాలు, ఉపాధ్యాయులు సమన్వయంతో పని చేసి పోటీలను విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో ఎంపీడీవో సంకీర్త్,మండల విద్యాశాఖ అధికారి నాగయ్య,జిల్లా పాఠశాలల క్రీడా సమాఖ్య కార్యనిర్వహక కార్యదర్శి వాసిరెడ్డి నరేష్ కుమార్, పిడి వీరన్న, సీనియార్ పిడి ప్రేమ్ కుమార్, గ్రామ పెద్దలు కంది సుబ్బారెడ్డి, ప్రైవేటు పాఠశాలల యజమానులు యూసఫ్,బండారు నరేందర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరు ఏరియా భవిష్యత్ ముఖ్యం

**- సింగరేణి సంస్థ పరిరక్షణకు కలిసి పోరాడాలి**

**- మణుగూరు ఏరియా పీకే ఓసీ2 గేట్ మీటింగ్‌లో**

**ఏఐటీయూసీ జనరల్ సెక్రటరీ కే రాజ్‌కుమార్**

**మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 29:**

మణుగూరు ఏరియా భవిష్యత్తుతో పాటు సింగరేణి సంస్థ పరిరక్షణ ముఖ్యమని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ( ఏ ఐ టీ యూసీ ) రాష్ట్ర జనరల్ సెక్రెటరీ కె.రాజకుమార్ అన్నారు. ఆయన సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీకేఓసీ 2 లో సోమవారం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ)ఆధ్వర్యంలో నిర్వహించిన గేట్ మీటింగ్ లో పాల్గొని మాట్లాడారు. మణుగూరు ఏరియా పీకే ఓసీ డిప్ సైడ్ బ్లాక్ మణుగూరు ఏరియా మనుగడకు, సింగరేణికి కూడా ముఖ్యం అని అన్నారు, సింగరేణి సంస్థ పరిరక్షణ మణుగూరు మనుగడ కోసం అందరూ ఐక్యంగా పోరాడాలని అన్నారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎన్ ఎం డీ ఆర్ చట్టానికి ఆనాటి బీ ఆర్ ఎస్ ఎంపీలు బలపరిచి ఓటింగ్ వేయడం వల్ల ఈ చట్టం పార్లమెంటులో ఆమోదం అయిందని అన్నారు. ఇప్పుడు వారే వచ్చి మీటింగ్లలో వ్యతిరేకిస్తున్నట్టు కార్మికులను తప్పుదోవ పట్టిస్తున్నారని అన్నారు. మణుగూరు డిప్ సైడ్ బ్లాక్ కేంద్ర ప్రభుత్వం వేలం లో పెట్టినప్పటి నుండి ఒక బాధ్యతగల గుర్తింపు కార్మిక సంఘంగా ప్రెస్ మీట్ లు పెట్టి కార్మికులను చైతన్య పరుస్తూ అన్ని కార్మిక సంఘాలను కలుపుకొని డైరెక్టర్ ని కలిసి ఈ బ్లాక్ సింగరేణికే వచ్చేలా చర్యలు తీసుకోవాల్సిందిగా ఒత్తిడి తేవడం జరిగిందని అన్నారు.1/70 యాక్ట్ నందు మణుగూరు ఓసి టు డీప్ సైడ్ బ్లాక్ ఉన్నందున దీనిని కేవలం ప్రభుత్వ రంగ సంస్థ మాత్రమే చేపట్టాలని డిమాండ్ చేశామని దాని ఫలితంగా టెండర్లు కొనుగోలు చేసినటువంటి అదాని, ఏఎంఆర్, మెగా కృష్ణారెడ్డి మొదలగు మొత్తం ఏడు సంస్థలు టెండర్లు కొనుగోలు చేయగా కేవలం సింగరేణి, జెన్కో రెండు సంస్థలు మాత్రమే పోటీలో మిగిలాయని అన్నారు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకొని జెన్కో సంస్థను టెండర్ విరమించుకునేలా ఆదేశించాలని కోరారు. ఇది సింగరేణి కార్మికుల విజయంగా పేర్కొన్నారు ఏఐటీయూసీ గుర్తింపు సంఘంగా గెలిచినప్పటి నుండి అనేక కార్మిక సమస్యలు పరిష్కరించడం జరిగిందని అన్నారు. యాజమాన్యంతో జరిగిన స్ట్రక్చర్ సమావేశాలలో కార్మికులకు సొంత ఇంటి పథకం, పెర్క్స్ పై ఇన్కంటాక్స్ మినహాయింపు, అలియాస్ పేర్ల మార్పు, హైదరాబాద్లో కార్పొరేట్ హాస్పిటల్ ఏర్పాటు, ఉద్యోగుల డెసిగ్నేషన్లో మార్పు, తదితర అంశాలపై యాజమాన్యంతో చర్చించి ఒప్పించడం జరిగిందని అన్నారు, కొన్నింటికి యాజమాన్యం సర్క్యులర్ ఇచ్చిందని ఒప్పుకున్న వాటిని అమలుపరిచేలా కృషి చేస్తామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సింగరేణికి48 వేల కోట్ల రూపాయలు బకాయిలు ఉందని వాటిని వెంటనే చెల్లించాలని కోరారు.



కేంద్ర ప్రభుత్వం నవంబర్ 21న కొత్త లేబర్ కోడ్లను అమోంట్ చేస్తున్నట్టు ప్రకటించిందని కార్మికులు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్లు గా మార్చిందని దీనివల్ల భారతదేశంలోని కార్మిక వర్గం అంతా నష్టపోతారు అని అన్నారు. బాధ్యతగల ఏఐటీయూసీ కార్మిక సంఘం మొదటినుండి ఈ చట్టాన్ని వ్యతిరేకిస్తున్నామని అన్నారు. ఈ చట్టం వలన సింగరేణి కార్మికులు కూడా నష్టపోతారు అని అన్నారు. ప్రైవేటు మరియు కార్పొరేట్ వర్గాల కొరకు ఈ చట్టం బిజెపి ప్రభుత్వం తీసుకొచ్చిందని అన్నారు. దీనివలన పర్మినెంట్ ఉద్యోగాలు ఉండవని, 8 గంటల పని విధానం, బోనస్ లు, ఇంక్రిమెంట్లు, తదితర హక్కులు హరించుకపోతాయని అన్నారు వీటి స్థానంలో పిక్స్ డ్ టర్మ్ ఎంప్లాయిమెంట్ వస్తుందని అన్నారు. కార్మిక వర్గం అంతా ఈ చట్టానికి వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు దేశంలోని అన్ని కార్మిక సంఘాలు కలిసి ఫిబ్రవరి 12న ఈ నాలుగు లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా సమ్మెకు పిలుపునిచ్చాయని అన్నారు ఈ దేశ వ్యాప్త సమ్మెలో సింగరేణి కార్మికులందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మణుగూరు ఏరియాలో టీబీజీకేస్ హయాంలోనే ఓసి 4, మణుగూరు ఓసి, కొండాపురం అండర్ గ్రౌండ్ మైన్ ప్రైవేట్ వారికి అప్పజెప్పారని జరిగిన గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఏఐటీయూసీ గెలిచిన వెంటనే ఓసి 2 ప్రైవేటీకరణను నిలిపివేసా మని అన్నారు. ఏరియా స్ట్రక్చర్ సమావేశాలలో మాట్లాడి పివి కాలనీలో నూతన రోడ్లు, క్వార్టర్ల అలాట్మెంట్లో పారదర్శకత, డి గ్రేడ్ వారికి ఎం సి క్వార్టర్ ఎలిజిబిలిటీ, సింగరేణి స్కూళ్లలో సీబీఎస్ ఈ సిలబస్ అమలు, జనరల్ మజ్దూర్లను జనరల్ అసిస్టెంట్ గా మార్పు, తదితర అనేక కార్మిక సమస్యలు పరిష్కరించామని మిగతా సమస్యలు అన్నిటిని తప్పకుండా పరిష్కరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ కార్యదర్శి వై రాంగోపాల్, వైస్ ప్రెసిడెంట్ కామ్రేడ్ మల్లెల రాంనర్సయ్య, అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ కామ్రేడ్ మేకల ఈశ్వరరావు, ఆఫీస్ బేరర్స్ ఆవుల నాగరాజు, ఆదర్ల సురేందర్, గోలి గంగాధర్ పిట్ సెక్రటరీలు శనిగరపు కుమారస్వామి, బి రవికుమార్, సాయి ప్రకాష్ చారి, గుంపెనపల్లి శ్రీనివాసరావు, ఆ్నతోటి రవి, రత్నం శివకుమార్, సుదీప్ట్ వర్క్ మెన్ ఇన్స్పెక్టర్, రాజేందర్ వర్క్ మెన్ ఇన్స్పెక్టర్ నాగుల సతీష్, నరహరి,హుస్సేని, కోటేశ్వరరావు,ఇమేముద్దీన్, శ్రీహరి, రాజేందర్,ప్రవీణ్, కృష్ణ, రాకేష్, రవిశంకర్, పరమేష్, రమేష్, జక్కుల శ్రీను, బాలాజి, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## మాజీ కేంద్ర మంత్రి రేణుకా చౌదరిని కలిసిన గురిజాల గోపి

**మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 29:**

మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు గురిజాల గోపి సోమవారం మాజీ కేంద్ర మంత్రి, కాంగ్రెస్ పార్టీ ఫైర్ బ్రాండ్ నేత రేణుకా చౌదరిని మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం పినపాక నియోజకవర్గంలో ప్రస్తుతం నెలకొన్న రాజకీయ పరిణామాలను ఆమె దృష్టికి తీసుకువెళ్లి నట్లు, ఈ. ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీ పరిస్థితులు,



కార్యకర్తల సమస్యలు, ప్రజా సమస్యలపై విస్తృతంగా చర్చించి నట్లు, పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలపై సుదీర్ఘంగా మాట్లాడి నట్లు గురిజాల గోపి మీడియాకు తెలిపారు.భవిష్యత్ రాజకీయ ప్రణాళికలపై చర్చ జరిపి ఆయనకు సముచిత స్థానం కల్పించేందుకు జాతీయస్థాయి నాయకులతో చర్చిస్తానని రేణుకా చౌదరి హామీ ఇచ్చిన ట్లు అయన తెలిపారు.




## మణుగూరులో కొత్త బస్ స్టేషన్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలి

**- ఏజెన్సీలోని పోడు రైతులకు పట్టాలు ఇవ్వాలి**

**- అసెంబ్లీలో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**

**మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 29:**



మణుగూరులో కొత్త బస్ స్టేషన్ నిధులు మంజూరు చేయాలని, పినపాక ఏజెన్సీలోని పోడు వ్యవసాయం చేసుకుంటున్న రైతులకు పోడు పట్టాలు ఇవ్వాలని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన సోమవారం అసెంబ్లీ సమావేశాల్లో పాల్గొని మాట్లాడారు. పినపాక నియోజకవర్గం మణుగూరు మండలంలో ఆర్టీసీ డిపోను సూమరు 35 సంవత్సరాల క్రితం ఏర్పాటు చేయడం జరిగిందని. ఆర్టీసీ డిపో ఏర్పాటు చేసినప్పుడు అక్కడే చిన్న బస్ స్టేషన్ కూడా నిర్మించారని, ఆ బస్ స్టేషన్ ఇప్పుడు శిథిలావస్థలోకి పోయిందని, వాడకలో లేదని, పడిపోయేందుకు సిద్ధంగా ఉందన్నారు. మణుగూరు బస్ డిపో నుండి సుమారు 50 నుంచి 60 వేల మంది ప్రయాణం చేస్తూ ఉంటారని, సరైన బస్ స్టేషన్ లేదఅన్నారు. ప్రయాణికులకు రక్షణ లేదని రోడ్డుమీదికి బస్సు కోసం వెళ్తూ ప్రమాదాల బారిన పడి చనిపోతున్నారు. ముఖ్యంగా ప్రయాణికులకు రక్షణ లేదు భద్రత లేదని మణుగూరులో కొత్తగా బస్ స్టేషన్ నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయాలని కోరారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పూర్తిగా ఏజెన్సీ ప్రాంతం అని, పినపాక నియోజకవర్గం ఈ జిల్లాలోనే ఉందని, ఏడు మండలాలు ఉన్నాయని, ఆదివాసులే ఎక్కువగా ఉన్నారని 30 ఏళ్ల నుంచి ఆదివాసీలు పోడు వ్యవసాయం చేసుకుంటున్నారని వారికి పోడు పట్టాలియ్యాలని అప్పటివరకు అటవీ శాఖ అధికారుల నుండి వారికి పూర్తి రక్షణ కల్పించాలని ఆయన కోరారు.

## సిపిఐ శత జయంతి సభను విజయవంతం చేయాలి

**- సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు సరెడ్డి పుల్లారెడ్డి**

**మణుగూరు, ప్రభాతవార్త డిసెంబర్ 29:**

వచ్చే నెల 18న ఖమ్మం లో జరుగనున్న సిపిఐ శతజయంతి సభను విజయవంతం చేయాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు సరిరెడ్డి పుల్లారెడ్డి అన్నారు. ఆయన సోమవారం మణుగూరు లోని సీపీఐ కార్యాలయంలో దుర్గ్యాల సుధాకర్ అధ్యక్షతన నిర్వహించడం మణుగూరు పట్టణ, మండల కార్యవర్గ సభ్యులు సమావేశంలో పాల్గొని మాట్లాడారు.సిపిఐ పార్టీ ఆవిర్భావించి 100 సంవత్సరాల ముగింపు వేడుకలు ఖమ్మం నగరంలో జనవరి 18 న 5 లక్షల మంది తో పెద్ద ఎత్తున జరగనున్నాయని ఈ సభ కు 40 దేశాల నుండి ప్రతినిధులు హాజరుకానున్నారని,రాష్ట్రనుండి,,దేశం నుండి పెద్ద ఎత్తున ప్రజలు హాజరు కానున్నారని,కావున జనవరిలో జరుగు ఈ బహిరంగ సభకు గ్రామాలనుండి కార్యకర్తలు తరలి రావాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి మున్నా లక్ష్మీకుమారి, జిల్లా సమితి సభ్యులు జంగం మోహన్ రావు,ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ లక్ష్మీనారాయణ, సిపిఐ మణుగూరు పట్టణ కార్యదర్శి దుర్గ్యాల సుధాకర్, రైతు సంఘం జిల్లా నాయకులు మంగి వీరయ్య, మాజీ ఎంపీటీసీ మునావత్ మంగమ్మ ,కార్యవర్గ సభ్యులు కొత్తపల్లి సీతారాములు, వార్డు మెంబర్లు వజ్జా వెంకటేశ్వర్లు వేర్పుల నరేష్, నాయుడు, మాజీ సర్పంచ్ బాడిస సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం విక్రయిస్తున్న చిల్లర కౌంటర్లపై అధికారుల దాడులు

ఇల్లందు, డిసెంబర్ 29, ప్రభాతవార్త:







ఇల్లందు పట్టణం, రొంపేడు పరిసర ప్రాంతాల్లో ఎలాంటి అనుమతులు లేకుండా పత్తి, ధాన్యం విక్రయిస్తున్న ప్రైవేట్ కౌంటర్లపై ఇల్లందు వ్యవసాయ మార్కెట్ అధికారులు సోమవారం దాడులు నిర్వహించారు. ఇరువురి వద్ద నుంచి రూ. 26800 మార్కెట్ ఫీజు తో పాటు జరిమానా విధించినట్లు అధికారులు తెలిపారు. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా లైసెన్సులు తీసుకొని క్రయవిక్రయాలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ గ్రేడ్ 1 సెక్రటరీ సుచిత్ర, గ్రేడ్ 3 సెక్రటరీ నరేష్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ఫీజులు జనవరి 2 వరకు పొడిగింపు

ఇల్లందు, డిసెంబర్ 29, ప్రభాతవార్త:

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ఫస్ట్ ఇయర్ ఫస్ట్ సెమిస్టర్ సెకండియర్ థర్డ్ సెమిస్టర్ థర్డ్ ఇయర్ ఫిఫ్త్ సెమిస్టర్ పరీక్షల ఫీజు కట్టడానికి చివరి తేదీ జనవరి 2 అని కోఆర్డినేటర్ డాక్టర్ బి.నాగేశ్వరరావు తెలిపారు. విద్యార్థిని విద్యార్థులు పరీక్ష ఫీజు చెల్లించడానికి చివరి తేదీ పరీక్షల తేదీలు ఫిబ్రవరి 7 నుంచి 28 తేదీ వరకు నిర్వహించినట్లు కోఆర్డినేటర్ డాక్టర్ బి నాగేశ్వరరావు తెలియజేశారు. విద్యార్థిని విద్యార్థులు అందరూ సకాలంలో ఫీజులు చెల్లించి ఆన్లైన్లో హాల్ టికెట్ డౌన్లోడ్ చేసుకొని పరీక్షలకు రావాలని కోరారు.



## గిటారిస్ట్ చార్లెస్ విజయ్ కుమార్‌కు సన్మానం

### - మెర్సీ సౌండ్స్ 30 ఏళ్ల వేడుకల్లో పలువురి ప్రశంసలు

ఇల్లందు అర్బన్, డిసెంబర్ 29, ప్రభాతవార్త:









ఖమ్మం పట్టణంలో సుదీర్ఘ కాలంగా సంగీత సేవలు అందిస్తున్న మెర్సీ సౌండ్స్ 30 సంవత్సరాల వేడుకలను పురస్కరించుకుని, ఇల్లందు పట్టణానికి చెందిన ప్రముఖ గిటారిస్ట్ కొండా చార్లెస్ విజయ్ కుమార్ను సన్మానించారు. ఖమ్మం పట్టణ కిరాణా మర్చంట్ అసోసియేషన్ హాల్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పలువురు కళాకారులను ఒకే వేదికపైకి చేర్చి అభినందించారు.సంగీత రంగంలో, ముఖ్యంగా గిటారిస్ట్‌గా చార్లెస్ విజయ్ కుమార్ అందిస్తున్న సేవలను ఈ సందర్భంగా సభికులు కొనియాడారు. గిటార్ వాయిద్యంలో ఆయన కనబరుస్తున్న ప్రతిభకు గుర్తింపుగా చార్లెస్ విజయ్ కుమార్ ఆయన సతీమణి మేరీ విజయ్ కుమార్ దంపతులను నిర్వాహకులు పూలమాలలు, శాలువాలతో వేదికపై సత్కరించారు.మిత్ర బృందం శుభాకాంక్షలుమెర్సీ సౌండ్స్ సెలబ్రేషన్స్ లో ప్రతిభ కనబరిచి బహుమతులు సాధించిన చార్లెస్ విజయ్ కుమార్‌కు ఇల్లందు పట్టణానికి చెందిన ఆయన మిత్ర బృందం సభ్యులు అగస్టిన్ ప్రేమ్ రాజ్, వేమూరి సాల్మన్ రాజు, మేడిపల్లి బాబూరావు, అబ్బూరి సునీల్ కుమార్, దమాల శ్యామ్ తదితరులు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. ఇల్లందు ఖ్యాతిని ఖమ్మం వేదికపై చాటినందుకు వారు హర్షం వ్యక్తం చేశారు.

## సిఎంపిఎఫ్ పెన్షనర్లు, సిపిఆర్ఎంఎస్ కార్డుదారులు...

### - రెన్యూవల్ కొరకు డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ సమర్పించాలి

### - జీఎం పర్సనల్ కిరణ్ కుమార్

కొత్తగూడెం, డిసెంబర్ 29 ప్రభాతవార్త:



సింగరేణి సంస్థలో పని చేసి పదవీవిరమణ పొంది పెన్షన్ పొందే, సిపిఆర్ఎంఎస్ స్కీమ్ ద్వారా హెల్త్ కార్డ్ పొందిన ఉద్యోగులు 2026 సంవత్సరానికి గాను సిఎంపిఎఫ్ పెన్షన్ పొందుటకు సిపిఆర్ఎంఎస్ హెల్త్ కార్డ్, రెన్యూవల్ కొరకు ప్రతీ సంవత్సరంలాగానే ఈ సంవత్సరం కూడా నవంబర్ నెలలో లైఫ్ సర్టిఫికెట్ ను సమర్పించాలి. కానీ ఇప్పటివరకు చాలా మంది మాజీ ఉద్యోగులు తమ లైఫ్ సర్టిఫికెట్ ను సమర్పించలేదు.

సింగరేణి సంస్థ వ్యాప్తముగా సిపిఆర్ఎంఎస్ మెడికల్ కార్డుల మొత్తం 43,358 కార్డుదారులకు 81,595 లబ్ధిదారులకు( ఉద్యోగి , వారి భాగస్వామి) గాను ఇప్పటి వరకు 66,902మంది మాత్రమే లైఫ్ సర్టిఫికెట్ సమర్పించటం జరిగినది అని మిగిలిన 14,693 లబ్ధి దారులు నిరాటంకమైన పెన్షన్, వైద్య సేవలు పొందటానికి లైఫ్ సర్టిఫికెట్ సమర్పించాలని జీఎం(పర్సనల్) వెల్ఫేర్ సిఎస్ఆర్ శ్రీ జి.వి.కిరణ్ కుమార్ పత్రికా ప్రకటనలో భాగముగా తెలియజేశారు. సిఎంపిఎఫ్ పెన్షన్ కొరకు సింగరేణి వ్యాప్తముగా మొత్తం 88,100 పెన్షన్ దారులకు గాను ఇప్పటి వరకు 72,212 మంది పెన్షన్ దారులు మాత్రమే లైఫ్ సర్టిఫికెట్ సమర్పించటం జరిగినది అని, ఇంకా 15,888( గోదావరిఖని రీజియన్: 9,800, కొత్తగూడెం రీజియన్ : 6,088) మంది పెన్షన్ దారులు పెన్షన్ పొందుటకు లైఫ్ సర్టిఫికెట్ సమర్పించాలని తెలిపారు. ఇప్పటివరకు లైఫ్ సర్టిఫికెట్ సమర్పించని సింగరేణి మాజీ ఉద్యోగులు తమ మొబైల్ ఫోన్ లోని జీవన్‌ప్రమాణ్ ఫర్ లైఫ్ సర్టిఫికెట్, ఆధార్ ఫేస్ ఆర్డీ ఆండ్రాయిడ్ అప్లికేషన్ల ద్వారా లేదా స్వయంగా సిఎంపిఎఫ్/ సిపిఆర్ఎంఎస్ డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ సమర్పించాలని, దగ్గరలోని మీసేవా కేంద్రం వద్దనైనా సమర్పించి నిరాటంకమైన పెన్షన్, వైద్య సేవలు పొందాలని చెప్పారు.

## ఆర్థిక చేయూతను అందించిన తుడుం దెబ్బ రాష్ట్ర విద్యార్థి అధ్యక్షులు కొప్పుల రవి

**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాతవార్త:** సమ్మక్క సారలమ్మ తాడ్వాయి మండలంలోదశ దిన కార్యక్రమానికి కొప్పుల రవి ఆర్థిక సాయం అందించారు. తుడుందెబ్బ మండల అధ్యక్షులుమోకాళ్ళ వెంకటేష్ సూచనల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించినట్లు నాయకులు తెలిపారు.ఇటీవల జరిగిపోయినటువంటి తుడుందెబ్బ జిల్లా ప్రధానకార్యదర్శి గౌరబోయిన మోహన్ రావు తండ్రి అయినటువంటి గౌరబోయిన పరమయ్య దశ దిన కార్యక్రమానికి తుడుం దెబ్బ ఆర్థిక చేయుతను అందించినట్లు తెలిపారు.సమ్మక్క సారలమ్మ తాడ్వాయి తుడుందెబ్బ మండల కమిటీ ద్వారా 50 కేజీల బియ్యం ఆర్థిక సహాయంగా అందించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమం లో తుడుందబ్బ మండల నాయకులు తాటి సురేష్ ,గంగారం తుడుందెబ్బ గ్రామ కమిటీ అధ్యక్షులు గౌరబోయిన కుమార స్వామి ,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.





# ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## మృత్యుపాశం చైనా మాంజా..

### - సరదా కోసం ప్రాణాలు తీస్తారా?

### - అమ్మినా, వాడిన పోలీసుల నిఘా..

### - 7 ఏళ్ల జైలు తప్పదు

### - ఇల్లందు డిఎస్పి ఎన్.చంద్రభాను

ఇల్లందు, డిసెంబర్ 29, ప్రభాతవార్త:

సంక్రాంతి పండుగ వేళ ఆకాశంలో రంగురంగుల గాలిపటాలు ఎగరడం చూడముచ్చటగా ఉంటుంది. కానీ ఆ ఆనందం వెనుక ఒక భయంకరమైన ఖిరక్తచరిత్రఖి దాగి ఉంది. అదే చైనా మాంజా. కేవలం గాలిపటాలను కోయడానికి వాడే ఈ నైలాన్ దారం, ఇప్పుడు మనుషుల గొంతులను కోస్తుంది. ఈ కిరాతక దారంపై ఇల్లందు పోలీస్ శాఖ అప్రమత్తం ప్రకటించింది.

### - దారం కాదు.. అది పదునైన కత్తి..!

చైనా మాంజాను సాధారణ దారం అనుకుంటే పొరపాటే. ఇది సింథటిక్ ప్లాస్టిక్, నైలాన్, గ్లాస్ పౌడర్‌తో తయారవుతుంది. అది తాకితే మెడ కోసుకుపోవాల్సిందే.బైక్‌పై వెళ్లేటప్పుడు అదృశ్యంగా వేలాడే ఈ మాంజా గొంతుకు తగిలితే, క్షణాల్లో శ్వాసనాళం తెగిపోయి ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయి.

### - పక్షుల పాలిట యమపాశం

ఆకాశమే హద్దుగా ఎగిరే పక్షుల రెక్కలు కోసి, వాటిని వికలాంగులుగా మారుస్తోంది. వేలాది పక్షులు ఈ మాంజాలో చిక్కుకుని విలవిలలాడుతూ ప్రాణాలు వదులుతున్నాయి.

### - చట్టం విదిల్తే కొరడా..

ఆయా సెక్షన్ల ప్రకారం కేసు నమోదు చేస్తాం.చైనా మాంజా వాడకంపై దేశవ్యాప్తంగా నిషేధం ఉన్నప్పటికీ, కొందరు వ్యాపారులు రహస్యంగా విక్రయిస్తున్నారు. అలాంటి వారిపై ఈ క్రింది కఠినమైన చట్టాల కింద కేసులు నమోదు కానున్నాయి.

### - చట్టం సెక్షన్ ప్రకారం శిక్షా కాలం విధిస్తారు

పర్యావరణ పరిరక్షణ చట్టం (ఈపీఏ) 1986 నిషేధిత సింథటిక్ దారాన్ని వాడటం వల్ల 5 ఏళ్ల జైలు లేదా రూ.1 లక్ష జరిమానాను బిఎన్ఎస్ సెక్షన్ 125 ప్రకారం ఇతరుల ప్రాణాలకు ముప్పు కలిగించే చర్య జైలు శిక్ష, జరిమానా వన్యప్రాణి సంరక్షణ చట్టం ప్రకారం పక్షులను హింసించడం, చంపడం కఠిన కారాగార శిక్ష నాన్‌బెయిలబుల్ కేసులు, తీవ్ర గాయాలు లేదా మరణం సంభవిస్తే 7 ఏళ్ల వరకు జైలు శిక్ష విధించడం జరుగుతుందని ఇల్లందుడిఎస్పి ఎన్. చంద్రభాను హెచ్చరించారు.

### - షాపుల్లో తనిఖీలు నిర్వహిస్తాం: డిఎస్పీ ఎన్.చంద్రభాను



చైనా మాంజా నిల్వ ఉంచితే షాపులు సీజ్ చేయడమే కాకుండా, యజమానులను అరెస్ట్ చేస్తాం. మీ పిల్లలకు చైనా మాంజా కొనివ్వకండని తల్లిదండ్రులకు సూచన. పిల్లల సరదా మరొకరి ఇంటిలో విషాదం నింపకూడదు. కేవలం ప్రభుత్వం అనుమతించిన కాటన్ (నూలు) దారాలను మాత్రమే వాడండి. మీ పరిసరాల్లో ఎవరైనా ఈ ప్రాణాంతక మాంజాను విక్రయిస్తున్నట్లు తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వండి. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయి. పండుగ అంటే ఆనందం పంచుకోవాలి. రక్తం కాదు.చైనా మాంజానుబహిష్కరించాలి.

# ప్రభుత్వ భూములను వాణిజ్య అవసరాల కోసం కేటాయించవద్దు

### ప్రజావాణిలో ఫిర్యాదు అందజేసిన నేలకొండపల్లి గ్రామస్తులు

*నేలకొండపల్లి, డిసెంబర్ 29 ప్రభాతవార్త:*

నేలకొండపల్లి మండల కేంద్రం లోని ప్రభుత్వ భూములను వాణిజ్య ప్రయోజనాల కోసం లీజ్ కు ఇవ్వకుండా చర్యలు చేపట్టాలని నేలకొండపల్లి గ్రామానికి చెందిన పలువురు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం నేలకొండపల్లి మండల తహసీల్దార్ కార్యాలయం నందు జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో స్థానిక మండల తహసిల్దార్ ఒరుగంటి వెంకటేశ్వర్లుకు వారు ఫిర్యాదు అందజేశారు.నేలకొండపల్లి మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ




భూములను వాణిజ్య ప్రయోజనాల కోసం లీజ్ కు ఇవ్వాలనే ప్రభుత్వ ఆలోచనలను వెంటనే విరమించుకోవాలని వారు చెప్పారు. గ్రామ నడిబొడ్డున ఉన్న ప్రభుత్వ భూములు భవిష్యత్తులో మున్సిపాలిటీగా అభివృద్ధి చెందబోయే నేలకొండపల్లి గ్రామానికి అత్యంత కీలకమైన వనరులని వారు చెప్పారు. ప్రస్తుతం ప్రతిపాదించబడుతున్న పెట్రోల్ బంక్ స్థలం నివాస గృహాల మధ్య, బాలికల వసతి గృహంకు అత్యంత సమీపంలో ఉండటం వలన ప్రజల్లో తీవ్ర భయాందోళనలను కలిగిస్తోం దన్నారు. పెట్రోల్ బంకులు వంటి వాణిజ్య సంస్థలను గ్రామ శివారు ప్రాంతాల్లో ఏర్పాటు చేయాల్సి ఉండగా, గ్రామ మధ్యలో ఏర్పాటు చేయడం భద్రతా ప్రమాణాలకు విరుద్ధమని వారు చెప్పారు. భవిష్యత్తులో ప్రజలకు అత్యవసరమయ్యే ఆరోగ్య కేంద్రాలు, పబ్లిక్ యుటిలిటీ సేవలు, ప్రజా అవసరాల భవనాలు కోసం అవసరమయ్యే స్థలాలను వాణిజ్య ప్రయోజ నాలకు వాడటం వలన ప్రజలకు భారీ నష్టాన్ని కలిగిస్తుందని వారు చెప్పారు. ప్రభుత్వ భూములను పెట్రోల్ బంకుల వంటి వాణిజ్య సంస్థలకు లీజ్ కు ఇవ్వాలనుకునే ప్రభుత్వ ప్రతిపాదనను వెంటనే విరమించుకోవాలని ఈ మేరకు జిల్లా కలెక్టర్ చర్యలు చేపట్టాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి గ్రామానికి చెందిన సంజయ్, అబ్దుల్, ఏ.వి.ఎస్ రాజు, రామగిరి రవి, మాదాసు వెంకన్న, గండికోట వేణు, అరుణ్ కుమార్, మాదాసు ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న వైన్స్ షాపుల పై చర్యలు తీసుకోవాలి

### జిల్లా అడిషనల్ కలెక్టర్ కు వినతిపత్రం అందించిన బీజెవైయం నాయకులు

*నేలకొండపల్లి, డిసెంబర్ 29 ప్రభాతవార్త:*

నేలకొండపల్లి పట్టణం నందు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న వైన్ షాపులు, మద్యం విక్రయాల పై వెంటనే చర్యలు తీసుకోవాలని బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు అనంతు ఉపేందర్ గౌడ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం ఖమ్మం నందు జిల్లా అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ ను బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు అనంతు ఉపేందర్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రతినిధి బృందం వెళ్లి కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అనంతు ఉపేందర్ గౌడ్ మాట్లాడుతూ నేలకొండపల్లి పట్టణంలో ఉన్న వైన్స్ షాపుల నిర్వహకులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని చెప్పారు. మద్యం వ్యాపారులు సిండికేట్ గా మారి దోచుకుంటున్నారని ఆరోపించారు. వైన్స్ షాపుల వద్ద రహదారుల వెంట వాహనాలు నిలపటం వలన రాకపోకలకు తీవ్ర ఇబ్బందికరంగా మారిందని అన్నారు. గ్రామాలలో విచ్చలవిడిగా బెల్టు షాపులు నిర్వహిస్తున్నారని ఆయన అన్నారు. ఎక్సైజ్ శాఖ అధికారులకు ఫిర్యాదులు చేసినా పట్టించుకోవటం లేదని ఆయన ఆరోపించారు. జిల్లా ఉన్నతాధికారులు వెంటనే సమగ్ర విచారణ నిర్వహించిన తగిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్, వెంకటేశ్వర్లు, రమేష్, జీ.శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# మూడు కోట్ల 50 లక్షలు వ్యయంతో బీటీ రోడ్డు ను ప్రారంభించిన:బానోతు లక్ష్మీ బద్రునాయక్

*తిరుమలాయపాలెం డిసెంబర్ 29(ప్రభాత వార్త)*

ఎన్నో ఏళ్లుగా అభివృద్ధికి నోచుకోని మేకల తండా గ్రామంలో నూతన ఎన్నికైన సర్పంచ్ బానోత్ లక్ష్మీ ౹ బద్రు నాయక్ లు గ్రామపంచాయతీలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గ్రామపంచాయతీ పరిధిలో కుక్కల తండాలో మూడు కోట్ల 50 లక్షల వ్యయం తో ఖమ్మం వరంగల్ ఆర్ అండ్ బి రోడ్డు నుండి కుక్కల తండా వయా భూక్యతండ వరకు బీటి రోడ్లు అభివృద్ధి పనులను సోమవారం మేకల తండా



సర్పంచ్ బానోత్ లక్ష్మి ౹ బద్రునాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ బానోతు లక్ష్మి ౹ బద్రు నాయక్ మాట్లాడుతూ, మేకల తండా కుక్కల తండా ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తంబూరి దయాకర్ రెడ్డి జిల్లా నాయకులు గ్రామ సహాయం నరేష్ రెడ్డి సూచనలతో నిత్యం ప్రజల కోసం సుపరిపాలన అందిస్తామని వారన్నారు. ఈ కార్యక్రమంలో బానోత్ బాలాజీ ఇందిరమ్మ కమిటీ సభ్యులు బానోత్ బాబు సింగ్, బోడ లక్ష్మణ్, బానోత్ రవి, శంకర్, సుక్య, రాజు, బాల, హచ్చ తదితరులు పాల్గొన్నారు

# అక్రమ కార్యకలాపాలపై కఠిన చర్యలుడీఎఫ్ఓ మంజుల

*కారేపల్లి డిసెంబర్ 29 ప్రభాతవార్త*

అటవీ విభాగ పరిధిలోని చీమలపాడు రిజర్వ్ ఫారెస్ట్ ప్రాంతంలో అక్రమ కార్యకలాపాలపై అటవీ శాఖ కఠిన చర్యలు చేపట్టినట్లు ఫారెస్ట్ డివిజన్ అధికారి వి. మంజుల, అన్నారు ఫారెస్ట్ డివిజనల్ అధికారి తెలిపిన వివరాల ప్రకారం, ఈనెల 28వ తేదీన తెల్లవారుజామున సుమారు 03:00 గంటలకు, అందిన విశ్వసనీయ సమాచారంతో చీమలపాడు సెక్షన్‌కు చెందిన అటవీ సిబ్బంది, పి కిషోర్ కుమార్ ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ బి సైదా ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ డి శ్రీకాంత్ ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ఖమ్మం స్పెషల్ టీం ఫారెస్ట్ డివిజినల్ అధికారి, ఖమ్మం, చీమలపాడు అటవీ సిబ్బంది ఆధ్వర్యంలో, సంయుక్తంగా తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు., రాగబోయినగూడెం నార్త్ బీట్, కంపార్ట్మెంట్ నం. 14/2 లో అక్రమంగా ప్రభుత్వ అనుమతి లేకుండా రిజర్వ్ ఫారెస్ట్‌లో అక్రమంగా ప్రవేశించి బోర్‌వెల్ త్రవ్వకము నిర్వహిస్తున్నట్లు నిర్ధారణ అయిందన్నారు.. ఈ సందర్భంగా టీఎస్ 12 ఈ కే 3699 ఏపీవో 4 ఏపీ 3294 నంబర్ల బోర్‌వెల్ లారీలను అటవీ శాఖ



స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. ఈ ఘటనకు సంబంధించి ముగ్గురు నిందితులపై కేసు నమోదు చేయబడినట్లు, అటవీ భూముల పరిరక్షణలో భాగంగా, రిజర్వ్ ఫారెస్ట్ ప్రాంతాల్లో అక్రమ తవ్వకాలు, అక్రమ రవాణా వంటి చర్యలపై కఠినమైన పరిరక్షణ విధానాలను పాటిస్తున్నామన్నారు. అటవీ చట్టాలను ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అటవీ ప్రాంతాల్లో ఏవైనా అక్రమ కార్యకలాపాలు గమనించిన పక్షంలో ప్రజలు వెంటనే అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు.

# కామేపల్లి వైద్యశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన డిప్యూటీ డిఎంహెచ్ఓ

*కామేపల్లి, డిసెంబర్ 29 ప్రభాతవార్త:*

కామేపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఖమ్మం డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ వేణు మాధవరావు సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భం గా వైద్యశాల లోని వార్డులు,ల్యాబ్,ఫార్మ సీ రూమ్,లేబర్ రూమ్ లను పరిశీలించా రు.రికార్డులు పరిశీలించి సంతృప్తిని వ్య క్తం చేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ నెల్లూరి చందన,డాక్టర్ శిరీష,హెచ్ఈఓ కే.వెంకటేశ్వర్లు,సూపర్వైజర్లు జె.శ్రీనివాస రావు,నరేంద్ర నాయక్,రాధాకృష్ణ,లక్ష్మి ౹ స్టాఫ్ నర్స్ పుష్పలత,ఎల్ టి కల్లూరి ఉమామహేశ్వరరావు,హెల్త్ అసిస్టెంట్ గోవింద తిరుమలయ్య,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.






# పార్థివ దేహానికి నివాళులర్పించిన తాటి

*దమ్మపేట రూరల్ డిసెంబర్ 29 ప్రభాతవార్త :*

మండలంలోని ఎర్ర గుంపు గ్రామానికి చెందిన తాటి సూరి నారాయణ



మృతి చెందారు. వారి పార్టీవ దేహానికి అశ్వరావుపేట మాజీ ఎమ్మెల్యే, మాజీ ట్రైకాన్ చైర్మన్ తాటి వెంకటేశ్వర్లు మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సోడెం గంగరాజు, తాటి రాము, చంద్రం, పవన్ తదితరులు పాల్గొన్నారు.

# శివాలయాల్లో విశేష పూజలు

*అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 29 ప్రభాతవార్త:*

అశ్వారావుపేట మండల వ్యాప్తంగా శివాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సోమవారం నేపథ్యంలో తెల్లవార్చురామున 4గంటల సమయం నుండే భక్తులు ఆలయాల్లో భక్తులు స్వామివారికి అభిషేకాలను తేనె, ఆవుపాలు, విభూది, పళ్ళరసాలు, కొబ్బరినీళ్ళు, పువ్వులు తదితర



ద్రవ్యాలతో వైభవోపేతంగా నిర్వహించారు. పట్టణ పరిధిలోని కోనేటిబజార్‌ల వద్ద వేంచేసి ఉన్న శివాలయం, వాసవి కన్యాకాపరమేశ్వరి దేవస్థానం వద్ద గల శివాలయంతో పాటు మండల పరిధిలోని వినాయకపురం దేవాలయం వద్ద గల శివాలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అలంకరణలు జరిపారు. ఈ కార్యక్రమంలో అనేక మంది భక్తులు పాల్గొని తీర్థప్రసాదాలను స్వీకరించడం జరిగింది.

# నేడు వేణుగోపాల స్వామి ఆలయంలో కోటి తలంబ్రాల పూజ

*దమ్మపేట, డిసెంబర్ 29 ప్రభాతవార్త:*

మండల కేంద్రం దమ్మపేటలో గల శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ సంతాన వేణుగోపాల స్వామి దేవాలయంలో నేడు అనగా మంగళవారం కోటి తలంబ్రాల పూజ నిర్వహించనున్నారు. మద్యాహ్నం 2.30 గంటలకు ఆలయంలో ఈ కార్యక్రమం జరుగుతుందని భక్తులు పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని, తీర్థప్రసాదాలను స్వీకరించాలని ఆలయ కమిటీ కోరింది.

## టాలెంట్ టెస్ట్ లో ఏన్కూరు గురుకుల బాలుర పాఠశాల విద్యార్థులు ప్రతిభ.

*ఏన్కూ రు,డిసెంబర్ 29, ప్రభాత వార్త :*

తల్లాడ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం జరిగిన డివిజన్ స్థాయి గణిత టాలెంట్ టెస్ట్ పోటీలో మండల కేంద్రమైన ఏన్కూరు లోని తెలంగాణ రాష్ట్ర గురుకుల బాలుర పాఠశాలకు చెందిన



విద్యార్థులు అ త్యంత ప్రతిభ కనబరిచి ప్రథమ..ద్వితీయ..తృతీయ బహుమతులను సా ధించారు.పాఠశాలలో పదోవ తరగతి చదువుతున్న విద్యార్థులు సిహెచ్ సా త్విక్..ఎస్.కె సాయిమొఘుల..రోహిత్ లు జిల్లాస్థాయి పోటీలకు ఎంపికయ్యా రు..జిల్లా స్థాయి పోటీలు(నేడు)30వ తేదీన ఖమ్మంలో జరగనున్నాయి.టా లెంట్ టెస్ట్ లో ప్రతిభ కనబరిచిన అట్టి విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్ వే మురాజు,ఏటీపీ ఎం లక్ష్మి ్మ,బూడిద సతీష్,పొట్ట పింజర శివకుమార్,సోమచా రి,శ్రీనివాస్ రెడ్డి,విజయ కుమారి,జమున రాణి, నరసింహారావు,ఎన్ విజయ కుమారి,కుటుంబరావు, గట్ల రవికుమార్,షేక్ హిమామ్,కృష్ణ లు ప్రత్యేకంగా అభినందించారు.అదే విధంగా..పీఈటి కోడెవీరశరంగాంధీ,హౌస్ మాస్టర్లు సునీల్ కుమార్ ,విశ్వేశ్వరరావు,వరుసు శ్రీనివాసరావులు విద్యార్థులను అ భినందించారు.

## మండల కేంద్రాల్లో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రులను అప్ గ్రేడ్ చేయండి ఎమ్మెల్యే రాందాస్ నాయక్

*వైరా టౌన్ డిసెంబర్ 29 (ప్రభాతవార్త)*

తెలంగాణ శాసనసభ శీతాకాల అసెంబ్లీ సమావేశాలలో వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ పలు అంశాలపై అసెంబ్లీలో ప్రస్తావించారు.



ముఖ్యంగా కారేపల్లి మండలంలో 41 గ్రామపంచాయతీలు ఉన్న అతిపెద్ద మండలమని మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిని ముప్పై పడకల ఆసుపత్రిగా అప్ గ్రేడ్ చేయాలని అలాగే ఏన్కూర్ జూలూరుపాడు మండలాలలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రులను సైతం 30 పడకల ఆసుపత్రిగా అప్ గ్రేడ్ చేయాలని గతంలోనే ఈ సమస్యపై సంబంధిత శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లాలని ఎలాగైనా అనుమతి ఇప్పించాలని ఆయన కోరారు. అలాగే నియోజకవర్గ మండల కేంద్రమైన వైరాలో డయాలసిస్ సెంటర్ అవసరం ఉందని దానికి కూడా అనుమతులకు మంజూరు చేయాలని ఆయన స్పీకర్ ద్వారా సంబంధిత ఆరోగ్య శాఖ మంత్రి కి ఎమ్మెల్యే రాందాస్ నాయక్ విన్నవించారు. దీంతో త్వరలోనే మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.

## సెల్ ఫోన్ ను.. అప్పగించిన ఎస్ఐ



*కారేపల్లి: డిసెంబర్ 29 ప్రభాతవార్త*

సంవత్సరం క్రితం పోగొట్టుకున్న సెల్ ఫోన్ ను కారేపల్లి ఎస్సై గోపి రికవరీ చేసి పోగొట్టుకున్న మహిళకు సోమవారం అప్పగించారు. ఇల్లందుకు చెందిన సమీనా కౌసర్ అనే మహిళ కారేపల్లి లో ఏడాది

## గోపాల మిత్రల గోడు వినేదెవరు ?

*ఏన్కూ రు,డిసెంబర్ 29, ప్రభాతవార్త :*

గ్రామీణ ప్రాంతాలలోని రైతులకు పశు వైద్య సేవలు అందిస్తున్న గోపాల మిత్ర ల పరిస్థితి దయనీయంగా మారిందని సిఐటియు మండల కార్యదర్శి ఏర్పుల రా ములు ఆగ్రహం వ్యక్తం చేశారు.మండల కేంద్రమైన ఏన్కూరులోని సిఐ టి యు కార్యాలయంలో గోపాలమిత్రల మండల కమిటీ సమావేశాన్ని వంకాయ ల కృష్ణ అధ్యక్షతన నిర్వహించారు.ఈసందర్భంగా సిఐటియు మండల కార్య దర్శి ఏర్పుల రాములు మాట్లాడుతూ..గత 25 సంవత్సరాల నుండి గోపాల మిత్రలు రాష్ట్ర వ్యాప్తంగా సుమారుగా..1530మంది పని చేస్తున్నారని ఆయ న అన్నారు.అయినా గాని ప్రభుత్వాలు మాత్రం వీరిని గుర్తించడం లేదని ఆ యన ఆవేదన వ్యక్తం చేశారు.చాలీచాలని వేతనాలు ఇచ్చి ప్రభుత్వం వీరితో వెట్టి చాకిరి చేయిస్తుందని ఆయన అన్నారు.ప్రభుత్వం రైతులకు సంబంధిం చిన పశుపోషణకు అవసరమైనటువంటి వాక్సిన్ నునట్టల నివారణ మం దులు అందజేయడంతో వాటిని గోపాల మిత్రలు సకాలంలో పశువులకు అం దిస్తున్నప్పటికీ దానితో పాటు..ప్రభుత్వ కార్యకలాపాలలో వీరిని ఉపయోగిం చుకుంటున్నారని అయినా వీరిని ప్రభుత్వం గుర్తించడంలో వైఫల్యం చెందిం దని అని ఆయన అన్నారు.గత తొమ్మిది నెలలుగా వీరికి జీతాలు రాక పండు గ రోజుల్లో కూడా కుటుంబాలు పస్తులతో



జీవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చే శారు.ప్రభుత్వం వీరికి పెండింగ్ లో ఉన్న..తోమ్మిది నెలల పెండింగ్ వేతనాల ను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు.సు ప్రీం కోర్టు తీర్పు ప్రకారం కనీస వేతనం రూ.28,500 వెంటనే ఇవ్వాలని..వెం టనే జీవో విడుదల చేయాలని ఆయన కోరారు.కనీసం పిఎఫ్..ఈఎస్ఐ సౌ కర్యం లేదని దీనిని ప్రభుత్వం వెంటనే పరిశీలించి పిఎఫ్..ఈఎస్ఐ సౌకర్యం కల్పించా లని ఆయన డిమాండ్ చేశారు.గోపాల మిత్రలు అర్ధరాత్రి అప్పుడు కూడా రైతులు పిలిస్తే వెంటనే వెళ్లి పశువులకు వైద్యం చేసి వస్తున్న సందర్భా లలో ప్రమాదాలు జరిగిన సంఘటనలు కూడా ఉన్నాయిని కనుక ప్రమాద బీ మా సౌకర్యం కల్పించకుండా ప్రభుత్వాలు నిరక్ష ్య వైఖరి అవలంబిస్తున్నాయ ని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.వెంటనే ప్రమాదంలో చనిపోయిన గోపాల మిత్రలకు ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.ప్ర భుత్వం వెంటనే స్పందించి గోపాల మిత్రలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిం చాలని..ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని..ఈఎస్ఐ..పీఎఫ్ సౌకర్యం క ల్పించి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ప్రభుత్వం గోపాల మిత్రలను గుర్తించని ఎడల రాబోయే కాలంలో ఉ ద్యమాలు చేపడతామని ప్రభుత్వాన్ని ఆయన హెచ్చరించారు. ఫిబ్రవరి..మా ర్చి నెలలో సమ్మెలోకి వెళ్తున్నట్టు కూడా ఆయన ప్రకటించారు.ఈ కార్యక్రమం లో గోపాల మిత్రల జిల్లా ఉపాధ్యక్షులు పాపగంటి నాగార్జున,మండల కార్య దర్శి బెల్లం కొండ రవి,ఉపాధ్యక్షులు దుంపల జయరాజు,కోశాధికారి మొగిలి నరసింహా రావు,పాల్గొన్నారు.

## నూతన క్యాలెండర్ ఆవిష్కరించిన రాజ్యసభ సభ్యురాలు రేణుక చౌదరి

*వైరా టౌన్ డిసెంబర్ 29 (ప్రభాతవార్త)*

నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించిన కేంద్ర మాజీ మంత్రి రాజ్యసభ సభ్యురాలు శ్రీమతి రేణుక చౌదరి.వైరా కు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు రేచర్ల నాగేశ్వరరావు, వెంకటేశ్వరి దంపతులు ముద్రించబడిన 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను కేంద్ర మాజీ మంత్రి ప్రస్తుత రాజ్యసభ సభ్యురాలు శ్రీమతి రేణుక చౌదరి హైదరాబాదులో వారి నివాసంలో ఆవిష్కరించడం జరిగింది. 2026 సంవత్సరంలో రైతులు,రైతు కూలీలు మరియు ప్రజానీకం అందరూ సుఖసంతోషాలతో జీవనాన్ని కొనసాగించాలని ఆమె ఆకాంక్షి ంచారు. ఈ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు, కట్ల సంతోష్, కట్ల. నాగరాజు, రేచర్ల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.






## పాపం సర్పంచులుగుది బండల మారిన గ్రామాల సమస్యలు

*కారేపల్లి డిసెంబర్ 29 ప్రభాతవార్త*

నూతనంగా ఎన్నికైన సర్పంచులు పదవీ ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత తమ బాధ్యతలు చేపట్టారు. పంచాయతీలలో నిధుల కొరత అధికంగా ఉండటంతో ఏ పనులు చేయాలన్నా నూతన సర్పంచులకు భారంగా మారింది. ఇటీవల కాలంలో సింగరేణి మండలంలో41 గ్రామ పంచాయతీలలో వసూలు చేసిన ఇంటి పన్నులతో పాటు గత కొన్ని నెలలుగా అరకొర నిధుల విడుదల కావడం పంచాయతీల సిబ్బందికి వేతనాలు ఇవ్వడంతోనే సరిపోయింది. ఇకపోతే చిన్న పంచాయతీల పరిస్థితి




దుర్భరంగా మారింది. మండల పరిధిలోని మూడు రోజుల క్రితం ఒక చిన్న పంచాయతీ లో గెలుపొందిన సర్పంచ్ పంచాయతీ ట్రాక్టర్ రిపేరు చేయించడానికి 40 వేల రూపాయల తో బాగు చేయించి పంచాయతీ ట్రాక్టర్ను పంచాయతీలో పేరుకుపోయిన పారిశుధ్యం తొలగించి చర్యలు తీసుకున్నారు. ఇదే పరిస్థితి అనేక పంచాయతీలలో నెలకొంది.నూతనంగా ఎన్నికైన సర్పంచులు బాధ్యతలు స్వీకరిస్తున్న సమయంలో గ్రామాల్లో నిధుల కొరత, పెండింగ్ బిల్లులు, పారిశుధ్యం, తాగునీరు వంటి అనేక సమస్యలు స్వాగతం పలుకుతున్నాయి, ముఖ్యంగా 15వ ఆర్థిక సంఘం నిధులు రాకపోవడంతో అభివృద్ధి పనులు ఆగిపోయి, గత సర్పంచులు తమ జేబుల నుంచి ఖర్చు చేసిన బిల్లులు చెల్లక సవాళ్లు ఎదురవుతున్నాయి, వీటిని అధిగమించి గ్రామాభివృద్ధికి కృషి చేయాల్సిన బాధ్యత కొత్త సర్పంచులపై ఉంది.నూతన సర్పంచులను స్వాగతిస్తున్న ప్రధాన సమస్యలు:నిధుల కొరత: గ్రామ పంచాయతీలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి నిధులు సకాలంలో రాకపోవడం ప్రధాన సమస్యగా మారింది. దీనికి తోడుగత పాలకవర్గాల హయాంలోచేసిన పనులకు సంబంధించిన బిల్లులు పైగా లక్షల్లో పెండింగ్లో ఉన్నాయి.నిధులు లేకపోవడంతో పంచాయతీలు ఆర్థికంగా చితికిపోయాయి, అత్యవసర పనుల కోసం సర్పంచులు సొంత డబ్బులు ఖర్చు చేయాల్సి వచ్చింది. ప్రభుత్వం పంచాయతీలకు నిధులు మంజూరు చేస్తేనే ఆయా గ్రామాల్లో పెండింగ్లో ఉన్న పనులు పూర్తి అయ్యే అవకాశాలుంటాయి.

## పంచాయితీ అభివృద్ధికి సహకరించండి

### ఎంపీడీవోకు పోలంపల్లి సర్పంచ్ వినతి

*కారేపల్లి డిసెంబర్ 29 ప్రభాతవార్త*

పోలంపల్లి పంచాయతీ అభివృద్ధికి సహకరించాలని నూతనంగా ఎన్నికైన పోలంపల్లి గ్రామ సర్పంచ్ బానోత్ హేమలత బాలాజీ కోరారు. ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం సర్పంచ్ గా ఎన్నికైన తర్వాత ఎంపీడీవోను కలసి స్వీట్లు అందజేశారు. ఎంపీడీవో నూతన సర్పంచ్ హేమలతను అభినందించి పంచాయతీ అభివృద్ధిలో అధికారుల సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ అయితే లో ప్రధానంగా అంతర్గత రహదారులకు డ్రైనేజీ ఏర్పాటు చేయడంతో పాటు మౌలిక వసతులు కల్పించే క్రమంలో శ్రద్ధ తీసుకున్నట్టు తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారానికి తన వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందన్నారు. ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ సహకారంతో పంచాయతీకి నిధులు మంజూరయ్యేలా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ధోని గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# “బేతుపల్లిలో” శరవేగంగా పనులు...

**- పనులకు శ్రీకారం చుట్టిన నూతన సర్పంచ్ “అమ్ములు”**

సత్తుపల్లి డిసెంబర్ 29 ప్రభాతవార్త :





సత్తుపల్లి మండలం బేతుపల్లి గ్రామపంచాయతీలో నూతనంగా ఎన్నికైన గ్రామపంచాయతీ సర్పంచ్ దొడ్డ రాజేంద్రప్రసాద్ (అమ్ములు) సర్పంచిగా బాధ్యతలు స్వీకరించి వారం రోజులు కాకముందే పంచాయతీలో ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ రకాల సమస్యలను గుర్తించి పనులకు శ్రీకారం చుట్టారు. గెలిచామా లేదా అన్నది కాదు ప్రజల సమస్యలు గుర్తించి ప్రజల మధ్య ఉండి వారి పనులు చేయటమే ధ్యేయం అంటున్నారు ఈ సర్పంచ్ అమ్ములు. పంచాయతీలో ఎస్టీ కాలనీలోని మంచినీటి పైపు పగిలిపోయి దాదాపు 50 కుటుంబాలకు పైగా త్రాగునీటి సౌకర్యం లేక గత ఏడాది నుంచి ఇబ్బంది పడుతున్న వారి సమస్యలను గుర్తించి సర్పంచి దొడ్డ అమ్ములు సోమవారం దగ్గరుండి అట్టి లీక్ అయిన పైపును గుర్తించి కొత్త పైపుని ఏర్పాటు చేసి తాగునీటిని ఎస్టీ కాలనీ వాసులకు పునరుద్ధరించారు. అలాగే గ్రామంలో వాటర్ ట్యాంకు స్టార్టర్ సాంకేతి సమస్యతో ఉండగా దాని స్థానంలో కొత్త స్టార్టర్ ను ఏర్పాటు చేసి పునరుద్ధరించారు. ఎస్టీ కాలనీలో కొన్ని ఇళ్లకు త్రాగునీరు రాకపోవడంతో ప్రజలు పడే ఇబ్బందులను గుర్తించిన సర్పంచి అమ్ములు ట్రాక్టర్ ద్వారా మంచినీటి ట్యాంకు ఏర్పాటు చేసి ఎస్టీ కాలనీవాసులకు త్రాగునీరు సౌకర్యం కల్పించారు. అలాగే గ్రామంలో పలు వీధుల్లో వీధిలైట్లు లేక ఇబ్బంది పడుతున్న సమస్యను గుర్తించి కొత్తగా వీధిలైట్లు ఏర్పాటుచేసి అట్టి వీధులకు వెలుగు ప్రసాదించారు. పంచాయతీకి ఏర్పాటు చేసిన ట్రాక్టర్కు పాతబ్యాటరీ సమస్యను గుర్తించి కొత్త బ్యాటరీ ఏర్పాటు చేయడం జరిగింది. అలాగే గ్రామంలోని రామాలయం ముందు డ్రైనేజీలో ఏర్పడ్డ సమస్యను గుర్తించి ఆ వ్యవస్థ శుభ్రం చేయించి ఈ సమస్యను పరిష్కరించారు.అలాగే స్మశాన వాటికలో డంపింగ్ యార్డ్ అశుభ్రతగా ఉండటం వల్ల జెసిబి సహాయంతో దాన్ని సర్పంచ్ అమ్ములు దగ్గరుండి శుభ్రం చేయించారు. నూతన సర్పంచిగా ఎన్నికై బాధ్యతలు స్వీకరించిన వారం రోజులు గడవక ముందే గ్రామంలో ప్రజలు పడుతున్న సమస్యలను గుర్తించి సకాలంలో దగ్గరుండి పనులు చేయిస్తున్న నూతన





సర్పంచ్ దొడ్డ అమ్ములుకు గ్రామ ప్రజలు అభినందనలు తెలిపారు.

## వినియోగదారులకు నిరంతర విద్యుత్

- ఇంటర్ లింకింగ్ వ్యవస్థతో అంతరాయాలకు చెక్
- భద్రాద్రి కొత్తగూడెం సర్కిల్ సూపెరింటెండింగ్ ఇంజనీర్ వెల్లడి
- ప్రకృతి వైపరీత్యాలు, నిర్వహణ సమయంలోనూ నిరంతర సరఫరా
- ఒక సబ్ స్టేషన్ ఆగిపోయినా మరో దాని ద్వారా విద్యుత్ అందజేత
- 33కేవీ, 11కేవీ లైన్లలో ఇంటర్ లింకింగ్ పనులు వేగవంతం

కొత్తగూడెం టౌన్, డిసెంబర్ 29 ప్రభాతవార్త:

వినియోగదారులకు నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్ సరఫరా అందించడమే లక్ష్యంగా విద్యుత్ శాఖ నూతన సాంకేతిక మార్పులు చేపడుతోందని భద్రాద్రి కొత్తగూడెం సర్కిల్ సూపెరింటెండింగ్ ఇంజనీర్ గొట్టిముక్కుల మహేందర్ తెలిపారు. ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు గానీ, అత్యవసర మరమ్మతులు (మైంటెనెన్సు) చేపట్టినప్పుడు గానీ విద్యుత్ సరఫరాకు ఆటంకం కలగకుండా ఉండేందుకు ఇంటర్ లింక్ లైన్ వ్యవస్థను బలోపేతం చేస్తున్నట్లు ఆయన వివరించారు. సాధారణంగా ఏదైనా ఒక సబ్ స్టేషన్ లేదా లైనులో సమస్య ఏర్పడితే ఈ ఇంటర్ లింకింగ్ వ్యవస్థ ద్వారా ఒక 33/11కేవీ సబ్ స్టేషన్ నుండి మరొక 33/11కేవీ సబ్ స్టేషన్‌కు, ఒక 33కేవీ లైన్ నుండి మరొక 33కేవీ లైన్‌కు అనుసంధానం ద్వారా అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా అందించవచ్చని తెలిపారు. దీనివల్ల ప్రధాన లైనులో సమస్య వచ్చినా, వెంటనే ప్రత్యామ్నాయ లైను ద్వారా వినియోగదారులకు విద్యుత్ సరఫరాను పునరుద్ధరించడం సులువవుతుందని సూపెరింటెండింగ్ ఇంజనీర్ తెలిపారు.

**- ఇంటర్ లింకింగ్ వ్యవస్థతో అంతరాయాలకు చెక్**

ఇప్పటి వరకు ఇంటర్ లింకింగ్ వ్యవస్థ వలన విద్యుత్ 32 గంటల అంతరాయ సమయం తగ్గిందని చెప్పారు. భద్రాద్రి కొత్తగూడెం సర్కిల్ పరిధిలోని 68 ఎన్ఓఎస్, 33/11కెవి సబ్‌స్టేషన్లలో మరియు 12ఎన్ఓఎస్, 33కేవీ లైన్లలో ఈ ఇంటర్ లింకింగ్ వ్యవస్థను ఇప్పటికే పూర్తి చేశామని ఆయన చెప్పారు. మిగిలిన 9 సబ్ స్టేషన్లకు 9 లైన్ల పనులు పనులకు స్పష్టమైన కార్యాచరణతో ముందుకు వెళ్తున్నామని వివరించారు. భవిష్యత్తులో వినియోగదారులకు మెరుగైన, నాణ్యమైన నిరంతర విద్యుత్ కు ఇంటర్ లింకింగ్ వ్యవస్థ ఎంతగానో దోహదపడుతుందని ఆయన స్పష్టం చేశారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం..

మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 29:

మణుగూరు మున్సిపాలిటీలోని పైలెట్ కాలనీ ప్రాంతంలో గల శ్రీవాణినికేతన్ పాఠశాలలో 199798 వి ద్యాసంవత్సరానికి చెందిన పదో తరగతి పూర్వ విద్యార్థులు సోమవారం అపూర్వమైన స్నేహం మధుర మైన కలయికతో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఆనాడు చదువుకున్న రోజులను, ఆటపాటల మధ్య గడిపిన జీవితాన్ని నెమరు వేసుకున్నారు. అందరూ పాఠశాల మొత్తం కలియ తిరుగుతూ ఆనాటి మధుర జ్ఞాపకాలను, గురువులు బోధించిన పాఠ్యాంశాలను గుర్తుకు చేసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ... తోటి స్నేహితులకు ఎలాంటి కష్టం వచ్చిన ఆపత్కాలంలో అన్ని విధాలా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. ఎన్ని ఉన్నత చదువులు చదివినా... ఉన్నత స్థానాల్లో సిరంగా ఉండి 27 ఏళ్ళ తర్వాత కలుసుకోవడం సంతోషంగా ఉందన్నారు. గురువులు నేర్పిన పాఠాలు జీవితంలో ఎంతగానో ఉపయోగపడుతున్నాయని, తల్లిదండ్రుల తర్వాత గురువులు ఎంతో ప్రాధాన్యమని అన్నారు. అనంతరం స్నేహమేరా జీవితం అంటూ పూర్వ వి ద్యార్థులంతా ఆడుతూ పాడుతూ ఆనందంగా గడిపిన తర్వాత అందరూ కలిసి సహపంక్తి భో జనం చేశారు. తొలుత హెల్ప్ ఎవర్ శ్రీ ఫౌండేషన్ మండల అధ్యక్షులు అమూల్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో అమ్మనాన్న వృద్ధాశ్రమంలో వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. సమన్వయ కర్త అమూల్ శ్రీను నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు వంశీ. కుమారస్వామి . నాగరాజు, పరమేష్, సంపత్, బివివిపి, అబ్దుల్లా, రవి, జీవన్, ప్రవీణ్ తేజ్, సంజీవ రెడ్డి, జాన్ ఖాసీం, ఇస్మాయిల్. డి శ్రీను, సిరాజ్ తదితరులు పాల్గొన్నారు.






## బాల్య వివాహ రహిత సమాజమే లక్ష్యం..

**- ములకలపల్లిలో ఇంటింటికీ తిరిగి అవగాహన**


ములకలపల్లి, డిసెంబర్ 29 ప్రభాతవార్త :




బాల్య వివాహాల నిర్మూలనే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికారి సంస్థ పిలుపు మేరకు ములకలపల్లి మండలంలోని రింగిరెడ్డిపల్లి గ్రామంలో సోమవారం ముమ్మర ప్రచారం నిర్వహించారు. ఖీబాల్ వివాహ ముక్త్ భారత్ఖీ (బాల్య వివాహ రహిత భారతం) 100 రోజుల ప్రత్యేక ప్రచార కార్యక్రమంలో భాగంగా పారా లీగల్ వాలంటీర్ కేసరి వీరభద్రం ఇంటింటికీ తిరిగి ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా కేసరి వీరభద్రం మాట్లాడుతూ, చిన్న వయసులో వివాహాలు చేయడం వల్ల బాలికల ఆరోగ్యం దెబ్బతినడమే కాకుండా వారి భవిష్యత్తు అంధకారమవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని, దీనికి కారణమైన వారికి కఠిన శిక్షలు తప్పవని హెచ్చరించారు. ప్రతి బాలికకు స్వేచ్ఛగా, ఆరోగ్యంగా మరియు చట్టబద్ధంగా జీవించే హక్కు ఉందని ఆయన పేర్కొన్నారు.గ్రామస్తులకు కేవలం బాల్య వివాహాల గురించే కాకుండా.. సమాచార హక్కు చట్టం, కుటుంబ తగాదాల పరిష్కారం, ఉచిత న్యాయ సహాయం పొందే విధానం, ఎఫ్.ఐ.ఆర్ (సీఖీ) నమోదు మరియు మహిళా, బాలల హక్కుల గురించి వివరించారు. వీటికి సంబంధించిన కరపత్రాలను తల్లిదండ్రులకు, యువతకు అందజేశారు.అండగా హెల్ప్ లైన్ నంబర్లుఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతున్నట్లు సమాచారం తెలిస్తే వెంటనే స్పందించాలని ఆయన కోరారు. ఇందుకోసం: చైల్డ్ హెల్ప్ లైన్ 1098, పోలీస్: 100నల్సా (వితిలీతీ) హెల్ప్ లైన్15100నంబర్లకు ఫోన్ చేసి సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు వెంకటమ్మ, లక్ష్మి, తిరుపతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## నర్సాపూర్ రాజేశ్వరరావుపల్లి రోడ్డును పునరుద్ధరించండి

వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త :



ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం నర్సాపూర్, రాజేశ్వరరావుపల్లి, జూబ్లీనగర్ రోడ్డును మరమ్మత్తు చేసి వెంటనే పునరుద్ధరించాలని జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) ములుగు జిల్లా కమిటీ సభ్యులు బొచ్చు రాజేందర్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల నుండి ఈ రోడ్డు మరమ్మతుకు నోచుకోలేక ప్రజలు పడుతున్న బాధలు వర్ణాతీతమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గుంతలుగా ఉన్న రోడ్డుపై అనేక ప్రమాదాలు సంభవించాయని ఆయన తెలిపారు. రోడ్డుపై ఏర్పడిన దుమ్ము ధూళితో ఎందరో అనారోగ్యం పాలయ్యారని ఆయన అన్నారు. ఈ ప్రాంతంలోనే ఓ క్వారీ ఏర్పాటు కావడం ఆ క్వారీ కోసం వచ్చే లారీలు, టిప్పర్ల దుమ్ము ధూళితో రోడ్డుకి ఇరువైపులా పంటలు పండక రైతులు నష్టపోయారని ఈ బాధలు అర్థం చేసుకునే వారు లేకపోవడం దురదృష్టకరమని ఆయన అన్నారు. ములుగు జిల్లా కేంద్రానికి సుమారు పది కిలోమీటర్ల దూరంలో ఉన్న రాజేశ్వరరావుపల్లి గ్రామానికి అంబులెన్స్ పోలేని పరిస్థితి నెలకొందని ఆయన అన్నారు. వెంటనే అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకొని రోడ్డును పునరుద్ధరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. జిల్లా మంత్రి, జిల్లా కలెక్టర్, సంబంధిత అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని ఈ రోడ్డు నిర్మాణాన్ని సత్వరమే పూర్తి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# పేదల దొడ్డు బియ్యం పందికొక్కుల పాలు

**నిద్ర మత్తులో సివిల్ సప్లయిస్ అధికారులు**

**పురుగులతో, తుట్టేలు పట్టి ముక్కిపోతున్న దొడ్డుబియ్యం**

**సన్న బియ్యం సరే... దొడ్డు బియ్యం నిల్వల పరిస్థితి ఏమిటి..**

**రేషన్ షాపుల్లో పేరుకుపోయిన దొడ్డు బియ్యం నిల్వలు**

**జిల్లా వ్యాప్తంగా 2,121.13 మెట్రిక్ టన్నుల దొడ్డు బియ్యం నిల్వలు**

**సన్న బియ్యం దించేందుకు చోటు లేక ఆందోళన చెందుతున్న డీలర్లు**

*నేలకొండపల్లి, డిసెంబర్ 29 ప్రభాతవార్త:*

ప్రభుత్వ చౌక దుకాణాల్లో నెలల తరబడి పురుగులు పట్టి, తుట్టెలతో ముక్కిపోయి నిల్వలుగా పేరుకుపోయి ఉన్న దొడ్డు బియ్యం గురించి పట్టించుకోవాల్సిన సివిల్ సప్లయిస్ అధికారులు నిద్రమత్తులో జోగుతున్నారు. ఫలితంగా దొడ్డు బియ్యం పందికొక్కుల పాలవుతున్నాయి. ప్రభుత్వ చౌక దుకాణాలలో నిల్వ చేసి ఉన్న పురుగులతో, తొట్టెలు పట్టిన దొడ్డు బియ్యం నుంచి పేదలకు పంపిణీ చేస్తున్న సన్నబియ్యంకు ఎగబాకుతుండటంతో డీలర్లు ఆందోళన చెందుతున్నారు. ప్రస్తుతం పంపిణీ చేయడానికి సిద్ధంగా ఉంచిన సన్న బియ్యం కు పురుగులు పాకుతుండటంతో రేషన్ పొందుతున్న నిరుపేదలు ఆవేదన చెందుతున్నారు. రాజుల సొమ్ము రాళ్లపాలు అన్నచందంగా దొడ్డు బియ్యం పరిస్థితి మారింది. సివిల్ సప్లయిస్ అధికారుల నిరక్ష్యాన్లికి ఇది ఒక తార్కాణం. జిల్లా వ్యాప్తంగా 2,121.13 మెట్రిక్ టన్నుల దొడ్డు బియ్యం నిల్వలు ఉన్నట్లు సమాచారం. ఈ దొడ్డు బియ్యం నిల్వలు మొత్తం జిల్లా లోని 8 సివిల్ సప్లయిస్ ఎంఎల్ పాయింట్ గిడ్డంగులు, వాటి పరిధిలోని 748 ప్రభుత్వ చౌక దుకాణాలలో నిల్వలుగా పేరుకుపోయి ఉన్నట్లు తెలిసింది. నేలకొండపల్లి మండల కేంద్రంలో ఉన్న సివిల్ సప్లయిస్ ఎంఎల్ పాయింట్ గిడ్డంగిలో దాదాపు 1200 క్వింటాళ్ల దొడ్డు బియ్యం నిల్వలు నెలల తరబడి పేరుకుపోయి ఉన్నాయి. ఇక్కడి సివిల్ సప్లయిస్ ఎంఎల్ పాయింట్ పరిధిలో నేలకొండపల్లి, ముదిగొండ, కూసుమంచి మండలాలకు సంబంధించి దాదాపు 119 ప్రభుత్వ చౌక దుకాణాలు ఉన్నాయి. ఈ మొత్తం ప్రభుత్వ చౌక దుకాణాలలో దాదాపు 5 వేల క్వింటాళ్ళకు పైగా దొడ్డు బియ్యం నిల్వలు ఉన్నట్లు తెలిసింది. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ఏడాది మార్చిలో ఉగాది కానుకగా సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించింది. దీంతో మార్చి వరకు రేషన్ డీలర్ల దగ్గర మిగిలిన బియ్యాన్ని సివిల్ సప్లై అధికారులు లెక్కకట్టి ఉంచారు. గత పది నెలలు గడుస్తున్నా వాటి గురించి పట్టించుకునే వారే కరువయ్యారు. జిల్లా వ్యాప్తంగా లెక్కిస్తే వేలాది క్వింటాళ్ల దొడ్డు బియ్యం నిల్వలు నిరుపయోగంగా ఉన్నాయి. జిల్లా సివిల్ సప్లయిస్ యంత్రాంగం ఏమాత్రం పట్టించుకోకపోవడంతో పిండిలామారి పనిరాకుండా పోతున్నాయి. జూన్, జూలై, ఆగస్టు నెలలకు సంబంధించిన రేషన్ బియ్యాన్ని ఒకేసారి వినియోగదారులకు అందజేశారు. జూన్ చివరి వరకు దుకాణాలను తెరిచి సన్న బియ్యాన్ని పంపిణీ చేశారు. జూలై, ఆగ స్టులో దుకాణాలను తెరవకపోవడంతో మిగిలిన దొడ్డు బియ్యం పంది కొక్కుల పాలైంది. బియ్యానికి పురుగు పట్టి పిండిలా మారాయి. మిగులు బియ్యాన్ని రేషన్ దుకాణాల్లో ఉంచడంతోసన్న బియ్యానికి సైతం పురుగుపడుతోంది. గ్రామాల్లో రేషన్ దుకాణాలు చిన్న గదుల్లో ఉన్నాయి. వాటిలో నిల్వలు ఉంచడం ఇబ్బందిగా మారిందని డీలర్లు వాపోతున్నారు. అధికారుల నిరక్ష ్యం కారణంగా వేలాది క్వింటాళ్ల దొడ్డు బియ్యం నిరుపయోగంగా ఉన్నాయి. వర్షాకాలంలో వానలకు తడిసి ముద్దయ్యాయి. జిల్లా వ్యాప్తంగా వినియోగదా రులకు ప్రతీనెలా బియ్యాన్ని పంపిణీ చేస్తున్నారు. తెల్లరేషన్ కార్డు ఉన్న ప్రతీ కుటుంబంలో ఒక్కో వ్యక్తికి ఆరు కిలోల చొప్పున బియ్యాన్ని ఉచితంగా ఇస్తున్న విషయం విధితమే. దొడ్డు బియ్యం నిల్వలను అధికారులు తరలించక పోవడంతో ముక్కి పోతున్నాయి. గత పది నెలలుగా దొడ్డు బియ్యం ఒక్క దగ్గర ఉండడం వల్ల పురుగులు పట్టి తొట్టెలతో నిండిపోయాయి. ఎలుకలు, పందికొక్కులకు ఆహారంగా మారింది. చిన్న గ్రామాల్లో డీలర్ల దగ్గర మిగులు బియ్యాన్ని నిల్వ చేసుకోవడం ఇబ్బందిగా మారింది. అధికారులు వెంటనే స్పందించి త్వరగా తరలించాలని పలువురు చౌక దుకాణాల డీలర్లు, ఆయా చౌక దుకాణాల ప్రక్కన నివాసాలు ఉన్న ఇళ్ల ప్రజలు కోరుతున్నారు.



## జింకల గూడెం గ్రామంలో మసీదు శంకుస్థాపన

**సయ్యద్ ఇమామ్ కు ఘన సన్మానం.**

*తిరుమలాయపాలెం డిసెంబర్ 29 (ప్రభాత వార్త)*

తిరుమలయపాలెం మండలంలో గోల్ తండ గ్రామపంచాయతీ లోని జింకలగూడం గ్రామంలో నూతనంగా నిర్మించ తలపెట్టిన మసీదుకు శంకుస్థాపన కార్యక్రమం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మదర్ సాహెబ్ చారిటబుల్ ట్రస్ట్, గ్రేటర్ ఇన్ఫ్రా చైర్మన్ సయ్యద్ ఇమామ్ ముఖ్యఅతిథిగా పాల్గొని మసీదు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. సుమారుగా కోటి రూపాయల అంచనాతో పూర్తిగా తమ సొంత నిధులతో మసీదు నిర్మాణానికి ఆర్థిక సహాయం అందిస్తున్న సయ్యద్ ఇమామ్ సేవాభావం అందరి మనసులను కదిలించింది. మత సౌహార్ధం సామాజిక బాధ్యతకు ప్రత్యేకగా ఈ కార్యక్రమం నిలిచిందని గ్రామస్తులు కొనియాడారు. గ్రామాన్ని దృష్టిలో ఉంచుకొని ఎన్నో సేవాభావ కార్యక్రమాలను ప్రతి సంవత్సరం చేస్తూ తమ వంతు కర్తవ్యంగా భావిస్తూ తమకు చేతనైనది సహాయం చేస్తూ ఎంతో సేవలను అందిస్తున్న మదర్ సాయి చారిటబుల్ ట్రస్ట్, గ్రేటర్ ఇన్ఫ్రాస్ట్ చైర్మన్ ఈ కార్యక్రమాన్ని ఏర్పాటుచేసి తన సొంత ఖర్చులతో భూమిని కేటాయించటం ఎంతో ఆనందాన్ని కలిగిస్తుందని మత పెద్దలు గ్రామ పెద్దలు చాలా హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా మదర్ సాబ్ చారిటబుల్ ట్రస్ట్, గ్రేటర్ ఇన్ఫ్రాస్ చైర్మన్ సయ్యద్ ఇమామ్ ను గోల్ తండా గ్రామపంచాయతీ సర్పంచ్ ఉప సర్పంచ్ తో పాటు ఆయా వార్డు సభ్యులు ఘనంగా సన్మానించారు. ప్రజల ఐక్యతతో గ్రామ అభివృద్ధి సాధ్యమని వారు పేర్కొన్నారు. మసీదు నిర్మాణానికి ముందుకు వచ్చిన సయ్యద్ ఇమామ్ కు జింకలగూడం పరిసర గ్రామాలకు ముస్లిం పెద్దలు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజంలో సవార్ధాన్ని మరింత బలోపేతం చేస్తాయని వారు వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో మథర్ సాహెబ్ చారిటబుల్ ట్రస్ట్ వెయిటర్ ఇన్ఫ్రా చైర్మన్ సయ్యద్ ఇమామ్ మాదిరిపురం మదర్సా కరెస్పాండెంట్ బాది ఉజ్జిమ గ్రామ పెద్దలు సయ్యద్ మదర్ సాహెబ్ గోల్ తండా సర్పంచ్ బానోత్ సుజాత అనిల్ కుమార్ ఉప సర్పంచ్ షేక్ చందు సయ్యద్ మదర్ డీలర్ షేక్ కరీం షేక్ ఇమామ్ సయ్యద్ ఇమామ్ సయ్యద్ మదర్ సయ్యద్ సైదా షేక్ నజీర్ సయ్యద్ సిలార్ తదితరులు పాల్గొన్నారు.






## పశువులకు నట్టల నివారణ మందులను పంపిణీ చేసిన గ్రామ సర్పంచ్:అరుణ ఈదయ్య.

**పశువులకు ఎలాంటి వ్యాధులు సోకకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి.**

**పశు వైద్య అధికారి డాక్టర్ భవిత**

*తిరుమలాయపాలెం, డిసెంబర్ 29(ప్రభాత వార్త)*

తిరుమలాయపాలెం మండలం రాజారం గ్రామంలో సోమవారం గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందుల కార్యక్రమాన్ని రాజారం సర్పంచ్



మందుల అరుణ ఈదయ్య ప్రారంబించారు. ఈ కార్యక్రమంలో బీరోలు పశువైద్యాలు డాక్టర్ డి. భవిత గొర్రెలు, పశువులకు నట్టల నివారణ మందులు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పశువులకు ఎలాంటి వ్యాధులు సోకకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రభుత్వం అందిస్తున్న నట్టల నివారణ మందులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ మందుల సంధ్య, పంచాయతీ కార్యదర్శి ఉషారాణి, బీరోలు పశు వైద్య సిబ్బంది సిహెచ్. మల్సూర్, బి. బాబురావు, బచ్చోడు పశు వైద్య సిబ్బంది కే. నాగమణి, గోపాల మిత్ర సభ్యులు టి. శ్రీను, సిహెచ్. మదార్ రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన మేకమల్లిబాబు యాదవ్

*నేలకొండపల్లి, డిసెంబర్ 29 ప్రభాతవార్త:*

ఇటీవల భైరవునిపల్లి గ్రామానికి చెందిన కనకబండి నారాయణ యాదవ్ అనారోగ్యంతో మృతి చెందారు. సోమవారం మృతుడు కనకమండి నారాయణ యాదవ్ దశదినకర్మ కార్యక్రమంలోఅఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్, నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, బిజెపి జిల్లా నాయకులు మన్నె కృష్ణారావు పాల్గొని మృతుడు నారాయణ యాదవ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని వారు ప్రార్థించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులకు వారు తమ ప్రగాఢ సంతాపాన్ని సానుభూతిని తెలిపారు. భైరవునిపల్లి గ్రామంలో గొర్రెలు పెంపకం దారుల సంఘం అభివృద్ధికికనకబండి నారాయణ యాదవ్ చేసిన కృషిని వారు కొనియాడారు. ఈ కార్యక్రమం లో సంఘం నాయకులుకనకబండి వెంకటేశ్వర్లు, కనకబండి రమేష్, రెడ్డి బోయిన సత్యనారాయణ, మల్లెబోయిన ఉపేందర్, జొన్నలగడ్డ శ్రీనివాసరావు, బుర్ర కృష్ణ, మల్లెబోయిన శ్రీనివాస్, తెలగొర్ల లింగస్వామి, రాసాల కనకయ్య, కనక బండి కనకరాజు, చంద్రకాని మధు నూక చిన్ననాగయ్య, మల్లెబోయిన గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.



# నేర నియంత్రణలో ఖమ్మం పోలీస్ కమిషనరేట్ పోలీసులు సఫలీకృతం

తగ్గిన దోపిడీలు, దొంగతనాలు, చైన్ స్నాచింగ్, హత్యలు.....

9శాతం పెరిగిన రికవరీ (2.45 కోట్ల రూపాయల విలువ గల చోరీ సొత్తు... రికవరీ.)

సైబర్ నేరగాళ్లు దోచుకున్న 4.5 కోట్ల రూపాయలు బాధితుల ఖాతాలో జమ.. మరో 1.5 కోట్ల రూపాయలు హోల్డ్..

ప్రాసిక్యూషన్, పోలీస్ అధికారుల సమన్వయంతో పెరిగిన దోషులకు శిక్ష శాతం...

11 కేసుల్లో జీవితఖైదు..

గంజాయి సేవించే వారిపై కేసులు నమోదు చేయడంతో గంజాయి సరఫరా కట్టడి..

స్వల్పంగా పెరిగిన రోడ్డు ప్రమాదాలు..928 ప్రమాదాలలో 332 మంది మృతి..

లోక్ ఆధాలాత్ ద్వారా 36,709 కేసుల పరిస్కారం.....

ఈ ఏడాదిలో 9792 కేసులు నమోదు......

వార్షిక నివేదిక 2025 వెల్లడించిన పోలీస్ కమిషనర్ సునీల్ దత్.

ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త

పోలీస్ యంత్రాంగం సమిష్టి కృషితో ఖమ్మం పోలీస్ కమిషనరేట్ పరిధిలో నేరాలు నియంత్రణలో వున్నాయని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. సోమవారం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఖమ్మం పోలీస్ కమిషనరేట్ వార్షిక నివేదిక !! 2025 ను పోలీస్




కమిషనర్ వెల్లడించారు. సమర్థవంతమైన పోలీసింగ్‌తో ఈ ఏడాది దోపిడీలు, ఇంటి దొంగతనాలు, చైన్ స్నాచింగ్, హత్యలు, హత్యాయత్నాలు వంటి ప్రధాన నేరాలు గణనీయంగా తగ్గాయన్నారు. గత ఏడాదితో పోలిస్తే చోరీ సొత్తు రికవరీ 9 శాతం, నేరాలను ఛేదించడం 11 శాతం పెరిగిందన్నారు. సైబర్ నెరగాళ్లు దోచుకున్న సుమారు 4.5 కోట్ల నగదును భాదితుల అకౌంట్లలోకి తిరిగి జమా అయ్యేలా చేయడంతో పాటు మరో 1.5 కోట్ల రూపాయలు హోల్డ్ చేసేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. లోక్ ఆధాలాత్ ద్వారా 36,709 కేసుల పరిస్కారం లభించిందన్నారు. ప్రాసిక్యూషన్ అధికారులు, పోలీసుల సమన్వయంతో దోషులకు శిక్ష శాతం పెరిగిందన్నారు. ఈ ఏడాది జరిగిన 928 రోడ్డు ప్రమాదాలలో 332 మంది మృతి చెందారని, మరో 809 మంది గాయపడ్డారని తెలిపారు. గంజాయి సేవించే వారిపైన కేసులు నమోదు చేయడంతో గంజాయి సరఫరా కట్టడి చేశామన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో నేరాల నియంత్రణకు విజుబుల్ పోలీసింగ్ విధానాన్ని అమలు చేస్తున్నామని, నేరాలు జరిగే చోటుకు ఉన్నతాధికారులు పరిశీలనకు వెళ్లడం ద్వారా వాటి పరిష్కారంతో పాటు నేరాల కట్టడికి చర్యలు చేపట్టామన్నారు. పోలీస్ పెట్రోలింగ్, ఆకస్మిక వాహనాల తనిఖీ, కమ్యూనిటీ కాంటాక్టు కార్యక్రమాలు, ప్రజలతో సమన్వయం, ప్రధాన కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా నేరాల నియంత్రణకు చర్యలు చేపట్టామన్నారు. సాంకేతిక పరిజ్ఞానం వినియోగంలో అధికారులు, సిబ్బందికి శిక్షణ నిప్పించడం ద్వారా ఫింగర్ ప్రింట్స్, ఇతర ఆధారాల సేకరణ ద్వారా చోరీ సొత్తును రికవరీ చేయడంలో గణనీయమైన పురోగతిని సాధించామన్నారు. చోరీ కేసుల్లో నిందితులను త్వరగా గుర్తించడం, వారి కదలికలపై నిఘా పెట్టడం, జైలు నుంచి విడుదలైన నేరస్థులపై నిఘా వేయడం ద్వారా ఘటనలను కట్టడి చేశామన్నారు. సీసీ కెమెరాల ఏర్పాటులో ప్రజల భాగస్వామ్యం ముఖ్యమని, ప్రతి కాలనీలో సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రజలు ముందుకు రావాలన్నారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణలో భాగంగా బ్లాక్ స్పాట్ గా గుర్తించిన ప్రదేశాల్లో లోపాలను సరిదిద్ది సిగ్నల్ లైట్లు, బారికేడ్ల వినియోగం, రేడియం స్టిక్కర్లతో సైన్ బోర్డులు, స్పీడ్ బ్రేకర్ల ఏర్పాటు చేశారు. విద్యా సంస్థల్లో సైబర్ నేరాలు, మాదకద్రవ్యాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. సమావేశంలో అడిషనల్ డీసీపీలు ప్రసాద్ రావు, రామానుజం, ఏసీపీలు వసుంధర యాదవ్, రమణమూర్తి, తిరుపతిరెడ్డి, మహేష్, సర్వర్, సత్యనారాయణ పాల్గొన్నారు



## సరిపడా యూరియా నిల్వలు లభ్యం

జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

ప్రతి రోజు ఉదయం 6 గంటల నుంచి యూరియా పంపిణీ ప్రారంభం

యూరియా లభ్యతపై పత్రిక ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్

ఖమ్మం, డిసెంబర్ 29, ప్రభాత వార్త:

ఖమ్మం జిల్లాలో సరిపడా యూరియా స్టాక్ అందుబాటులో ఉందని, రైతులు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి!!సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. నెల రోజులకు సంబంధించి 13 వేల 642 మెట్రిక్ టన్నుల యూరియా ఖమ్మం జిల్లాకు అవసరం ఉండగా, మనకు ఇప్పటి వరకు 9 వేల 407 మెట్రిక్ టన్నుల స్టాక్ వచ్చిందని, జిల్లాలో మరో 5 వేల 100 మెట్రిక్ టన్నుల స్టాక్ రిజర్వ్ ఉందని కలెక్టర్ తెలిపారు. యూరియా సరఫరాలో ఎటువంటి కొరత లేదని తెలిపారు. ఖమ్మం జిల్లాలో యూరియా బుకింగ్ యాప్!!వచ్చే వరకు ఆఫ్ లైన్ పద్ధతిలో రైతు పట్టాదారు పాస్ పుస్తకం పరిశీలించి!! యూరియా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. రైతులు సాగు చేసే పంట స్వభావం అనుగుణంగా యూరియా సరఫరా చేస్తామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో యూరియాకు ఎటువంటి కొరత లేదని ప్రతిరోజు ఉదయం 6 గంటల నుంచి ప్రతి కొనుగోలు కేంద్రం ద్వారా యూరియా అందిస్తున్నామని రైతులు ఆందోళన చెందకుండా అవసరమైన మేర యూరియా కొనుగోలు చేసి తీసుకుని వెళ్లాలని, అధికంగా కొనుగోలు చేసి స్టాక్ పెట్టుకోవద్దని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## బాంబో ప్లాంటేషన్ ను సందర్శించిన ఎఫ్డిఓ కోటేశ్వరరావు

అన్నపురెడ్డిపల్లి, డిసెంబర్ 29, ప్రభాతవార్త



తెలంగాణ అటవీశాఖ చంద్రుగొండ రేంజ్లోని అన్నపురెడ్డిపల్లి వెదురు ప్లాంటేషన్, అటవీప్రాంతాన్ని అటవీ శాఖ ఉన్నతాధికారి(ఎఫ్డిఓ) ఉట్టరకవటం కోటేశ్వరరావు సోమవారం సందర్శించారు. వన సంరక్షణ సమితి సమక్షంలో జరుగుతున్న బాంబో ప్లాంటేషన్లోని బాంబో ప్లాంట్స్ కటింగ్ పనులను పరిశీలించారు. బ్యాంబో కటింగ్ పనులకు కావలసిన కూలీలను పెంచాలని. వెదురు కర్రల నిల్వకు అవసరమయ్యే అనువైన స్థలం ఎంపిక కోసం సిబ్బందితో చర్చించారు. సకాలంలో పనులు పూర్తి చేయాలని ఆదేశించి. పలు సూచనలు చేశారు. అటవీశాఖ అధికారి సందర్శనలో అధికారులు ఎఫ్ఆర్ఓ చాట్ల ఎల్లయ్య, ఎఫ్ఎస్ఓ అమరేంద్ర సింగ్, ఎఫ్బిఓలు తాటి ఆదినారాయణ, నరసింహారావు, వన సంరక్షణ సమితి అన్నపురెడ్డిపల్లి చైర్మన్ చెదురుపల్లి రాములు, విఎస్ఎస్ సభ్యుడు వడ్డెపల్లి బాబు, బేస్ క్యాంప్ సిబ్బంది పోకల మురళీకృష్ణ, చెదురుపల్లి సుధాకర్ తదితరులు ఉన్నారు.

## చైనా మాంజా విక్రయించిన వినియోగించిన చర్యలు

పోలీస్ కమిషనర్ సునీల్ దత్

ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త



పక్షులతో పాటు, ప్రజలకు ప్రమాదకరంగా మారిన చైనా మాంజాను ఎవరైనా విక్రయించిన, వినియోగించిన వారి పట్ల కఠినంగా వ్యవహారిస్తూ చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. సంక్రాతి పండుగ సమిపిస్తున్న వేళ యువత గాలి పటాలను ఎగురవేసేందుకు సిద్ధమవుతున్న తరుణంలో యువత అధికంగా చైనా మాంజా ఉపయోగించి గాలి పటాలను ఎగుర వేయడం ఆసక్తి కనబరుస్తారు. కాని యువత వినియోగించే చైనా మాంజా ( సింథటిక్ దారం, గాజు పొడి) చాలా ప్రమాదకమని, ఈ దారాన్ని ఉపయోగించడం ద్వారా పక్షుల గొంతు, రెక్కలు తెగిపోవడం, మనుషులకు గాయాలు కావడం జరుగుతుంది. ఎవరైనా చైనా మాంజా విక్రయించిన వినియోగించిన జైలు శిక్ష పడే అవకాశం ఉందన్నారు. చట్టవిరుద్ధమైన చైనా మాంజా నియంత్రణ కై ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఎవరైనా చైనా మాంజా విక్రయాలకు పాల్పడితే తక్షణమే పోలీసులకు సమాచారం అందించాలని పోలీస్ కమిషనర్ ప్రజలకు సూచించారు.

# ట్రైనింగ్స్ బయలుదేరిన భద్రాద్రి జిల్లా యువత



కలెక్టర్ జితేష్ వి పాటిల్

కొత్తగూడెం, డిసెంబర్ 29 ప్రభాతవార్త:

జిల్లా కలెక్టర్ ఆద్వర్యంలో జిల్లాలో యువతీ, యువకులకు నైపుణ్య శిక్షణతో పాటు ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ఎల్ఎస్సి (లాజిస్టిక్స్ స్కిల్ కౌన్సిల్), రెడింగ్టన్ ఫౌండేషన్ సహకారంతో స్కిల్ డెవలప్‌మెంట్ ట్రైనింగ్, 100 శాతం ప్లేస్మెంట్ సపోర్ట్ ప్రోగ్రాం కు 26 మంది యువతి యువకులు ఎంపికయ్యారు. వారు సోమవారం కలెక్టరేట్ నుండి వారికోసం ప్రత్యేకంగా బస్ ఏర్పాటు చేసి హైదరాబాద్ ట్రైనింగ్స్ కు పంపించడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలోని పేద కుటుంబాలకు చెందిన యువతి యువకులు ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని, ప్రపంచంలో వేగంగా అభివృద్ధి చెందుతూ ఎక్కువ ఉపాధి అవకాశాలను కల్పిస్తున్న రంగం లాజిస్టిక్స్, ఎక్స్‌పోర్ట్, ఇంపోర్ట్ రంగమని, ఈ రంగంలో 100 శాతం ప్లేసెమెంట్ సపోర్ట్ ఉన్నందున ప్రతిఒక్కరు ట్రైనింగ్ తీసుకోని ఉద్యోగం పొందాలని, మీ కుటుంబ సభ్యులు గర్వ పడేలా, జిల్లాకు ఆదర్శవంతంగా ఉండాలని జిల్లా కలెక్టర్ సూచించారు.

# మూడు మున్సిపాలిటీలలో..

# కాషాయ జెండా ఎగురేస్తాం.. జిల్లా బిజెపి అధ్యక్షులు గంగాడి

## మార్చి 31లోపు మూడు సంవత్సరాల నిధులు పంచాయితీలలో జమ.. గ్రామాలకు మహర్దశ..

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:

రాష్ట్రంలో ఇటీవల జరిగిన గ్రామపంచాయితీ ఎన్నికలలో కరీంనగర్ కొత్త జిల్లా పరిధిలోని అన్ని మండలాలలో ప్రజలు వార్డు మెంబర్ మొదలుకుని, గ్రామ సర్పంచ్‌వరకు భారతీయ జనతా పార్టీ బలపర్చిన అభ్యర్థులను గెలిపించడం తమ పార్టీకి మరింత బలాన్ని చేకూర్చిందని అనేక గ్రామాలలో ఒకటి, రెండు, మూడు ఓట్లతో ఫలితాలు చేజారిపోయాయని అయినప్పటికి ప్రజల్లో పార్టీపై పెరిగిన విశ్వాసానికి ప్రజల మనోభావాలకు అనుగుణంగా రేపు వారి ఆశీస్సులతో ఫిబ్రవరి 15లోపు జరిగే మున్సిపాలిటీల ఎన్నికలలో జిల్లాలోని హుజురాబాద్, జమ్మికుంట, చొప్పదండి మున్సిపాలిటీలపై బిజెపి కాషాయజెండ ఎగురవేస్తామని కరీంనగర్ జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. రేపు జరగబోయే మున్సిపాలిటి ఎన్నికలలో అనుసరించబోయే విధివిధానాలపై హుజురాబాద్ నియోజకవర్గంలోని ఐదు మండలాల బిజెపి పార్టీ నాయకులు ఇటీవల నూతనంగా గెలిచిన సర్పంచులతో జిల్లా నేత గంగాడి కృష్ణారెడ్డి జమ్మికుంటలో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా నేత గంగాడిని ప్రభాతవార్త నియోజకవర్గంలోని పలు అంశాలను ఆయన దృష్టికి తీసుకురాగా.. ఈ విధంగా స్పందించారు. భారతీయ జనతా పార్టీలో గ్రూపులు, తగాదాలు అంటూ ఏమిలేవని, యావత్తు భారతం మోది నేతృత్వంలో ఏకతాటిపై ముందుకు సాగుతున్నదని, రాష్ట్ర బిజెపి అధ్యక్షులు రాంచందర్‌రావు దిశ నిర్దేశం మేరకు తామంత సైన్యంలా పనిచేస్తున్నామని గంగాడి తేల్చిచెప్పారు. నిన్న జరిగిన స్థానిక ఎన్నికలు రాజకీయాలకు అతీతంగా జరిగిన ఎన్నికలు కాగా, రేపు జరగబోయే మున్సిపాలిటీలు, ఎంపిటిసి, జెడ్పిటిసిలు పార్టీల ప్రాతిపదికగా జరుగుతుండడంతో హుజురాబాద్ నియోజకవర్గంలో బిజెపి శ్రేణులకు భిఫాంలు ఎవరు ఇస్తారని ప్రభాతవార్త ప్రశ్నించగా, స్పందించిన జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి గ్రామ బూత్ స్థాయి నుండి మొదలుకుని, మండల స్థాయి, జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయి పరిశీలకుల నిర్ణయాల మేరకు గెలుపు గుర్రాలను ఎంపిక చేసుకుంటూ ఇంతకాలంగా పార్టీకి సేవలందించిన నాయకులను, కార్యకర్తలకు ప్రాధాన్యతనిచ్చుకుంటూ స్థానిక నేతలు ఇచ్చిన సర్వేల అధారంగా రాష్ట్ర అధిష్టానం సమర్ధవంతులైన బిజెపి గెలుపు గుర్రాలకు భిఫాంలను అందిస్తుందని ఇది ఏ ఒక్కరి చేతిలో ఉన్నది కాదని, కృష్ణారెడ్డి స్పష్టం చేసారు. పార్టీలో ఉంటూ పార్టీ కోసం, పార్టీ బలోపేతం కోసం అహర్నిశలు శ్రమించిన బిజెపి క్యాడర్‌ను తలపై ఎత్తుకుని గెలిపించుకుంటామని కృష్ణారెడ్డి స్పష్టం చేసారు. ఇటీవల జరిగిన ఎన్నికలలో భారతీయ జనతా పార్టీకి ఊహించిన దానికన్న గ్రామాలలో ఓటింగ్ శాతం అధికంగా పెరిగిందని, ప్రజల ఆశయాలకు అనుగుణంగా తామంత ఐకమత్యంతో మరింత పార్టీ గెలుపు కోసం శ్రమిస్తామని కృష్ణారెడ్డి అన్నారు. రేపు జరుగనున్న ఎన్నికలు పట్టణ ప్రాంతాలలో జరుగుతున్న దృష్ట్యా విద్యావంతులు, యువత, మేధావులు, ఉద్యోగ వర్గాలు ఓటర్లు ఎక్కువ ఉంటారు. వారంత కోరుకునేది బిజెపి మోది, అమిత్‌షా పాలనకు పట్టం కట్టబోతున్నారని దేశవ్యాప్తంగా గ్రామపంచాయితీలు, మున్సిపాలిటీల అభివృద్దికి కేంద్ర ప్రభుత్వం అనేక విధాల నిధులు సమకూరుస్తున్నదని ఇప్పుడు జరుగుతున్న అభివృద్ది అంత కేంద్ర ప్రభుత్వ నిధులే అన్న విషయం ప్రతి పౌరుడు తెలుసుకుని ఉన్నాడన్నారు. మున్సిపాలిటీల సమగ్ర అభివృద్దికి భారత ప్రభుత్వం కట్టుబడి ఉందని అత్యధిక నిధులు కేటాయిస్తూ మున్సిపాలిటీలను మోడల్ మున్సిపాలిటీలుగా తీర్చిదిద్దుతుందని కృష్ణారెడ్డి తేల్చి చెప్పారు.

**15వ ఫైనాన్స్ కమీషన్ నిధులు మార్చి 31లోపు జిపిలలో జమ..**

రాష్ట్రంలో గత రెండున్నర సంవత్సరాలుగా గ్రామపంచాయితీలలో పాలకవర్గాలు లేక గ్రామాలలో సమస్యలు పేరుకుపోయాయని, కేంద్ర ప్రభుత్వం విడుదల చేసే 15వ ఫైనాన్స్ కమీషన్ నిధులు పాలకవర్గాలు లేకపోవడం వల్ల గ్రామపంచాయితీలలో జమకాలేదని బిజెపి అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. 2026 మార్చి 31లోపు మూడు సంవత్సరాల 15వ ఫైనాన్స్ కమీషన్ నిధులు ప్రతి గ్రామపంచాయితీలలో, మున్సిపాలిటీలలో జమ చేయడం ఢిల్లీలో కసరత్తు జరుగుతుందని కృష్ణారెడ్డి వెల్లడించారు. ప్రతి గ్రామపంచాయితీలలో ఒక్కొక్క పౌరునికి 815 రూపాయల చొప్పున భారత ప్రభుత్వం నిధులు కేటాయిస్తుందని గ్రామాలలో ఉన్న జనాభా ప్రాతిపదికన ఒక్కొక్క జిపికి చిన్న గ్రామపంచాయితీకి 14లక్షలు మొదలుకుని, మేజర్ గ్రామపంచాయితీలకు కోటి రూపాయల పైచిలుకు నిధులు పంచాయితీల ఖాతాలలో జమకానున్నాయని ఇదంత చేస్తున్నది గ్రామాల సమగ్ర అభివృద్ది కోసం, భారతీయ జనతా పార్టీ మోది ప్రభుత్వం నేరుగా పంచాయితీ ఖాతాలలో జమచేస్తుందని బిజెపి నేత కృష్ణారెడ్డి వెల్లడించారు. వచ్చిన నిధులను ఆయా గ్రామాల అత్యవసర అభివృద్ది పనులకు పంచాయితీ పాలకవర్గాలు తీర్మాణాలు చేసుకుని, సర్పంచ్ చెక్ పవర్‌తో నిధులు విడుదల చేసుకునే అవకాశం భారత ప్రభుత్వం కల్పించిందన్నారు. రేపు మున్సిపాలిటీలలో అక్కడి జనాభాకు అనుగుణంగా చేపట్టబోయే అభివృద్ది పనులు, మౌళిక సదుపాయాల కోసం కేంద్ర ప్రభుత్వం మున్సిపాలిటీల సమగ్ర అభివృద్దికి నిధుల కేటాయింపులో కట్టుబడి ఉందని కృష్ణారెడ్డి వెల్లడించారు. రేపు జరగనున్న మున్సిపాలిటీ ఎన్నికలలో రాష్ట్ర బిజెపి అధిష్ఠానం మేరకు అందరం కట్టుబడి కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ నిధులను గడప గడప తీసుకెళ్లి వారికి వివరించి, ఓట్లను ఆశిస్తామని మూడు మున్సిపాలిటీలు బిజెపి కైవసం చేసుకుంటుందని జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి అశాభావం వ్యక్తం చేసారు. ఈ సమావేశంలో బిజెపి జిల్లా ఓబిసి నాయకులు ఆకుల రాజేందర్, మాజీ జెడ్పిటిసి వలిగే సాంబరావు, జమ్మికుంట బిజెపి పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు, హుజురాబాద్ పట్టణ అధ్యక్షులు తూర్పాటి రాజు, మండల అధ్యక్షులు సంపెల్లి సంపత్‌రావు, ర్యాకం శ్రీనివాస్, బైరెడ్డి వెంకటరమణ, జిల్లా నాయకులు రాజేష్ ఠాకూర్, దొంతుల రాజ్‌కుమార్, బచ్చు శివకుమార్, తూడి రవిచందర్ రెడ్డి, కైలసకోటి గణేష్, జగన్, రవి, రాము, మహేందర్, ఆకుల పోచయ్య, విజయ్‌లతో పాటు పలువురు బిజెపి నేతలు, నాయకులు పాల్గొన్నారు.



# తండ్రికి తలకొరివిపెట్టిన కూతురు..

## శోకసముద్రంలో అంబేద్కర్ కాలనీ..

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:

సృష్టిలో మరణించిన తల్లిదండ్రులకు కొడుకులు కొరివి పెడుతుంటారు. కొడుకులు లేని తల్లిదండ్రులకు కూతుళ్లే కొడుకులై తలకొరివిపెట్టే సంఘటనలు ఆయా ప్రాంతాలలో ఎదురుగా చూస్తున్నావారిని కంటతడి పెట్టిస్తుంటాయి. అలాంటి సంఘటనే కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని అంబేద్కర్ కాలనీలో జరిగింది. కాలనీకి చెందిన ఇల్లందుల భద్రయ్య(65) అనారోగ్యంతో మృతి చెందగా, పిల్లలులేని భద్రయ్య చాలా కాలం క్రితమే తన బంధువుల అమ్మాయిని చిన్నతనంలోనే తెచ్చుకుని పెంచి పెద్దచేసాడు. ఆ కూతురునే కన్న కొడుకులా సాదుకున్న భద్రయ్య మృతి చెందడంతో కుల పెద్దమనుషులు నిర్ణయం మేరకు అంత్యక్రియలలో కూతురు ఇల్లందుల రమ అన్నీ తానై తండ్రికి తలకొరివి పెట్టిన సన్నివేశం అంబేద్కర్ కాలనీ వాసులను కంటతడి పెట్టించింది. పెంచుకున్న పుణ్యానికి తండ్రి రుణం తీర్చుకున్న కూతురు రమను జమ్మికుంట పట్టణ ప్రజలు గొప్ప కూతురుగా ప్రశంసిస్తున్నారు. కొడుకులేని లోటును రమ తీర్చడం ఆ కుటుంబం, ఆ కాలనీ శోకసముద్రంలో మునిగిపోయింది.



# ఈజీఎస్‌ను యథాతథంగా కొనసాగించాలిజీపీ తీర్మానం చేయాలని వినతి

కారేపల్లి డిసెంబర్ 29 ప్రభాతవార్త

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యధాతథంగా కొనసాగించాలని వ్యవసాయ కార్మిక సంఘం ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు కొండబోయిన నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. ఈజీఎస్‌ను యధావిధిగా కొనసాగించాలని కోరుతూ తీర్మానించాలని సోమవారం సింగరేణి జీపీ



సర్పంచ్ మేదరి వీరప్రతాప్(టోనీ), పాలకవర్గానికి వ్యవసాయ కార్మిక సంఘం వినతిపత్రం అందజేసింది. ఈసందర్భంగా కొండబోయిన నాగేశ్వరరావు మాట్లాడుతూ కేంద్రంలోని మోదీ ప్రభుత్వం వీబీజీ రామ్‌జీ పేరుతో చట్ట సవరణకు చేస్తుందన్నారు. కేంద్రం ఉపాధి హామీ చట్టం నుండి తప్పించుకోనటానికి చట్టాన్ని, స్కీమ్ మారుస్తుందన్నారు. చట్ట సవరణతో 60 శాతం నిధులు కేంద్రం 40 శాతం నిధులు రాష్ట్ర ప్రభుత్వం భరించాల్సి ఉంటుందన్నారు. ఉన్న ఉపాధి కార్డుల రద్దు చేస్తుందని, కొత్తకార్డు జారీ నిలిపివేసిందన్నారు. పేదలకు ఉపాధి ని దూరం చేసే వీబీజీ రామ్‌జీ బిల్లుపై పంచాయతీలు తీర్మానించి పేదల పక్షాన నిలవాలని కోరారు. ఈకార్యక్రమంలో వ్యకాస నాయకులు తలారి దేవప్రకాష్, ముక్క సీతారాములు, ఇల్లంగి పిచ్చయ్య, పాసిన్ని నాగేశ్వరరావు, పిట్టల నాగరాజు, నల్లబెల్లి ప్రతాప్, అన్నారపు కృష్ణ తదితరులు ఉన్నారు

# పొగాకు రహిత సమాజం కొరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

## డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ వేణు మాధవరావు

కామేపల్లి, డిసెంబర్ 29 ప్రభాతవార్త:

పొగాకు రహిత సమాజ నిర్మాణం కొరకు విద్యార్థులతో పాటు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఖమ్మం డిప్యూటీ డీఎంహెచ్ ఓ డాక్టర్ వేణు మాధవరావు, కామేపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్లు ఎన్.చందన, శిరీష, ప్రధానోపాధ్యాయురా లు ఏ.శైల పిలుపునిచ్చారు. కామేపల్లి ప్ర భుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో సోమవా రం విద్యార్థులకు వ్యాసరచన పోటీలు ని ర్వహించారు.పొగాకు రహిత సమాజం, పొగాకు వలన కలిగే దుష్పరిణామాలను ఎదుర్కొనుటకు తీసుకోవలసిన జాగ్రత్తల పై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగింది.పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు డిప్యూటీ డీఎం హెచ్వో డాక్టర్ వేణు మాధవరావు బహు మతులు అందజేశారు.విద్యార్థులు ఆరోగ్య విషయంలో అప్రమత్తంగా ఉండాలని కో రారు.ఆరోగ్యంగా ఉంటేనే విద్యారంగంలో రాణించటం సాధ్యపడుతుందన్నారు. ప్రభుత్వ వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.విద్యార్థులు మంచి అలవాట్లను అలవర్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో ఆరోగ్య విస్తరణ అధికా రి కే.వెంకటేశ్వర్లు. ఏఎన్ఎంలు వెంకటర మణ,ఉష,హెల్త్ అసిస్టెంట్ గోవింద తిరు మలయ్య, ఉపాధ్యాయుడు బాలాజీ, వైద్య సిబ్బంది,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



# కార్మికుల సేవలను గుర్తించిన నూతన పాలక వర్గం

## -- చలి నుండి రక్షణ కోసం కార్మికులకు స్వెట్టర్ లు అందజేత

కమలాపూర్, ప్రభాత వార్త:

కమలాపూర్ మండలం గూడూరు గ్రామ పంచాయతీ కార్మికులకు నూతన పాలక వర్గం స్వెట్టర్ లను అందజేసింది. చలి తీవ్రత ఎక్కువగా ఉండటంతో కార్మికులు గ్రామంలో పనులు చేస్తున్నారని, వారి సౌకర్యార్థం వార్డు సభ్యులు ఈ స్వెట్టర్ లను అందజేస్తున్నట్లు సర్పంచ్ వనజ – కళాధర్ తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ... గ్రామంలో శానిటేషన్, డ్రైనేజీల శుభ్రత, రోడ్ల నిర్వహణ వంటి పనులను కార్మికులు ఉదయం, సాయంత్రం వేళల్లో చేస్తున్నారని, వారికి చలి నుండి రక్షణ కల్పించేందుకు ఈ స్వెట్టర్ లను అందజేస్తున్నట్లు వివరించారు.